

ఆంధ్రసచిత్రవార
పత్రిక

అర్ధరాత్రి
మా స్కోలో...



5-3-63

25 నయాపైస


అన్నపూర్ణావారి
చదువుకున్న అమ్మాయిలు
నిర్మాత. డి.మధుసూదనరావు B.A. దర్శకుడు. ఆదుర్తి సుబ్బారావు
సంగీతం. రాజేశ్వరరావు నవయుగ విడుదల

దేశ రక్షణకై ఆయుధాలు
ఎంత అవసరమో ఉత్పత్తి కూడా అంత అవసరమే!



ఉత్తరాలు

ముఖచిత్రం

ఈ వారం ముఖచిత్రం—నటి పుష్పలత బేషుగ్గా ఉంది.

ఎ. వి. రంగయ్య,

ఆళ్ళచెర్వు అన్నపూర్ణా రంగయ్య (గుంతకల్లు)

* * *

1—3—63 వార పత్రికలో, మొట్టమొదటి శీర్షికలో (ఉత్తరాలులో) తొలి ఉత్తరం చూడగానే ఎంతో బాధ కల్గింది. కారణం మీకూ తెల్సు.

—సినీదేవత సావిత్రిని చూడగానే,

"నీ నల్లని కాటుక కనులు,

నా గుండెలలో బాణాలు" అని అనిపించిందనికదా, ఆ ఉత్తరం! సభ్యజన మనోరంజనమైన మాటలా ఇవి? అవి ఒక పాఠకుని వ్రాతలు గనక, మీపై అభియోగపూర్వకంగా వ్రాయడం అనుచిత మనే రేమో?

మాధవరావు కనకమేడల (బందరు)

కథ

బొంబాయి ఆంధ్ర మహాసభ కథల పోటీలో మొదటి బహుమతి లభించిన (నివురుగప్పిన నిప్పు) అను కథ ప్రథమ నుంచి చదువుచున్నప్పుడు ఇద్దరమ్మాయిలను అపహరించినవారు అంబరం అనిటున్నంది. కాని తీర చివరివరకు చదివేస్తే ఆ అమ్మాయిలను అపహరించినవారు కనకేశ్వరావేనని తెలియపరుస్తుంది. మొత్తానికి ఈ కథ రచయిత తెలివి తేటలను బాగ ఉపయోగించారు. అందువల్లనే ప్రథమ బహుమతి పొందినది.

హెచ్. రామన్‌గౌడ్ (గుంటకల్)

మరువలేని మనిషి

అబ్బ! సాధనా శివదాసనీ ఫోటో చూసి ఎలిజబెత్ టేలర్ అనుకున్నా మొదట. కాని క్రింద పేరు చూస్తే అందాల హిందీతార (నా అభిమాన తార కూడా!(సాధనా !! కాని, "ఆమె మరువలేని మనిషి" రచనయో! లేక అనువాదమో రెంటిలో ఒకదాని లోపంవల్ల కామోసు అంత బాగాలేదు.

అవధానుల రామారావు (పార్వతీపురం)

జపాన్ లేఖ

మా దేశంలో ఉన్న అంతర్జాతీయ యువక మైత్రి సంస్థ ద్వారా మీ పత్రిక పేరు ప్రఖ్యాతులు తెలుసుకున్నాను. మీ దేశంలో పిల్లలతో స్నేహం ఏర్పరచుకోవాలని ఉన్నా, దానికి దోవ తెలియక, మీ సహాయాన్ని కోరుతూ ఈ ఉత్తరాన్ని పంపుతున్నాను. ఈ ఉత్తరం మీ పత్రికలో ప్రచురిస్తే దాన్ని చదివే నాలాంటి బాలురు నాకు ఉత్తరం వ్రాయకపోతారా అనే ఆశ.

నా వయస్సు 13 సంవత్సరాలు. సరదాలు స్టాంపుల సేకరణం, పింగ్‌పాంగ్, పుస్తకాలు చదవటం, సినిమాలు చూడటం.

మసయూకీ మియాకే,

849—2 హోరాయామా కాబో,

శివాగన్ గున్మాకెన్, జపాన్, ★

ఆంధ్రసచిత్రవార పత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 15—3—63
శుభకృన్నామ సం॥ ఫాల్గుణ మాసం॥ బ॥ సంచిక
సంపుటము 55 సంచిక 28
స్థాపితము :
1908
*
ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్
*
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*
ఒక సంవత్సరం చందా
వివరాలు

ఇండియా : రూ. 13.00 ఇతర దేశాలు ఓడమీద Sea Mail రు. 20.00. (విమానం ద్వారా (Air Mail): బ్రిటన్, జర్మనీ, ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాలు— రూ. 114.00. అమెరికా రూ. 176.50. ఆస్ట్రేలియా 135.00.)

*
విడిప్రతి : 25 న.పై.
సంవత్సర చందా : 13-0-0.
*
ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1



అభినేత్రి జమున.
ఫొటో: యస్. యస్. రాధాకృష్ణన్.

మనలో మాట

21 పేజీలో ఒక రచన ముందు చదివినవారు ఈ శీర్షికలో మేము ఏమి వ్రాశామో అని కుతూహలంతో చూస్తారని అనుకుంటున్నాము! 'మనలో మన మాట' మీద 'మనలో మాటలో' వ్రాయటానికి వీలు కలిగింది. మేము దానిని చదివి నవ్వుకున్నాము.........

*　　*　　*

త్వరలో ఆంధ్రసచిత్రవారపత్రిక పాఠకులకు పరిచితులయిన ఒక రచయిత్రి నవల ప్రారంభించాలనుకుంటున్నాము వివరాలు ఉగాది సంచికలో ప్రకటించగలము.........

*　　*　　*

వచ్చేవారం 'తెరమీద - తెర వెనుక' శీర్షికలో నిజంగానే తెర వెనుకకి వెళుతున్నామనవచ్చు! ఈ సంచిక 32 వ పేజీలో ప్రకటన చూసినట్టయితే ఈ విధంగా ఎందుకు వ్రాయవలసివచ్చిందో తెలుస్తుంది.


*　　*　　*

పోయిన వారం ముఖచిత్రం ఫొటో తీసినవారు శ్రీ పి. ప్రభాకర్.

*　　*　　*

పిల్లలకి మంచి సీరియల్ ఒకటి తిరిగి వెయ్యమని పాఠకులు వ్రాస్తున్నారు. వీలునిబట్టి త్వరలో ప్రారంభించగలము.........

లోకంపోకడ



"పెంచేస్తాం: అధికలాభాలపై అదనపు పన్ను పుణ్యమా అంటూ కొట్టు మూసేసి కాశీకి బయల్దేరా!"

విషయానుక్రమణిక

కథలు :

విధిబలి	—	12
కాలచక్రం	—	14
వర్షం కురిసిన రాత్రి	—	20


సీరియల్ కథలు :

హరివంశం	—	13
శ్రీదేవి	—	22

శీర్షికలు, వ్యాసం, సినిమా :

ఉత్తరాలు—3; ఊమెన్ కార్టూన్—6; మ్యాథిల్డ్ లేఖ — 7; సరాగమాల—9; రాజధాని కబుర్లు—11; అనుమానం (వ్యాసం)—15; వనితావాణి, వంటలు — 17; హాపీ షో — తమాషా-21; మరల రావన్నది (గేయం)-23; వారఫలాలు—24; అత్యాధునిక మార్కెట్లలో (నా అనుభవంలోకెల్లా పెద్ద శోధన)—27; తెరమీద—తెరవెనుక — 28; మరువలేని మనిషి (శశికపూర్ వ్యాసం) — 32; మహా పాప (గేయం) —37.


చూడు బాబూ! ఇలాంటప్పుడే పన్నులను నవ్వుతూ స్వీకరించాలి
ఎలా నవ్వమంటారు సామీ! ఆలోపలికి ఓసారి తొంగి చూడండి!
కొత్త పన్నులు
దుబారా
చెత్త ఖర్చులు
పన్నుల
పాక్ పైనా ఒప్పందం
ఆ చేప గాలంలో పడ్డది
మనం ఈ తీగలను సర్దుబాటు చేద్దామా?
భారత్
వ్యాపార సాహసం
విదేశీ మదుపు
అదనపు అధిక లాభాల పన్ను



సౌజన్యమూర్తి, అజాత శత్రువని పేరుగన్న డా॥ బాబూ రాజేంద్రప్రసాద్ ఫిబ్రవరి 28 న అస్తమించారు. ఈ క్లిష్టసమయంలో ఆయన అస్తమయం దేశానికి తీరని లోటు.

ఋణదానంలో కేంద్రప్రభుత్వ ఔదార్యం!

శ్రీ కృష్ణ

అమెరికా జాతీయ వైమానికశాస్త్ర, వ్యోమ పాలకసంస్థ, ఉపగ్రహాలగుండా వార్తలు పంపేందుకు అమెరికా అణుశక్తిశాఖచేస్తున్న ప్రయత్నంతో సహాయకరించడానికి అంగీకరించింది. అస అప్పటికే అమెరికా దేశంలో వివిధ రాష్ట్రాలమధ్య ఈ ఉపగ్రహాలగుండా వార్తలందజేసుకునే పద్ధతి అమలులో వుంది. కొత్త పరిశోధనలవల్ల— భారత దేశంలాంటివి దేశాలతో భూగర్భంలోగాని భూమి మీదగాని ఎలాంటి తంత్రులులేకుండా వార్త పంపుకోటానికి వీలౌతుంది. ఈ ఉపగ్రహ ప్రసారవేగం ఎక్కువ కావటంవల్ల అన్ని వాతావరణాల్లోనూ వార్తలు ప్రసారం చేయటమేకాక, ప్రప్రథమంగా ప్రపంచ వ్యాప్తంగా, టెలివిజన్ ఏర్పాటుకు వీలౌతుందికూడా. ఈ పరిశోధన కొద్ది ప్రాంతాలకు మాత్రమే పరిమితమైవుంటే, చిన్నచిన్న ప్రసార కేంద్రాలకు బలం కలిగించటమేకాక, ప్రపంచంలోని వివిధ ప్రసార కేంద్రాలకు కలిపే కీలకంగాకూడా పనిచేస్తుంది. ఇలాంటి పరిశోధనా, ఉపగ్రహ వార్తాప్రసార కేంద్రాలు, బ్రెజిల్, ఫ్రాన్సు, జర్మనీ, ఇటలీ, ఇంగ్లాండు, జపాన్ దేశాల్లో నెలకొల్పటమో, నెలకొల్పేందుకు ప్రయత్నాలో జరుగుతున్నాయి. ఏమైనా, ఇటలీ జపాన్ల మధ్య దూరం ఎక్కువగా ఉన్నందువల్ల ఇలాంటి ప్రసారకేంద్రాలు నెలకొల్పటం కష్టంకావచ్చు. అందువల్ల భారతదేశంలో ఒక ప్రసారకేంద్రాన్ని నెలకొల్పితే జపాన్ ఇటలీల వార్తా ప్రసారాలను కలిపేందుకు వీలౌతుంది.

ఈ పథకం అమలుకు అయ్యే ఖర్చు రు. 59 లక్షలు అవుతుందని అంచనా. అందులో రు. 43 లక్షలు విదేశీమారక ద్రవ్యంలో ఉంటుంది. ఈ రు. 43 లక్షల ధనం 'వార్తలు తీసుకుని రిలే' చేసే యంత్రాన్ని కొనేందుకూ భారతీయ సాంకేతికులకు అమెరికనులు తర్ఫీదు ఇచ్చినందుకూ అవుతుందిట. ఈ మొత్తం ధనంలో ఖర్చయ్యే విదేశీ ద్రవ్య మారక భాగాన్ని భర్తీ చేసేందుకు సమితి ఆర్థికాభివృద్ధి ప్రత్యేక ఋణ నిధి సంస్థనుండి సంపాదించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ ప్రసార కేంద్రంకు స్థలం కొని భవనాలు కట్టటానికీ, సుమారు 4 ఏళ్లపాటు జరిగే యీ పథకంలో కావలసిన సాంకేతికులకూ, రు. 16 లక్షలు ఖర్చు అవుతుంది. ప్రసార కేంద్రాలకు కావలసిన స్థల సేకరణం, భవన నిర్మాణం అత్యవసర సామాగ్రి కొనుగోలు, అత్యవసరమైన ఉద్యోగుల నియామకానికి ఈ సంవత్సరం అయ్యే ఖర్చు రు. 20,000 — లు ఉంటుందిట.

* * *

అంతరిక్షాన్ని శాంతియుత పద్ధతులకు వినియోగించుకొనే విషయంమీద ఐక్యరాజ్యసమితి సంఘం 1962 మార్చిలో సాంకేతికుల, శాస్త్రజ్ఞుల ఉప సంఘాన్ని నియమించింది. ఈ విషయంపై చర్చ జరిపి అభిప్రాయాలు రూపొందించే ఈ సంఘంలో భారతదేశం కూడా ఒక సభ్యురాలు. ఈ సంఘం ప్రతిపాదనల్లో ముఖ్యమైం దేమిటంటే, అంతర్జాతీయమైన సౌండింగ్ రాకెట్ల ప్రయోగానికి అవకాశాలు ఏర్పాటు చేయటం. దీనివల్ల ఎక్కువ పరిధిలోని వాతావరణంపై పరీక్ష జరపవచ్చు. ఈ సౌండింగ్ రాకెట్లు అంతర్జాతీయ భూ—భౌతిక సత్సరంలాంటి పథకాలకు చాలా తోడ్పడ్తాయి. అంతర్జాతీయ సౌర సంవత్సరం, అంతర్జాతీయ హిందు మహాసముద్ర పరిశోధనలలాంటి వాటికి బాగా తోడ్పడవచ్చు. సాంకేతిక, శాస్త్రజ్ఞుల ఉప సంఘం భారత ద్వీపకల్పం మీదుగా పోయే జియో మాగ్నిటిక్ భూమధ్యరేఖమీద ఈ సౌండింగ్ రాకెట్లు ఏర్పాటు చేయాలని కూడా కోరింది. ఇందువల్ల భారతదేశానికి కేరళలో ఒక రాకెట్ ప్రయోగ కేంద్రం అతి శ్రేష్ఠమైన పరిధిలో ప్రసారాలు, ఆ పనుల నిర్వహణకు తగిన ఉద్యోగి బృందం ఏర్పడుతుంది. ఈ పనికి కావలసిన సంబారాలు సమకూర్చటానికి భారతదేశం అంగీకరించింది. సాంకేతిక శిక్షణతోపాటు రాకెట్లు, తదితర సామగ్రిని అందజేసే ఈ పథకంలో అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలు కలిసి పనిచేస్తున్నాయి.

ఈ పథకాని కయ్యే ఖర్చులో భారతదేశం పాలినా భరించాల్సింది రు. 3.87 లక్షలు (నాన్ రికరింగ్), రు. 2.47 లక్షలు,(రికరింగు). ఈ పథకానికి స్థల నిర్ణయమే గాక, దానికి సుమారు రు. 20, లక్షలు — అవుతుందని కూడా అంచనా వేశారు. ప్రస్తుత సంవత్సరంలో స్థల సేకరణకు రు. 10 లక్షలు, కొన్ని ప్రాథమిక

మైన పనులకు **రూ. 1.30 లక్షలు, ఖర్చు అవుతుం**దని అంచనా.

*   *   *

రష్యా, తదితర తూర్పు యూరపు రాజ్యాలు, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌లతో భారతదేశం చేసుకున్న వాణిజ్యపు ఒప్పందాలవల్ల భారతదేశానికి, ఈ దేశాలు మధ్య ఎగుమతి దిగుమతి తదితరమైన వ్యాపారానికి, ఈ దేశాలన్నిటికీ భారత రిజర్వుబ్యాంక్ బొంబాయి శాఖలో ఉన్న ఖాతాల ద్వారా సరకులపై పెట్టుబడులను (మార్పుకు వీలు లేని) భారత రూపాయిలలోనే ఇవ్వటానికి వీలౌతున్నది. ఈ దేశాలకు భారతదేశంలో ఉన్న రూపాయి నిల్వలలో తాత్కాలికంగా ఏర్పడ్డ లవక ఆవకలవల్ల భారతదేశం ఈ దేశాలకు చేసే ఎగుమతులకు ఎలాంటి భంగంకల్గలేదని హామీ ఇస్తున్నట్లు భారతప్రభుత్వం ఈ దేశాలకు అవసరమైన అప్పులు, నగంకు వడ్డీ లేకుండా, నగంపైన ధనానికే అప్పటికి అమల్లో ఉన్న (బ్యాంకు రేటుకు) వడ్డీతోనూ ఇచ్చేందుకు అంగీకరించింది. ఈ అప్పులు వాయిదాలమీద బయానాల రూపంలో ఇచ్చేస్తారు. ఈ దేశాల నుంచి దిగుమతయ్యే సరుకుల ధనం భారత రిజర్వు బ్యాంకులో ఈ దేశాల ఖాతాలో రూపాయి నిల్వలలో చేరంగానే సొమ్మును భారతప్రభుత్వానికి చెల్లించాలి.

ప్రస్తుతపు బడ్జెటులో, వాణిజ్య ఒప్పందం క్రింద వివిధ దేశాలకు అల్పకాలికపు బయానాల క్రింద ఇచ్చేందుకు రూ. 12 కోట్లు కేటాయించటం జరిగింది. ఇందువల్లనే అప్పటినుండి తూర్పు యూరోపియన్ దేశాలకు ఎగుమతుల లక్ష్యాన్ని పెంచటం జరిగింది. అంతేకాక భారతీయ మార్కెట్టులో సుమారు 7 కోట్ల రూపా

న్యూఢిల్లీ లేఖ

యల విలువజేసే తేయాకు, ఇంకా తదితరమైన వస్తువుల కొనుగోలుకుగాను సమైక్య అరబ్ రిపబ్లిక్‌కు భారీ ఋణం ఇవ్వాలని కూడా భారత ప్రభుత్వం నిర్ణయించటం జరిగింది. ఈ యేడాదిలో వివిధ దేశాలకు వాణిజ్య ఒప్పందాల క్రింద ఇవ్వాల్సిన అల్పకాలిక ఋణాలు రూ. 19.85 కోట్లని అంచనా. అందువల్ల ఈ ఋణాలకుగాను అదనంగా రూ. 7.85 కోట్లు కావలసి వస్తుంది. వోటుచేసిన గ్రాంటుల పొదుపుధనంనుంచి రూ.2 కోట్లు దొరకవచ్చు. మిగతా 5.85 కోట్లకు సప్లిమెంటరీ గ్రాంటు కోరాల్సి ఉంటుంది! అర్థాంతరంగా వచ్చిన అదనపు అల్పకాలిక ఋణాలకు కావలసిన అత్యవసర ధనానికిగాను సుమారు రూ. 3.5 కోట్లు రూపాయలను భారత అత్యవసర నిధులలోంచి ముందుగా సంపాదించటం జరిగింది. సప్లిమెంటరీ డిమాండ్ ఆమోదం తర్వాత ఆ ధనాన్ని ఇందులో సర్దుబాటు చేయటం జరుగుతుంది.

*   *   *


భారీ యంత్రాలు, తదితర ముఖ్యమైన సామానుల తయారీకి స్థాపించిన హెవీ ఇంజనీరింగ్ కార్పొరేషన్ సంస్థ వాటాలను కొనాలంటే ఇప్పుడు ఏదో ఒక కొత్త పద్ధతి కావాల్సి వస్తున్నది. ఈసంస్థ ఇప్పటికి నాలుగు కార్యక్రమాలను తలపెట్టింది.

(1) భారీ యంత్రాల నిర్మాణం, (2) బొగ్గు గనులకు పనికివచ్చే యంత్రాల తయారీ (3) భారీ యంత్రాలు, వాటి తదితర పరికరాల ఉత్పత్తి, (4) ఫౌండ్రీ ఫోర్జ్.

సోవియెట్ సహాయంతో తలపెట్టిన భారీ భారీ యంత్రాల నిర్మాణం, బొగ్గుగని పరికరాల తయారీ పథకాలు 1963 సంవత్సరం అంతానికి పని ప్రారంభించగలవని అనుకుంటున్నారు. జెకోస్లోవేకియా ఋణాలతో ఏర్పాటైన మిగిలిన రెండు పథకాలు 1965—66 లో ఉత్పత్తికి రాగలవు!

ఈ హెవీ ఇంజనీరింగ్ కార్పొరేషన్‌కు తృతీయ ప్రణాళికలో రూ. 130 కోట్లు కేటాయింపు కూడా ఉంది.

1961—62 లలో కార్పొరేషన్ వాటాల రూపపు పెట్టుబడి రూ. 21.65 కోట్లుగా నిర్ణయించింది. ఈ ఏడాదికి అదనపు వాటాల కొనుగోలు కింద రూ. 20 కోట్లు తన బడ్జెటులో కేటాయించుకుంది. ఋణాలమీద ఈ ఏడాదిలో వివిధ ప్రాజెక్టులకుగాను దిగుమతయ్యే యంత్రాలు, తదితర పరికరాల విలువ మొత్తం రూ. 17.20 కోట్లని సలహాదార్లకు చెల్లింపు, విదేశాల్లో శిక్షణకు ఖర్చు, విదేశీ సాంకేతిక వేత్తలకు వేతనాలు, స్టోర్సు తదితర తరమైన వాటి నిర్మాణానికి రూ. 17.80 కోట్లు అవుతుందని అంచనా వేశారు. అంటే మొత్తం రూ. 35 కోట్లు అవుతుందన్నమాట. అందువల్ల కార్పొరేషన్‌కు వాటాల పెట్టుబడి రూపంలో ఉన్న రూ. 30 కోట్లు, ఋణాల ద్వారా వచ్చే రూ. 5 కోట్లు ఈ సంవత్సర కాలంలో పై పథకాలకు వినియోగించే వీలు కల్గించింది. అదనపు వాటాలు కొనటానికి ఇంకా కావలసిన రూ. 10 కోట్లలో రూ. 151.62 లక్షలు గ్రాంటుయిన పొదుపు ధనంలో నుంచి సంపాదించటం జరుగుతూంది. ఇంకా కావలసిన రూ. 848.38 లక్షలకు సప్లిమెంటరీ గ్రాంటు కావలసి వస్తుంది. ★



భారతదేశం తనకు అవసరమైన పారిశ్రామిక ముడివస్తువులు, సామాగ్రులు వగైరాలు అమెరికాలో కొనడానికిగాను 114 కోట్ల రూపాయల అప్పును మంజూరు చేసే ఒడంబడికపై న్యూఢిల్లీలో సోమవారం సంతకాలు జరిగాయి. స్వల్ప వడ్డీమీద దీర్ఘకాలంలో చెల్లించే ఏర్పాటుతో ఇచ్చిన ఈ పెద్ద అప్పుకు సంబంధించిన పత్రాలమీద అమెరికా రాయబారి శ్రీ గాల్‌బ్రెత్ కేంద్ర ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ ఎల్.కె. ఝా సంతకాలు చేశారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్‌ని, అమెరికా రాయబారి కార్యాలయంలో ఆర్థిక విభాగం అధికారి శ్రీ సి. టైలర్‌వుడ్‌ను కూడా ఈ చిత్రంలో చూడవచ్చు!

సరాగమాల

వి. ఎ. కె. రంగారావు

తెనాలి అర్జునశ్రీగారికి, కొత్తగూడెం శరత్ కుమార్‌గారికి సమాధానంగా యిద్దరు పాఠకుల లేఖలు యిస్తున్నాను. ఆ పాఠకుల అభిప్రాయాలతో నేను చాలవరకు ఏకీభవిస్తున్నాను. 8—2—63, ఆంధ్ర వారపత్రికలో శ్రీ పి. శరత్‌కుమార్, కొత్తగూడెంవారు, వ్రాసిన విమర్శ చదివాక, వారికి శ్రీ రంగారావుగారి రచనలు, నచ్చలేదనుట సత్యం. శ్రీ రంగారావుగారి సరాగమాల వల్ల ఎందరో సంగీతాభిమానులు, వృద్ధి పొందుచున్నారనుటలో అతిశయోక్తి లేదు. సంగీతాభిమానులు కొత్త పాటలు కొన్ని విన్నప్పుడు, ట్యూన్ ఏ రాగములో సెట్ చేశారో తెలియక, తికమకపడుట జరుగుచున్నది. శ్రీ రంగారావుగారు రాగ, తాళములతో సహా వాటిని విశదీకరించి, సంగీతాభిమానుల సంశయములన్నీ తీర్చుచున్నారు. వారు గురుతుల్యులు. శ్రీ రాజన్, నాగేంద్రలు కూడా, మంచి సంగీత దర్శకులు; క్రొత్తవారు కావున, వారిని హెచ్చరించడములో తప్పు లేదేమో! కాని శ్రీ సంపత్‌కుమారుగారు ఉదాహరించిన ఏ పాట కూడా పాపులర్ కాలేదు.

శ్రీ మాధవపెద్ది సత్యంగారిని రచయిత కలిసి తమ సందేహము తీర్చుకొన్నట్లు వ్రాశారు. శ్రీ సత్యంగార్కి, ఈ మధ్య నాటకాలతోను, రికార్డింగులతోను, తీరుబడిలేకుండా యున్నది. వారు మరచిపోయి ఉండవచ్చును. కాని సంగీతాభిమానులు, ఒకరు చెప్పకపోయినా, ఏ పాట విన్నా, పాడిన వారి కంఠమును గుర్తుపట్టగలరు. నిస్సందేహముగ మాయాబజారులోని తబలా బోల్స్ గల చరణము, శ్రీ సత్యంగారే పాడారు. అది చిన్నది కావున ఆయన మర్చిపోయి ఉండవచ్చును. ఈ మారు కలిసినప్పుడు, సత్యంగార్కి అసత్యం కూడదని, సత్యాన్ని ఒప్పించ గలరు తాము.

జి. వి. చలపతి (కర్నూలు)

* * *

మీరు యింతకు మునుపు సంగీత దర్శకుల గురించి వ్రాసేటప్పుడు, అనగా పాటలను వివరించినపుడు శ్రీ సి. రామచంద్ర సంగీతము గురించి ప్రస్తావించారు. మీరు వ్రాసినట్లు, అన్ని విషయములు, నా అభిప్రాయములకు సరిగ్గా సరిపోయినవి. యింతకు పూర్వము ఆంధ్ర సచిత్ర వారపత్రికలోనే సంగీత దర్శకుల గురించి పరిచయం చేయడం జరిగింది. అందులో శ్రీ సి. రామచంద్ర సంగీతము గురించి, ఆయన ఆర్కెస్ట్రా గురించి ఆ వ్యాసములో వివరించడం జరిగింది. నాకు మొదటినుంచి శ్రీ సి. రామచంద్ర సంగీతమంటే చాలా అభిమానమున్నది. అందరి సంగీత దర్శకులకన్న, ఆయనలో ఉండే విశేషమేమిటో గాని, అతని పాటలు యితరులు సాధ్యమైనంతవరకు కాపీ కొట్టుటకు వీలులేని విధంగా ఉంటాయి. మచ్చుకు: "నవ్‌రంగ్" "స్త్రీ" "అనార్‌కలీ" "నాస్తిక్", "పైగామ్ జలక్" మొదలైనవి. అంతే కాకుండా ఆయనలో ఉండే విశేషము మరియొకటి—ప్లేబాక్ పాడేవారి కంఠాన్ని ఆయనకు నచ్చిన విధంగా చేయుటతో ఆయనకు ఆయనే సాటి. ఉదాహరణకు "నవ్‌రంగ్"లో ఆశాచే అతి నెమ్మదిగా తియ్యనికంఠంతో ఒక పాటను వినిపించారు. (సినిమాలో సంధ్యకు ప్లేబాక్) అదే ఆశా చే మరియొక పాటను హై స్థాయిలో వినిపించారు (నర్తకికి ప్లేబాక్) తరువాత ఆయన పాడేటటువంటి వాయిద్యాల ధ్వనికూడ తరంగములవలె అతిసున్నితంగా, నెమ్మదిగా ఉంటుంది. ఉదాహరణకు నవ్‌రంగ్‌లోనే మన్నాడే పాడిన పాటకు ఉపయోగించిన ఆర్కెస్ట్రా.

సి. శివరామయ్య (శృంగవరపుకోట)

* * *

పాఠకులకు జవాబులు: జీ మూర్తి (అమలాపురం) గారికి: టి. జి. కమలాదేవి, టి. ఎ కమలాదేవి, టి. జి. కమల, కమలా చంద్రబాబు, గోవిందమ్మ—వీరందరూ ఒక వ్యక్తే. "మల్లీశ్వరి" లో జలజ పాత్రధారిణి "పాతాళభైరవి" లో "ఇతిహాసం" పాత్రధారిణి.

అనకాపల్లి బి. లక్ష్మీరంగా గారికి: బాలసరస్వతి పాడిన "గోపాలకృష్ణుడు నల్లన" ప్రైవేటు రికార్డులోని పాట. సినిమాలో కూడా ఉండేది; ఎప్పుడో వచ్చిన "రాధిక" లో. గ్రామఫోను కంపెనీ వారు తిరిగి రికార్డు చేసుకొన్నారు. ఆ రికార్డును (రెండవ ప్రక్క "సరగున రారా" అనే జావళి) లోగడ సరాగమాలలో సమీక్షించడం జరిగింది.

పార్వతీపురం అవధానుల రామారావుగారి లేఖలో ఒక అంశం: "శ్రీ ఎమ్మెన్ రామారావు నటన ("కాటమరాజు కథ" నాటకంలో) ఫరవాలేదు. నేను యిదే మొదటిసారి వారి నటనను, రూపును చూడటం. రాయబారం సీనులో మొదటి పద్యాన్ని—అబ్బ—ఆరుద్ర యెంత బాగా వ్రాశారో, రామారావు అంత బాగా చదివి వన్స్‌మోర్ అనిపించుకున్నారు అంతటా. అంటే—బొబ్బిలి, పార్వతీపురం ప్రదర్శనలలో." ఈ ఎమ్మెన్ రామారావుగారి గురించే మరికొంత విషయం: వీరు ఎన్నో సంవత్సరాల క్రిందట "హరిశ్చంద్ర" పాత్రను రంగస్థలంపై జయప్రదంగా ధరించారు. కాబట్టి, పాత్రపోషణ వీరి కేమీ కొత్త కాదు. ఈ మధ్యనే మూడేళ్ల తరువాత కొలంబియా కంపెనీవారికి రెండు అష్టపదులు, హారే వరసలు కట్టినవి, రికార్డు చేశారు: "రమతే యమునా పులిన వనే",

53—వ పేజీ చూడండి

చిత్రకళా ప్రొడక్షన్స్ వారిచిత్రం షూటింగ్ సమయంలో తీసిన ఫోటో. డాన్స్ డైరెక్టర్ చోప్రా, డాన్సర్ జయలలితా, డైరెక్టర్ ఫాపీ చాణక్యలను చూడనగును. (రూప.)



భిక్షాధికార్లమయమైన భాగ్యనగరం

ఐ. ఎల్. ఎన్.

ఏడు రోజుల్లోనూ ఆదివారమంటే అందరికీ మక్కువే! ఆరు రోజులూ, అక్కడా ఇక్కడా శ్రమించి, ఊపిరి పీల్చుకోటానికి కూడా వీల్లేకుండా సతమతమవుతూ రాత్రిళ్లు సరిగ్గా నిద్ర కూడా పట్టక, కలవరింతలతో కాలక్షేపం చేస్తున్న ఉద్యోగస్తులందరికీ మహా గొప్ప ఆటవిడుపు. ఈ రెండు రోజులూ పోనీ, మళ్లీ ఆదివారం వస్తుందిగా అంటూ ఆయాసపడుతూ ఉంటారు. యథేచ్ఛగా ఉండిపోవచ్చు. ఆనాడు కాలాన్ని ముక్కలు ముక్కలుగా విభజించేసి, మనస్సుకు నచ్చిన రీతిని వాడేసెయ్యొచ్చు; అడిగే 'బాస్' అంటూ ఉండడు! ఈ శలవను గురించి ఆశతో చెప్పుకుంటూ కులుకుతున్న భర్తతో, శ్రీమతి అన్నదిట: "మీకు గాని ఆ శలవు, నాకేమిటి, నాకు ఆదివారమూ ఒకటే, సోమవారమూ ఒకటే"నని! నిజమే మరి, ఉద్యోగాల్లో, యిరుక్కుపోయిన గృహిణులను మినహాయిస్తే మిగతా నారీమణులకు యీ వంటింటి పని తప్పదుగా మరి! తప్పించుకుంటే అన్నీ తప్పుతాయనేసి, హోటలుకు వెళదాం, పదమందిట, ఓ ఇల్లాలు. ఈ పద్ధతి బాగానే ఉందనుకున్నాడు ఓ గడుసరి; ఓనాడు తప్పినా తప్పినట్టే యింటి భోజనమని. అసలు ఆదివారం, వారం రోజుల కొస్తుందనగానే, ఆనాటి ప్రోగ్రాం తయారయి కూర్చుంటుంది; ఎన్నాళ్లబట్టో, మా స్నేహితు డొకడు రమ్మంటున్నాడు. ఈసారి ఆదివారం తప్పకుండా వెళ్లాల్సిందే! ఎవరికి వారు, స్నేహితుల్నో, బంధువుల్నో చూట్టానికి బయలుదేరుతూనే ఉంటారు. ఈ విధంగా, యిరుపక్కిళ్ల దగ్గర వాళ్లు బయలుదేరటం మొదలుపెట్టారంటే, అన్నిళ్ల తాళాలు పడి ఉంటాయి. ఇంకా కలుసుకున్నట్టే ఒకర్నొకరు. ఈమాటంటే జ్ఞాపకం వచ్చింది, భార్యాభర్త లిద్దరూ తలో చోట ఉద్యోగాలు చేసుకుంటూ, బిక్కు బిక్కుమంటూ కాలాన్ని వెళ్లబుచ్చుతున్నారుట. ఈ విరహవేదన భరించలేక, భార్య దరఖాస్తు పెట్టుకుందిట, తనను కూడా, తన భర్తగారి ఊరికే బదలాయించమని. కాని ఎన్నాళ్లకు రెస్పాన్స్ రాకపోతే, భర్తే దరఖాస్తు పెట్టుకున్నాడుట. పోనీ ఆమెగారు యిక్కడికి వచ్చే సావకాశం లేకపోతే పోయింది. నేను ఆమె దగ్గరకు వెళ్లటానికి గౌరవం తక్కువేమీ కాదు. నన్నయినా ఆమె ఉండే ప్రదేశానికి బదిలీ చెయ్యమని. కాని దీనికీ సమాధానం లేదు. పెళ్లికాని ప్రేమికుల్లాగా ఒకరికోసం ఒకరు నిరీక్షిస్తూ, అదనుకోసం కాచుకు కూర్చున్నారుట. కాలం చరచర నడచిపోయింది. ఫైళ్లల్లోంచి, యీ దరఖాస్తులు, వెలుగును చూసినాయి ఓనాడు. అధికారు లిద్దరూ తలోచోట కూర్చుండి ఈ దరఖాస్తులమీద కావలసినంత సానుభూతి కుమ్మరించి వెంటనే బదలాయింపు ఆర్డర్లు జారీచేశారుట. ఇద్దరికీ ట్రాన్స్ఫర్లయినాయి. ఆమె యిటొస్తే ఆయన అటెళ్లాడుట!

అందుకనే యిలాంటి ప్రమాదం గమనించి యెక్కడికీ వెళ్లకుండా యింటిపట్టునే ఉండిపోదా మనుకున్నా. రోజూ లేచేదానికంటే ఓ గంట ఆలస్యంగా నిద్రావిముక్తుణ్ణయినా, ప్రమాదం లేదని అట్లాగే పడుకుని ఉన్నా. ఆరు కావస్తోంది. ఇంకా చీకటి ముసుగులు పూర్తిగా తొలగిపోలేదు. వెలుతురు చారలు, పొడుగ్గా పాక్కుంటూ వెనకా ముందూ చూస్తున్నాయి. కళ్లు మూస్తూ, తెరుస్తూ సుషుప్తి జాగ్రదావస్థ మధ్య—స్థితిలో ఉండిపోయాను. 'అల్లాకే నాంపర్ ఖైరాత్ దో ....' పెద్ద గొంతుక వినిపించింది అమాంతం. ఈ అరుపుతో, నిద్ర గభాలున పారిపోయింది. మిగిలింది నేనే. కళ్లు తెరచి, కిటికీ సందులోంచి చూస్తుంటే వీళ్ల కప్పుడే ఎక్కడ తెల్లారిందీ అనిపించింది. పోవయ్యా పొద్దున్నే వచ్చావ్ అని కసిరి కొట్టటానికి వీల్లేదు. ఈ విశాల హైదరాబాదులో ఓ సాంప్రదాయం ఉంది. మర్యాదగా వాళ్లను దయచెయ్యమని చెప్పాలి. బిచ్చం వేస్తే సరే అనుకోండి! ఎంతమందికని! మన అహంకారం వాళ్ల ముందర పనిచెయ్యదు. "మాఫ్‌కర్నా, జావ్, భాయ్!" కాని అప్పటికీ మారాము చేస్తాడు. కాస్త మనం బుజ్జగించాలి. ఇవాళ కాదు పోవయ్యా అని బతిమాలాలి. 'దేనేవాలే హైనా!....' అని మళ్లా మనకు ప్రత్యుత్తరం యిస్తాడు. ఈ సంవాదం ఎప్పటికి ముగుస్తుందో అర్థంకాదు. త్వరగా పరిష్కారం కాకపోతే, భారీయెత్తున వాళ్ల తాలూకు జనం వచ్చి పడతారు. మెజారిటీ వాళ్లదవుతుంది. మన లాజిక్ యింతటితో కట్టిపెట్టి 'గడ్డిపోచ' (తృణమన్నమాట) యిచ్చి పంపించాలి. ఈ బెడద, ఆదివారాలు ఉధృతంగా ఉంటుంది. వేకువజామున వచ్చిన కమ్మటి ఆలోచనలు, అసలు జీవితంలో ఫలించని కోరికలు, స్వప్నావస్థలో కలవరింతల రూపంగా సాక్షాత్కరించిన మధురానుభూతులు యిట్టే దూదిపింజల్లాగా యెగిరిపోయి ఆదివారం సెంపోలో అంతా చచ్చి, యిది ఆదివారమా, సోమవారమా అనిపిస్తుంది. ఏమిటండీ ఈ బిచ్చగాళ్ల గోల పడలేకుండా ఉన్నాం, అని ఓ స్నేహితునితో అంటే, ఆయన అమాంతం విరుచుకు పడ్డాడు. బిచ్చగాళ్లంటే ఎక్కడో ఉన్నారుటయ్యా! మనమంతా ఆ జాతే; తరతమ భేదాలు తప్ప. అసలు మన ప్రభుత్వం ఏమిటి, దేశాం వెంబడి వెళ్లటంలా, చేతులు చాచుకుంటూ, యథారాజా, తథా ప్రజా; ఒకర్ని నిందించి ప్రయోజనంలేదు. మన ప్రభుత్వ విధానాలు ఈ విధంగానే ఉంటే, నాలుగవ పంచవర్ష ప్రణాళిక అంత్యంలో మనమంతా యిదేవిధంగా తయారవుతాం, తెలిసిందా? అన్నాడు. ప్రతివాడికి తేరగా దొరికింది, గవర్నమెంటొకటి యిష్టం వచ్చినట్లు విసుర్లు వెయ్యటానికి అనుకుని అంతటితో ఆ అధ్యాయం ముగించాను.

సరే, యీ బిచ్చగాళ్ల ఘోష నుంచి తప్పించుకుని బైట పడటం ఒక ఆర్తయి పోయింది. బెడ్ కాఫీ మొహం చూసి ఎన్నాళ్లయిందో, అదివరకు మిల్క్—సొసైటీవాళ్లు పెందరాళ్లే తెచ్చి పోసేవాళ్లు పాలు. అది మాన్పించి ప్రయివేట్ సెక్టారును పాట్రనైజ్ చేద్దామంటే, ఈ పాలవాళ్లు మన మాట వినరు. బర్రెలు, వాళ్ల మాట వినవు. ఇట్లా ఉంది కోఆపరేషన్! పదింటి దాటితే కాని, పాల[illegible] మోత వినపడదు. అలవాట్లు కూడా అవకాశాన్నిబట్టే మారుతూ ఉంటాయి మరి! కాఫీ, యిత్యాదులు కానిచ్చుకుని, వస్తారనుకున్న బంధుమిత్రుల కోసం, ఎదురు చూస్తూ కూర్చున్నా. ఏరీ, ఒక్కరూ రాలేదు. అనుకుంటుండగానే, యిద్దరు వ్యక్తులు, ఇలా యిటూ బెదురు చూపులు చూసుకుంటూ నా గదిలోకి ప్రవేశించారు. ఈ అపరిచిత వ్యక్తుల్ని ఒక్కసారి ఎగాదిగా పరీక్షించి, ఏమీ అనటానికి వీల్లేక కూర్చోండి అన్నాను. తిష్ఠ వేసేందుకే వచ్చినట్లు రెండు కుర్చీల్లోనూ కూలబడ్డారు. అందులో ఒకడు కుర్రాడయినా, రెండో వ్యక్తి, వయస్సు ముదతల్లో సిరసించి పోయినట్టు కనిపిస్తోంది. నాకు పరిచయమున్న వ్యక్తి దగ్గర్నుంచి ఓ సిఫార్సు ఉత్తరం తీసుకువచ్చారు. ఇంతకీ ఏమిటి! ఆ కుర్రాడికేదో ఉద్యోగం చూడాలిట! ఇక్కడేదో ఉద్యోగాలన్నీ రెడీగా పడిఉన్నట్టు! ఎంప్లాయ్‌మెంటు ఎక్స్‌చేంజికి వెళ్లి చూస్తే తెలుస్తుంది ఉద్యోగాల పొజిషనేమిటో! ఆయన పాపం గంపెడాశతో వచ్చాడు. ఇక్కడున్న నిరుద్యోగ సమస్యంతా ఏకరువు పెడితే ఉన్న మతి కాస్తా పోయేటట్టుంది. మామూలు బాణీలో కుశలప్రశ్న విసిరేసి, ఒకర్నొకరు పరిచయం చేసుకుని యిక రంగంలోకి దిగాం. ఆయనకో జ్యేష్ఠపుత్రు డున్నాడుట. పాపం అతగాడు బి. ఇ. ఎలెక్ట్రికల్ ప్యాసయి నిక్షేపంగా ఉద్యోగం చేద్దామని బయలుదేరాడుట. విభజన అయింతాతర్వాత కూడా, మన శక్తి పరాయి రాష్ట్రానికి ఎందుకు వినియోగించాలని,

—51 వ పేజీ చూడండి

వైద్యబలి

కొంపల్లి కోటిలింగం



నైట్‌డ్యూటీ సిస్టరు నిద్రపోతున్న మెడికల్ స్టూడెంట్ ఆనంద్‌ను పిలిచింది. తన జీవితం గురించి ఆలోచిస్తూ నిద్రించిన ఆనందరావు కల కాస్త కరిగిపోయింది. తనను "డాక్టర్" అని సంబోధిస్తున్న సిస్టర్‌మీద చాలా కోపం వచ్చింది. కాని, తాను ఏమీ చేయలేని పరిస్థితిలో ఉండటం వలన మౌనంగా ఉండి, "సిస్టర్" అని పిలిచాడు, వస్తున్న దగ్గు—తెరను ఆపుకుంటూ. "ఏమిటి డాక్టర్" అంటూ వెంటనే దగ్గరకు వచ్చింది సిస్టర్.

"ఒక మాట చెప్తాను; కోపగించుకోకుండా వింటావా ?" నవ్వుతూ అన్నాడు.

"నాకు కోపం అసలు రాదు! డాక్టరుగారూ !" అంది.

ఆ డాక్టరు అనే పదం తన హృదయాన్ని పేల్చి వేస్తూంది.

"నిజంగా కోపగించుకోకూడదు" అన్నాడు ఆనంద్.

"చెప్పండి డాక్టర్!" అంది ఇంజక్షన్ పొడుస్తూ.

"అబ్బ! సిస్టర్! నీకు తెలుసు బాగా; నా కేమి జబ్బో. ఈ వ్యాధి యింత ముదిరిన పిదప ఇంత వరకు ఎవరూ బ్రతుకలేదు. ముందు బ్రతుకరని కూడ తెలుసు. నన్ను యికముందు 'డాక్టర్' అని సంబోధించకండి సిస్టర్! ఆ మాట విన్నప్పుడల్లా, నా మనసు చాలా బాధపడుతుంది. ఆ పదం కోసం చాలా దూరం నుంచి యిక్కడికి వచ్చాను. కాని ఆ చదువు పూర్తికాకుండానే ఈ లోకాన్ని.."

"ఆపు; డాక్టర్!"

"ఇదుగో, మళ్లీ మొదలుపెట్టావు. దయచేసి నన్ను అలా పిలువకు సిస్టర్.

"సరే, ఆనంద్! ఇక అలా పిలువను మిమ్మల్ని. కాని ఒక సందేహం. మీరు ఎందుకు ఇంత నిరాశ పడిపోతున్నారు? ఈ వ్యాధి ఎందుకు నయం కాకూడదు. నిరాశ చెందకండి ఆనంద్! ఆ! అన్నట్లు మరచాను. సాయంత్రం సుందర్ వచ్చి ఈ ఉత్తరం మీకు యివ్వమని యిచ్చి వెళ్లాడు. నేను మళ్లీ 8 గం. కు వస్తాను. భోజనం తీసుకొని వస్తాను."

ప్రియమైన తమ్ముడికి, గుంటూరు.

ఇక్కడ అంతా క్షేమం. నీ దగ్గరనుంచి ఉత్తరాలు లేవు. కనీసం డబ్బుకు కూడ ఉత్తరం వ్రాయడంలేదు. మాకు చాలా ఆదుర్దాగా ఉంది. ఈమధ్య మామయ్య వచ్చాడు యిక్కడికి. కమల ఇంటర్ ప్యాసయిన సంగతి నీకు తెలుసు ననుకుంటాను. నీకోసం కమలను కూడ డిగ్రీ కోర్సులో చేర్పించాడు మామయ్య. పెళ్లికి తొందర పెడుతున్నాడు. నీకు యిక ఒక సంవత్సరమే కదా చదువు. ఈ మాఘ మాసంలో మంచి లగ్నాలున్నాయి. మీ వదిన కూడా ఈ సంగతి వ్రాయమంది. కనుక నీవు ఏ సంగతి వెంటనే ఉత్తరం రాయి. దీనితో అయిదు వందలు రూపాయలు పంపుతున్నాను. నీ ఉత్తరం కోసం ఎదురు చూస్తూ ఉంటాము. కమల బాగానే చదువుతోంది. పాప 'నీవు ఎప్పుడు వస్తావు' అని, "కీ" కారు ఎప్పుడు తెస్తాడు అని అడుగుతోంది. ఇంతే సంగతులు.

ఇట్లు,
నీ ప్రియమైన అన్నయ్య,
కామేశం.

ఉత్తరం చదివి బల్లమీద పడేశాడు. గాలికి అది అలా పైకి క్రిందికి ఎగురుతూ ఉంది. దానిని దిండుక్రింద పెడదామని లేచాడు కాని, పెద్దగాలికి ఆ ఉత్తరం బయటకుపోయింది. దానిని తీసుకోవడానికి లేచాడు. కాని యింతలోనే సిస్టర్ ఆటునుంచి ఉత్తరం తీసుకొనివచ్చి యిచ్చింది. "థాంక్సు" అన్నాడు.

"పరవాలేదు ! ఆనంద్!"

"అరే! మీకు తెలుగుకూడా వచ్చునా ?"

"అదే నేను అడుగుదామనుకుంటున్నాను. ఆనంద్!"

45-వ పేజీ చూడండి

బొంబాయి ఆంధ్ర మహాసభ పోటీలో మూడవ బహుమతి పొందిన కథ

హరివంశము

ఉజ్జయిని పర్వం - 10

"వామాక్షి !"

"మిత్రవింద !"

"మీ బ్రాహ్మణు లదృష్టవంతులమ్మా !"

"ఏలనండీ ! వదినగారు !"

మిత్రవింద సిగ్గుపడినది. కించి ద్విషాదమును ముఖమునందు కనపరచినది.

"నీకు తెలియనట్లు" అన్నది.

"మీరు క్షత్రియులు. మేము బ్రాహ్మణులము. మా విషయములు మాకు తెలియుట యున్నది. క్షత్రియుల విషయము మా కెట్టుల తెలియును. మరియు తమరు లోకోత్తర సౌందర్యవతులు. మేము సామాన్యులము. అందువలన గూడ మీ సంగతి మాకు తెలియదు. ఆ తెలియవలయువారు వేర యున్నారు" అన్నది వామాక్షి.

ఆ మాటలలో వారు ఆచార్యాణియు, మహారాణియు వచ్చియుండుటను గమనించలేదు. వారి మాటలను వారు వినినారన్న సంగతియు వారికి తెలియదు. వారి మాటలు విని ఆచార్యాణి గలగల నవ్వె మహారాణి మాత్రము గాంభీర్యమును వదల లేదు. కాని ఆమె హృదయములో నేమో యున్నది. ఇతరులకు తెలియరానంత దుఃఖమున్నది. నిజమున కది దుఃఖమును కాదు. ఒక విధమైన భయము. గుండెలో నొక యాస పెట్టుకొని అది ఏమయి పోవునో యన్న నిరాశ కాని భయము. ఆ స్థితి నిరాశ కాదు. ఏలన మనసులోనున్న గాఢమైన కోరిక యంతరించిపోలేదు. అంతరించినచో భయము లేదు. అది నిరాశ. కాని ఆశయు, నిరాశయు కాని యొకానొక స్థితి భయము. రాజాధిదేవి తన కూతురి విషయమున నట్టి భయముతో నున్నది. ఇప్పుడా కూతురి మాటలు వినగా నామెకు నట్టి భయ మధికమైనది. ఆచార్యాణివలె తనకు వారి మాటలు హాస్య సంజనకములు, ఆనంద సంజనకములు కావుట లేదు. ఆశతోడి భయమును, భయముతోడి దుఃఖమునుకల్గించుచున్నవి. ఆచార్యాణి కేధైర్యమున్నదో, ఆ ధైర్యమును భగవంతుడు తన కేల పెట్టలేదు. మిత్రవింద బాగుగా నన్నది. వారు బ్రాహ్మణులు.

రాజాధిదేవి ఇట్టి ఆలోచనములో నుండగా ఆచార్యాణి మిత్రవిందను చూచి, వామాక్షిని చూచి యుందుమంథరముగ, తరువాత ద్రుతముగనవ్వినది:

"ఎవరికి ఏమి తెలియవలయునే పిల్లా !" అన్నది. మిత్రవిందను దగ్గరకు తీసుకొని, "నేను నీ పెండ్లి చేయింతును" అన్నది.

మహారాణి తన ఆత్మలో సంతోషించినది. ఆచార్యాణి, ఇక్ష్వాకులకు అరుంధతి ఎట్లో, తమ కట్లు. ఆమె ఆ మాట యన్నది; చాలుననుకొన్నది.

వామాక్షి కిలకిల నవ్వినది :

"పెండ్లి చేయించుటకాదు తల్లీ! ఇచ్చట కావలసినది, ఎవరికిచ్చి చేయింతురు అన్నది కావలయును. మరియును వారు క్షత్రియులు. మనలోవలె కాదు గదా ! వారు పిర్యశుల్కలో, మరియేమో యగుదురు. ఇక రాజకీయములున్నవా ! అవియు వారి [illegible]

మిత్రవింద యామెవంక ఆశ్చర్య దృక్కులతో చూచినది. రాజాధిదేవి వామాక్షిని చూచినదే చూపు—కన్ను దింపలేదు. ఆచార్యాణి అట్టుల కాదు. ఆమె అన్నది:

"ఓసి ! వామాక్షి ! నీకు సిగ్గులేదు. మగవానివలె మాటాడుచున్నావు. ఇప్పుడు పెండ్లికూతురవు కాబోవుచున్నావు. రేపు వానికి పెండ్లమవు కాబోవుచున్నావు. ఏమి మాటలాడవలయునో, ఎట్లు మాటాడవలయునో తెలియవలదా?

"అవును ! అన్నియు తెలియవలయును. ముందు నీవు తెలియవలయునది గూడ యున్నది. అవల స్నాతకమునకు వేళయగుచున్నది. నీవు ముందు దీనిని పెండ్లికూతును చేసి కదలవలయును. అమ్మా ! మహారాణి! ఇది పరమ వైదికురాలు. మాటలలో పడినదో మరి లేవదు. తమరైనను తొందరించవలయును."

ఆచార్య సాందీపనిని చూచి ఆయన తమ మాటలు విన్నారేమోనని మహారాణి సిగ్గుపడినది. ఆచార్యాణియు సిగ్గుపడినది. మహారాణి మనస్సులోని యావేగ మాగలేదు :

"ఆచార్య !"

"తల్లీ !"

"మిత్రవింద యేమగునందురు !"

మహారాణి కనుకొలకులలో నీరు నిల్చినది. ఆ మాట యనుటలో నచ్చట మిత్రవిందయున్నదనియు నామెకు తట్టలేదు. ఆయన మాటాడలేదు. మహారాణిదిక్కై కించిదాశ్చర్య దృక్కులచూచినాడు. అంతలో ఆచార్యాణియన్నది:

"అగుట కేమున్నది. రాజాధి ! నేను తండ్రితో మాట్లాడి యంతయు సరిచేయింతును. వసుదేవునివద్దకు పోయి మాటాడెదను. దేవకి నా మాటను కాదనదు. నేను మిత్రవిందను ఎప్పుడో మా తండ్రికి నిశ్చయించితిని."

ఆచార్య సాందీపని కామె మాటలు వినగా నిజముగా నవ్వువచ్చినది. ఆయన నవ్వినారు. అందరును నవ్వినారు. ఆచార్యాణికి వారి యానవ్వుట యెందులకో అర్థముకాలేదు. మహారాణియు మిత్రవిందయు నామెవంక కృతజ్ఞతా దఘ్నములైన చూపులను బరపిరి. ఆచార్య సాందీపని యనినాడు :

"ఇక నేమి ! సర్వము నీమె తన తలమీద వేసుకొనినది. ఇక అది జరగకపోవుట యెట్లు ! ఏమి ! పతివ్రత ! ఏమందువు. నీవును, నీ తండ్రియు నన్నియు నాలోచించుకొనినట్లున్నారు ! సరియే ! ముందు ప్రస్తుత మాలోచింపుడు."

మరల యందరును కార్యవ్యగ్రులయినారు. ఆచార్యాణి యప్పు డందరను తొందర పెట్టినది: 'ఏమి! మరదలా ! పిల్లలకు తలయంటి పోయవలయును. నీళ్లు పెట్టితివా ! అన్నియు సిద్ధము చేయించితివా !—'యనుచు మహానందుని భార్యను తొందర చేసినది. "చూచితివా ! మహారాణి ! ముత్తయిదువులందరిని యిచ్చటికి రమ్మనినాను. వా రింకను రాలేదు" అన్నది.

"తల్లీ ! [illegible]

"[illegible] ! [illegible] [illegible] తంపినాను. రాదు—వాని పేరేమి—[illegible] ....'

"మాతలి—" యన్నది వామాక్షి.

"అమ్మో ! మహారాణి ! దీనికి పెండ్లి—త [illegible] ఎక్కువైనది తల్లీ! అన్నది ఆచార్యాణి.

అందరును గల్లున నవ్విరి.

అంతలో ముత్తయిదువులు వచ్చిరి.

అంతలో వామాక్షికిని, మిత్రవిందకును [illegible] యంట్లు పూర్తి యయినవి.

పులు గడగిన ముత్యములవలె వా రిద్దరును ప్రకాశించారు.

వారి యందములు వేరువేరు.

ఒక్కరుత్తుక క్రొత్త యుసన్ను.

మరి ఒక్కరుత్తుక అప్పుడే విచ్చిన దానిమ్మపూవు.

ఒక్కరుత్తుక సూర్యుని తొలి కిరణముల కవోష్ణ కాంతులకు మేలు కనిన పద్మపత్రము.

మరి యొక్కరుత్తుక నవాషాఢ మేఘ హృదయోద్భాతి చిలువ జల్లుల పెల్లునకు అల్లన వేచియున్న తెల్ల మందారము.

ఒక్కరుత్తుక పద్మిని.

మరి యొక్కరుత్తుక పారిజాత పుష్పము.

ఇద్దరును పెండ్లికూతులు గావింపబడిరి.

ఒక్కరుత్తుక పెండ్లికూతురు.

మరి యొక్కరుత్తుక తోడ పెండ్లికూతురు.

వారిని చూచి, వారి యందమును చూచి యందరును మురిసిపోయిరి.

ఆచార్యాణి యనుకొన్నది :

"వామాక్షి యింతటి అందకత్తెయయా" అని.

రాజాధిదేవి యనుకొన్నది :

"నా యీ కుమార్తె భగవంతుని కిడిన నైవేద్యమువలె నున్నది" అని.

మహారాణి తాను స్వయముగా ఆ యిద్దరిని అలంకరించినది. వామాక్షి కొరకు తాను చేయించిన నగల నామెచేత ధరింపజేసినది :

"తల్లీ ! అమ్మగారి పాదముల కభివాదనము చేయుము" అన్నది.

"అమ్మా ! ముందు అత్తగారి పాదముల కభివందనము చేయుము, తరువాత నన్ను సంభావింతువుగాని" అన్నది మహానందుని భార్య.

వామాక్షి ఆచార్యాణి పాదముల కభివాదనమాచరించినది.

"తల్లీ ! వామాక్షి ! పుట్టెడు పిల్లలకు తల్లివై వర్ధిల్లవే" అన్నది ఆచార్యాణి.

"అంతియేనా !" అన్నది మిత్రవింద.

అందరును మధుర మందహాసములు చేసిరి.

"అబ్బో ! వదినగారు ఏమో అనుకొన్నాను" అన్నది వామాక్షి.

వామాక్షి తల్లి పాదముల కభివాదనము చేసినది.

ఆమె కుమార్తెను ఎత్తుకొని, హృదయమునకు హత్తుకొన్నది.

ఆమె కన్నులలో రెండు ఇందున గింజలను [illegible] నీటిబొట్లు నిల్చినవి.

"ఓసి ! ఇది విచారమునకు సమయము కాదు. మా అన్నగారు చూచినచో కేకలు వేయుదురు" అని ఆచార్యాణి అన్నదే గాని, యామెయు విచారించినది.

"పిల్ల — పెండ్లి చూచుకొనలేక పోయినాడు మూర్ఖుడు" అన్నది.

ఆమె హృదయములో 'ఎవరు మూర్ఖులు' అన్న [illegible] యింకొకటి [illegible]. ఆమె [illegible] [illegible]



ఎండు కొండలో నెమ్మదిగా అప్పన్న దిబ్బ దిగిదికి రిక్షా లాగుతూ వడుస్తూ ఉన్న కింతాడ అప్పన్నకి ఎదురుగుండా వస్తూన్న పల్లెటూరి జంట కనిపించింది. వాళ్ళిద్దరూ సముద్రపు—వడ్డుకి వెళ్ళి స్నానంచేసి తిరిగివస్తున్నట్లుంది. వాళ్ళ బట్టలు పూర్తిగా తడిసిఉన్నాయి. ఇద్దరూ నవ్వుతూ ఏవో కబుర్లు చెప్పుకుంటూ వస్తున్నారు. వాళ్ళని చూస్తుంటే అప్పన్నకి తన పూర్వపు జీవితం, తన పల్లెటూరు జ్ఞాపకంవచ్చాయి.

తన కెందుకో ఆ రోజులే ఎంతో హాయిగా, బాగా గడిచినట్లు అనిపిస్తూ ఉంటుంది. అవి యుద్ధం రాకముందు రోజులు. అప్పటికింకా తను రంగం వెళ్ళనే లేదు. అమ్మా, నాన్న యింకా బతికే ఉండే వాళ్ళు. రత్తమ్మ అప్పుడే కొత్తగా కాపరాని కొచ్చింది. పొద్దున్నే అంబలి తాగి, పొలం వెళ్ళి మధ్యాహ్నందాకా పనిచేసేసరికి రత్తమ్మ బువ్వ పట్టుకొచ్చేది. ఇద్దరూ కులాసాగా కబుర్లు చెప్పుకుంటూ చెట్టునీడలో కూర్చుని బువ్వ తినేవారు. పొద్దుగూకే వరకి యిల్లు చేరుకునేవాడు. అమ్మ యేదో యింత వండేసేది. తిని, చుట్టకాల్చుకుంటూ మంచంమీద పడుకుని కూనిరాగాలు తీస్తూ ఉండేసరికి యిరుగూ పొరుగూ యిట్టే మాటువణిగేది. పల్లెఅంతా, చీకటిపడేసరికి తాటిచెట్లనీడలో కలిసి నిద్రపోయేది. ఇంతలో రత్తమ్మ వచ్చి "ఏటోసి మొద్దునిద్దర. కసింత సోటెట్టు" అని పక్కలో చేరేది.

పెద్దోడు పుట్టేవరకూ బతుకు హాయిగా నీటిలో తెప్పలాగా తేలిపోయింది. పెద్దోడు పుట్టడంతోనే, పెళ్ళానికి జబ్బుచేసింది. ఆ గండం గడిచి పోవాలని సింహాద్రి—అప్పన్నకి మొక్కుకున్నాడు. మొక్కు ఫలించింది. గండం గడిచింది. పెద్దోడికి అప్పన్న—పేరే పెట్టుకున్నాడు. పెళ్ళాంతో కలిసి సింహాచలం—యాత్రచేశాడు. అట్నించి తిరిగొచ్చి విశాఖపట్నంలో సముద్రస్నానం చేశాడు. అబ్బో! అప్పటికీ, యిప్పటికీ పట్నంలో ఎంత తేడా! అసలీ అప్పన్న దాటితే, అంతా అడవిలాగుండేది. అటు వెళ్ళడానికి పట్టపగలే భయపడేవారు జనం. అలాంటిది ఎటు చూసినా హనుమంతుడి తోకలాగా తెగ పెరిగిపోతున్నది ఊరు. ఇలా ఆలోచించుకుంటూ ఉంటే, అప్పన్న—గేటు దగ్గరకొచ్చింది. "కొంచెం లోపలికి తీసుకెళ్ళు నాయనా. ఎండలో వడవలేదు అమ్మాయి" అంది రిక్షాలోపలి ముసలమ్మ. నెమ్మదిగా మూలుగుతున్నది ఆ అమ్మాయి, మొఖమంతా పాలిపోయిఉంది. "అల్లాగేనమ్మా. నాను తీసుకెళ్తాగా, మీకెందుకి తొందర" అని నెమ్మదిగా గేటు దాటి లోపలికి మెట్లదగ్గరికి తీసుకెళ్ళాడు. రిక్షా దిగుతుంటే, అడిగాడు అమ్మాయికి పిల్లలెంతమందని. ఎంతమందెక్కడ నాయనా! ఇదే తొలికానుపు. అసలే నలతగాఉంది. డాక్టరమ్మ పరీక్షచేసి ముందుగానే అస్పత్రిలో చేర్చమంది. కానుపు కొంచెం కష్టమవుతుంది అని చెప్పింది. అంచేత యిప్పుడు జేర్చడానికి తీసుకెళ్తున్నామని చెప్పింది ముసలమ్మ. పాలిపోయిన ఆ అమ్మాయి—ముఖం చూస్తే అప్పన్నకి ఏవో తలపుకి వచ్చాయి. నెమ్మదిగా రిక్షా వెనక్కి మళ్ళించాడు.

* * *

ఆ రోడ్డుమీద నిన్నిపొద్దు రిక్షా లాగేడు! [illegible] తీసుకెళ్తున్నాడు. కళ్ళు మూసుకొని తీసుకెళ్ళగలడు రిక్షాని ఆ రోడ్డుమీద. నమ్మకంగా తీసుకెళ్తాడని తన రిక్షాలోనే పంపిస్తారు ఆ పిల్లల్ని. వాళ్ళకికూడా తనంటే ఇష్టం. రిక్షా—తాతా అని దారిపొడుగునా ఏవో కబుర్లు చెప్పుతూ అల్లరి చేస్తుంటారు. అందులో ఆఖరి అబ్బాయి మరీ పెంకి. ఆ అబ్బాయిని చూస్తే, రెండోవాడు రంగడు జ్ఞాపకంవస్తాడు. ఎంత అల్లరిచేసేవాడు! ఎప్పుడూ ఇంట్లో ఉండేవాడుకాదు. గుంట—జట్టుని వెనకేసుకొని తోటల్లోకి పోయేవాడు. వాడిని వెతికి పట్టుకొచ్చేవరికి తాతలు దిగొచ్చేవారు. ఒకోసారి చీకటిపడ్డా, తిరిగి వచ్చేవాడుకాదు. వాడేమవుతాడోనని తనకి బెంగ. కాని రత్తమ్మకి వాడంటే మంచి ధైర్యం. "వాడెక్కడికి పోతాడు, నీ బియ్యం గాని" అనేది. వాడింకా బతికుండగానే రంగం—వెళ్ళాడు. పల్లెలో పంటలు సరిగా పండక, మూడేళ్ళు కరువుపట్టింది. ఎప్పుడూ లోటెరగని తనకు దశ ఎలా మారిందో తెలియదు. అందరితోబాటు తనూ పదంటే పదమని రంగం బయులుదేరాడు. అప్పన్నకి రంగంలో డబ్బు బాగానే దొరికేది. కాని రంగంలో తను పడిన బతుక్కి ఎంత డబ్బొస్తే మాత్రం ఆగుతుందా? ఏదో కొంత యింటికి పంపేవాడు. మిగతాదంతా ఎలా వచ్చేదో అలాగే ఖర్చుపెట్టేవాడు. అప్పటి అలవాట్లు యింకా పదల్లేదు. పల్లుమందు లేకపోతే బతకలేడు. అప్పన్న జీవితానికి రంగంలో గడిపిన కాలం ఒక విచిత్రమైన అనుభవం. సుఖంగా లేకపోయిన మంచి దశ. ఒంటరిగా ఉండేవాడు. వంట్లో వేడినెత్తురు ప్రవహించేది. పెళ్ళాం, బిడ్డలమీద మమకారం ఉన్నా

[illegible]

వనితాలోకం

అనుమానం!

దాసరి శారద

'అనుమానం' అంటే ఏమిటి?

ఆలంకారికుల అనుమానానికీ, సందేహానికీ భేద మున్నది గాని, లోకంలో వాడుకలో రెంటికీ భేదము లేదు. కనుక ఒకటి అదియూ, ఇదియూ అను సందేహాన్నే మనము 'అనుమానం' అంటాము.

మనము నిత్య జీవితంలో రకరకాల మనుష్యులను చూస్తుంటాము. కొందరికి చిత్రమైన అనుమానాలు వస్తుంటాయి. అందువలన మనను శ్రీమి తాన్ని కోల్పోయి బాధపడవలసివస్తుంది.

అసలు అనుమానాలు అనేక విధాలుగా వస్తూ ఉంటవి. ఒక్కొక్కసారి పని—తొందరవల్ల కూడా అనుమానం కలుగుతుంది. కానీ కొందరు లేని పోని అనుమానాలను సృష్టించుకుంటారు.

నా చిన్నతనంలో మా క్లాసులో ఒక అబ్బాయి ఉండేవాడు. మాస్టరుగారు పాఠం చెప్తున్నప్పుడు మధ్యలో లేచి 'సార్! చిన్న అనుమానం!' అని ఏదో అర్థంలేని ప్రశ్న వేసేవాడు. దానితో పాఠానికి అంతరాయం కలిగేది. ఇలా రోజుకి రెండు మూడు సార్లయినా జరిగేది. ఆ అబ్బాయికి మా క్లాసువాళ్లంతా కలిసి 'అనుమానం' అని పేరు పెట్టారు.

కొందరికి ఉత్తరాలు వ్రాసి, పోస్టులో వేశాక వస్తుంది అనుమానం: 'అడ్రసు వ్రాశామా? లేదా?' అని. దానితో నాలుగైదు రోజులు అదే సంగతి ఆలోచిస్తూ ఆ మరో రోజు అక్కడివారి నుండి జవాబు వస్తే గాని, వీరికి అనుమానం తీరి, తృప్తి కలుగదు.

అనుమానం అనగానే మా మామయ్య సంగతి జ్ఞాపకం వస్తుంది. ఆయనకు చిన్నచిన్న విషయాలకే అనుమానం కలుగుతుంది. ఏమైనా ఆఫీసుకు సంబంధించిన కాగితాలు వ్రాసి పంపినాక అనుమానం వస్తుంది—'చివర సంతకం పెట్టానా?' అని. ఇంకా అనేక రకాల అనుమానాలు వస్తూ ఉంటవి మామయ్యకు. ఒకసారి మా అత్తయ్య పుట్టింటికి వెళ్తూ ఇల్లు జాగ్రత్త అని మరీ మరీ చెప్పి వెళ్ళింది. మామయ్య అసలు—జాగ్రత్త మనిషి. దానికి తోడు 'అనుమానం' కూడా [illegible]

[illegible]

లేకపోవటాన బయటకు వెళ్ళేటప్పుడు తలుపు లన్నీ వేసి, బయట తలుపుకి తాళంవేసి మరీ వెళ్ళేవాడు. కాని, దారిలో 'తలుపుకి తాళం వేశానా? లేదా?' అని అనుమానం. మళ్ళీ తిరిగి కాళ్ళీడ్చు కుంటూ వచ్చి చూస్తే గాని, మామయ్యకు అనుమానం తీరేదికాదు. ఇలా ఎన్నిసార్లో జరిగేది.

కొందరు విద్యార్థులకు పరీక్షలు వ్రాసి వచ్చాక అనుమానం కలుగుతుంది: అన్ని ప్రశ్నలూ విడిచి పెట్టకుండా వ్రాశామా! అని. మరికొందరికి దరఖాస్తు పంపించినాక కలుగుతుంది అనుమానం—అడిగిన అన్ని విషయాలు పూర్తిచేశామా! అని. ఇంకా కొందరికి "ఈ రోజు తేదీ వేశామా! విన్నటి తేదీ వేశామా" అని అనుమానం.


మా యింటిప్రక్క ఒక కుటుంబము ఉండేది. ఆ యింటి యజమానికి చీటికీ—మాటికీ అనుమానం కలిగేది. బజారునుండి సరుకులు కొని బండిలో తీసుకొని వచ్చి, అన్నీ యింట్లో పెట్టించి బండిని పంపేవాడు. తరువాత ఆయనకు అనుమానం వచ్చేది, బండిలో ఏమైనా మర్చి పోయానా? అని.

మాకు తెలిసినంతలో ఒకామె ఉన్నది. ఆమె తన పిల్లలికి యిద్దరి ముగ్గురికీ మందు తీసుకు రావటానికి డాక్టరుగారి దగ్గరకు వెళ్ళేది. తీరా, మందులు తీసికొని యింటికి వచ్చాక అనుమానం! ఏ మందుసీసా ఏ పిల్లదా? అని!

ఇంకా ఎన్నో రకాల అనుమానాలు! వంటచేసే యిల్లాలికి కూరలో ఉప్పు వేశానో లేదో అని అనుమానం! పరీక్షకు వెళ్ళే అమ్మాయికి కలంలో సిరా పోసుకున్నానో లేదోనని అనుమానం! బ్యాంకిలో 'షరాబు' కు డబ్బు ఎక్కువ యిచ్చానేమోనని అనుమానం!

అనుమాన మనేది ప్రతివారికీ ఎప్పుడో ఒకప్పుడు అనుభవంలోకి వస్తుంది. కాని ప్రతి దానికీ అనుమానించటంవల్ల అనేక అనర్థాలూ—బాధలూ కలుగుతాయి. 'అనుమానం పెను భూతం' అన్నారు. ★





శిరోజాలంకారాలు

ఎం. ఎల్. గారు రచించిన 'శిరోజాలంకారములు' వ్యాసము చాలా బాగుంది. పూర్వపు అలంకరణను గురించి వ్రాసినారు. కాని ఇప్పటి కాలానుగుణంగా శిరోజాలంకారాల గురించి వ్రాస్తే చాలా బాగుండును. వ్యాసము వ్రాసినప్పుడు పంపార స్త్రీలకు అవకాశము ఉండే క్రొత్త విధంగా శిరోజాలంకారములు గురించి వ్రాస్తే చాలా బాగుంటుంది.

శ్రీమతి సత్యనారాయణ (మల్యాడ)

అందాలకు చిట్కాలు

వైరాణిగారి 'అందాలకు చిట్కాలు' వ్యాసాలు బాగానే ఉన్నాయి. (రచయిత్రి అన్నట్లు) ఇజా దుకి దొరికే వస్తువులు ఏ విధంగా ఉపయోగిస్తే మంచి ఫలితాలు యిస్తాయో మాత్రం సూచించారు. అలా గాకుండా కొన్ని ప్రకృతి—సిద్ధమైన ప్రక్రియలు ఉన్నాయి. సంపాదకులు అంగీకరిస్తే అటువంటి చిట్కాలు తెలియబడ్తానని అనుకుంటున్నాను.

సి.హెచ్. కామేశ్వరి (రామచంద్రపురం)

* * *

నేను స్వయముగా చేసినవి కొన్ని రాస్తున్నాను:

ముఖంమీద మచ్చలు, చర్మం పగులుట మొటిమలు మొదలగు వాటికి కొబ్బరిమానె, నువ్వులమానె, ఆముదం మొదలగునవి ఏది అయినను ముఖానికి మర్దన చేస్తే మంచిది.

ముందు సున్నిపిండిని పెట్టి, సబ్బున్ని, మొదను వెచ్చటి నీళ్లతో తోమి కడుగుకొనవలెను. శుభ్రముగా తుడుచుకొన్న తరువాత మానె నెమ్మదిగా ముఖమునకు రాసుకోవలెను. మానె ఇగిరిపోయాక మెత్తని గుడ్డతో జిడ్డు పోయేట్లు తుడుచుకొని ఆ పైన గోరువెచ్చని నీళ్లతో కడుక్కొని పౌడరు రాసుకొంటే, ముఖం తళతళ లాడుతూ ఉంటుంది. ఇవి అన్నీ ఎవరికివాళ్ళు ఇంట్లో చేసుకోవచ్చు. అద్దంముందు కూచుని మానెను నెమ్మదిగా మర్దన చేసుకొంటే (దివము నేను చెప్పిన పద్ధతి) ముఖము జీవంతో కళకళ లాడుతూంటుంది. ముఖం మీద మచ్చలు మొదలగునవి అన్నియు పోవును.

శ్రీమతి ఆర్. వరలక్ష్మి (మద్రాసు)

* * *

వైరాణిగారు వ్రాసే "అందానికి చిట్కాలు" అనే పేర్లైతే బాగుగానే ఉన్నది గాని అందులో చిట్కాలు అయితే ఏమీ బాగులేవు. మంచివి అందరికీ ఉపయోగములో ఉండేవి ప్రచురిస్తే, సంతోషముగా ఉండేది. ఈమధ్యన 'వనితా వాణి' లో ప్రచురించే శీర్షికలు ఏమంత గొప్పగా లేవు.

కె. సత్యవాణి (మేడపాడు)

* * *

ఇప్పుడు మొహాము, చేతులు, పాదములు రంగు వృద్ధిచెంది, అవి మెరవటానికి కొన్ని చిట్కాలు చెప్తాను.

చర్మానికి మెరుపు తెచ్చి, రంగు వృద్ధిచేసే గుణము నిమ్మకాయకు బాగా ఉన్నది. ఇందుకు ఒక చిన్న ఉదాహరణ చెప్తాను: ఒక ప్రఖ్యాత హాలీవుడ్ తారను, ఒక నిర్మాత తన చిత్రంలో బుక్ చేసుకున్నాడు. ఆ తరువాత ఒక నెల రోజులకు యిహ రేపట్నుంచి షూటింగు మొదలవుతుం దనగా ఆ నిర్మాత, ఆ తారను కలుసుకున్నాడు. అప్పుడా తార చర్మం—అందం బుక్ చేసుకున్నప్పటి కంటే, కొద్దిగా తగ్గింది. రేపు షూటింగు సమయానికి ఆమె అందం తను, ఆ బుక్ చేసుకున్న రోజు ఉన్న మాదిరి ఉండకపోతే, పెద్ద మొత్తానికి దావా వేస్తానన్నాడు. ఆ తార విచారంలో ఏదో పుస్తకం చదువుతూండగా, ఒక విషయం కంటబడింది. వెంటనే ఆమె, తన బేతింగ్—టబ్ నిండా నిమ్మరసం నింపించి, ఆ రాత్రంతా ఆ టబ్‌లో కూర్చుంది. మరునటి రోజు ఉదయం షూటింగుకు వెళ్లేటప్పటికి నిర్మాత, ఆమెకు తను బుక్ చేసుకున్నప్పుడున్న అందం రావటం చూసి ఆశ్చర్యపోయాడట.

1. స్నానం చేసేముందు, ఒక నిమ్మకాయ రసం పిండి, కొంచెము దూదిని ఆ రసంలో ముంచి, మొహానికి, చేతులకు, పాదములకి రాయాలి. ఒక ఐదు నిమిషాలు గాలి తగలనిస్తే ఆరిపోతుంది. అప్పుడు స్నానము చేయాలి. ఈవిధంగా రెండు వారాలు చేస్తే, శరీరం— రంగు వృద్ధిచెంది, మెరుస్తుంది.

2. అలా రసం వంటికి రాసుకుంటే మంట అనుకునేవారు, స్నానము చేసేముందు, ఒక నిమ్మబద్ద రసము మొత్తము నీళ్లలో పిండి, ఆ నీటితో స్నానము చేస్తే మంచి ఫలితాన్నిస్తుంది.

3. స్నానము చేయుటానికి ఒక అరగంట ముందు, కొద్దిగా పాలు తీసుకుని, దూదిని పాలలో ముంచి, మొహానికి చేతులకి బాగా రాయాలి. ఆ తరువాత కొద్ది సేపుండి, గరుకుగా ఉండే పదార్థముతో (శీకాయ మొ.) రుద్దుకొని స్నానము చేయాలి. ఈవిధంగా చేయుటను మొదలుపెట్టిన వారానికి, మొహముమీద జిడ్డు పట్టడం మొదలయినవి పోయి చర్మానికి మంచి మెరుపు, కాంతి వస్తుంది.

4. ప్రతిరోజు రాత్రి నాలుగు ఎండు ఖర్జూర కాయలను ముక్కలు చేసి ఒక గ్లాసులో వేసి, నిండా నీళ్లు పోయాలి. మరునాటిరోజు ఉదయం లేచి, ఆ రసాన్ని త్రాగాలి. ఈవిధంగా విడువకుండా చేస్తే, మొహంమీద మొటిమలు, మచ్చలు పోవటమే కాకుండా, శరీరానికి ఒక రకమైన కాంతి, మెరుపు వస్తుంది.

5. నిమ్మరసం వలన ఇంకా కొన్ని మంచి ఫలితాలున్నవి: తలకు స్నానం చేసేముందు కొద్ది నిమ్మరసం వెంట్రుకలకు పట్టిస్తే, తల—వెంట్రుకలు నల్లగా నిగనిగ లాడుతుంటాయి. రసమంతా

వంటలు

పొటకాయ 'కూట్'

పొట్లకాయ	సుమారు 6 అంగుళాలు
పెసలు	పావు అరాకు
మినుము	1 చంచా
కొబ్బరికోరు	8 చంచాలు
మంచినూనె	2 చంచాలు
ఆవాలు	½ చంచా
కారం	1-1½ చంచా
ఇంగువ	చిటికెడు
కరివేపాకు	కావలసినన్ని
ఉప్పు	¾ చంచా

పెసలు కడిగి సుమారు మూడు ఉంతుల కప్పు నీటిలో కొద్దిగా ఉడకబెట్టిన తర్వాత, తరిగిన పొట్లకాయ, నన్నా, ఇంగువ వేసి పూర్తిగా ఉడికించాలి. బాగా కలిపి, కొబ్బరికోరు కరివేపాకు వేసి నిప్పుమీదనుంచి దించివెయ్యాలి. ఆవాలు, మినుము చేర్చాలి.

ఈ వంట పొట్లకాయతోనే కాక బెండకాయ, వంకాయ, కాబేజి మొదలగున కూరగాయలతోనూ చెయ్యవచ్చు.

కాల్గేట్ వాడి నోటినించి దుర్వాసన రాకుండా చేసుకోండి రోజంతా దంతక్షయం రాకుండా కూడా కాపాడుకోండి!

ఎందుకంటే : ఒక్క సారి తోముకొంటేనే కాల్గేట్ డెంటల్ క్రీమ్ నోటిలో దుర్వాసన మరియు దంతక్షయమునకు కారణమైన సూక్ష్మ క్రిములను 85% వరకు తొలగించును.

కాల్గేట్ 10 మందిలో 7 గురికి నోటి దుర్గంధమును వెంటనే ఆపుతుందని మరియు తినడము అవగానే కాల్గేట్ పద్ధతిలో పళ్ళు తోముకొనుట ద్వారా ఎక్కువ మందికి ఎక్కువ దంతక్షయము అరికట్టబడినదంటే శాస్త్రచరిత్రలో పూర్వము ఎప్పుడూ తెలియదే. ఇదంతటా శాస్త్ర పరిశోధనల ఫలితముగా నిరూపించబడినది!

ఒకసారి నోటిలో పళ్ళు తోముకొని పుక్కిలించుట చాలదు. తినడము అయిన వెంటనే క్రమంతప్పకుండా కాల్గేట్‌తో పళ్ళు తోముకోండి. దాని దట్టమైన నురుగు పళ్ళ మధ్య కనబడకుండా ఉండే సందులోనికి వెళ్ళి నోటి దుర్వాసనకు మరియు దంతక్షయమునకు కారణమైన కుళ్ళి పోతున్న ఆహారపు కణములను తీసివేస్తుంది!

పిల్లలు కాల్గేట్‌తో పళ్ళు తోము కొనుటకు ఇష్టపడతారు. ఎందుకంటే చాల రుచి ఉండే దాని పిప్పరమెంటు వంటి రుచి అంటే వారికి ప్రీతి!





కాల్గేట్‌తో క్రమం తప్పకుండా పళ్ళు తోముకొంటే
- ✔ నోటి దుర్వాసనను పోగొట్టును
- ✔ దంతక్షయమును నిరోధించును
- ✔ పళ్ళను మెరుస్తూ ఉండేలా ఉంచును

మీకు పౌడరు కావాలంటే, మీ నాణ్యమున్నదని మీకు కాల్గేట్ టూత్ పౌడరు ద్వారా పొందగలరు ...ఒక డబ్బా కొంటే వస్తుంది!

నోరు ఎక్కువ శుభ్రముగా, తాజాగా ఉండుటకు మరియు పళ్ళు ఎక్కువ తెల్లగా ఉండుటకు ప్రపంచములో ఏ ఇతర పళ్ళు తోముకొనే క్రీమ్ కన్న కాల్గేట్‌నే ఎక్కువ మంది వాడుతున్నారు

పింగిసేసిన విమ్మ తొక్కతో వళ్లని ప్రతిరోజూ రుద్దుతుంటే దంతాలు తెల్లగా మెరు స్తాంటవి.

టి. వరంధామ్ (బెంగుళూరు)

ఏమనుకుంటారు?

మన నిత్య జీవితంలో ఇటువంటివారు చాలా మంది కనిపిస్తుంటారు. ఈ శీర్షిక చదివిన తరు వాత, నా అనుభవం ఒకటి వ్రాయాలనిపిస్తున్నది— ఈమధ్యనే మా ఊరు వెళ్లినప్పుడు ఒక స్నేహి తుడు, ఒక రిస్టువాచీ రిపేరు చేయించి తీసుకొని రమ్మన్నాడు. వచ్చాక డబ్బు యిస్తానన్నాడు. రిపేరు చేయించి తెచ్చిన రెండు మూడు రోజుల తరు వాత, సొమ్ము అవసరముండి అడిగితే, రేపు యిస్తా నన్నాడు. ఆ రేపు రేపే. ఆ తరువాత అతను ఇవ్వ లేదు; నేను అడగలేదు. కనబడినపుడు తప్పించు కొని, వెళ్లిపోతాడు. అవతలివారు ఏమనుకుంటారో అని మనం వారి పని చేస్తాము గాని, డబ్బు ఇవ్వకపోతే, మనం ఏమనుకుంటామో అని వా రను కోరు.

ప్రసాద్ (భువనేశ్వరం)

* * *

ఈ వ్యాసం చదివాక, రచయిత్రి సంఘం కోసం, లోకం కోసం లెక్కచెయ్యని మగువలా తోస్తుంది. ఎవరేమనుకుంటే మనకేం అనే దృష్టితో సాగి పోవడానికి స్త్రీకి ఏం హక్కుంది.? అసలు జీవితంలో ఎంతవరకు ఆ సిద్ధాంతము కొనసాగు తుంది? లోకానికి వెరువనిది స్త్రీకి విలువలేదు. ఏ ఉద్దేశ్యంతో ఈ వ్యాస రచనకు ఉద్యుక్తురా లయ్యారో నాకు చాల ఆశ్చర్యం కలిగింది.

యాళ్ల సరోజినీదేవి (విశాఖపట్నం)

రాజధానిలో రాకపోకల సౌకర్యాలు

ఇక్కడి బస్సుల్లో మరీ అధ్వాన్నం, వై. ఎం. సి. ఏ. నుండి "రాణిగంజ్" పోయే 7 బి. బస్సు. ఈ బస్సులు వస్తే, ఒకటి తరువాత ఒకటి, రెండు, మూడు ఒక్కసారే వస్తాయ్. లేకపోతే అరగంట, ముప్పావుగంటక్కూడా రావు. ఒక బస్సు నిలబడి ఉంటే, రెండవ బస్సు ఆగకుండానే—వెళ్లిపోతుంది. ఈ ఆగిన బస్సులో ఎక్కుదామంటే మగవాళ్లే తోసుకుంటూ ఎక్కేస్తారు.. నిండిపోతుందని కండక్టరు ఎక్కేవాళ్లనైనా చూడకుండా బెల్లు కొట్టేస్తాడు. మగవాళ్లు కాబట్టి ఎక్కుతారు. అదే పిల్లలూ, ముసలివాళ్లు, ఆడవాళ్లు, దేవుడా అంటూ ఇంకో బస్సుకోసం చూడవలసిందే. అదైనా దొరుకుతుందని నమ్మకం ఉండదు. స్కూళ్లకు, ఆఫీసులకు పోవాలంటే కనీసం ఒకగంట ముందైనా వెళ్లి, బస్సు—స్టాపు దగ్గర నిలబడాలి.

ఒకసారి నేను మా పాపను తీసుకుని డాక్టరు దగ్గరకు "రాణిగంజ్" బయలుదేరాను. గంట నిల బడినా, ఒక బస్సు కూడ బస్సుల్లో ఆగకుండా పోయింది. రెండవదాంట్లో సీటు దొరకలేదు. మూడవది వచ్చాక, అందులో వెళ్లేసరికి డాక్టరు కాస్తా వెళ్లిపోయాడు. ఇంకొకసారి ఏదో సిని మాకు బయలుదేరితే, గంట నిలబడ్డా, బస్సు దొరక్క తిరిగి వచ్చాము. ఇలా ఉంది ఇక్కడ బస్సుల పరిస్థితి. ఉండడానికి చాల బస్సులు కనబడుతాయి. కాని వాటిని నడిపే కండక్టర్లలోనే ఉన్నదంతా.

రాధాదేవి (హైదరాబాదు)

పిల్లల ఎదుట

పిల్లల ఎదురుగా పోట్లాడుకోవడం, భర్త భార్యను పరిహాసాలాడటం చేస్తే పిల్లలకి ఏమి తెలుస్తుంది. తల్లి ఇరుగు—పొరుగు వాళ్లతో మాట్లాడుతున్న సమయంలో 'మా అమ్మా, నాన్నా చాలా బాగా దెబ్బలాడుకొన్నారని, మా నాన్న అమ్మను కొట్టినంత పని చేశా'డని, చెబుతూవుంటే ఇది విని, తల్లి 'ఊరుకోరా వెధవా! పెద్ద ఖబుర్లు, నీవూను!' అని రెండు అంటించుతుంది. వాళ్ల ఎదురుగా పోట్లాడుకోవడం ఎందుకు, అందరితో చెబుతున్నారని కసరడం ఎందుకు!

కిళాంబి విజయలక్ష్మి (ఏలూరు)

పిల్లల శిక్షణ

పిల్లల భవిష్యత్తు తల్లుల శిక్షణమీదే ఆధార పడి యుంటుందని ప్రతి స్త్రీ కూడా గమనిం చాలి. వారిని భవిష్యత్తు జీవితంలో ఉపకరించే స్థితిలోనికి తీసుకురావాలంటే తల్లుల శిక్షణే చాల అవసరము. చాలమంది స్త్రీలు అభిమాన, అతి గారాబాలతో పిల్లలను చివరకు అప్రయోజకులుగా తయారుచేయడం మనం చూస్తున్న ప్రత్యక్ష సంఘటనలే.

అందుచేత బిడ్డల శిక్షణలో ప్రథమ అధ్యాయం తల్లుల శిక్షణ. ఎంత క్రమశిక్షణ అలవరిస్తే అంత మంచిది వారి భవిష్యత్తు జీవితంలో. కేవలం చదువుతోనే వచ్చేది కాదు క్రమశిక్షణ.

ముందుగా మంచి వాతావరణం, మంచివారి సహ వాసం (సజ్జన సహవాసం) ఉండాలి. వినోద కల్పిక వస్తువులు యిచ్చి క్రీడా వినోదాలు చూపించాలి. వట్టి చదువులతోనే హింసింపక వివిధ విద్యలతో వారిని, పైకి ఉపయోగపడాలనే ఉద్దేశంలో తగు జాగ్రత్తతో చూస్తుండాలి. కాలానుగుణంగ విశ్రాంతి యిచ్చి, ఆరోగ్య విషయమై జాగ్రత్త వహించాలి.

ముఖ్యంగా చదువుకున్న స్త్రీలు ఎక్కువగా గమనించి, బిడ్డల శిక్షణలో బహు జాగ్రత్త వహించి, చదువులేని స్త్రీలకు బోధపరచి పిల్లల భవిష్య త్తుకు మంచి మార్గం చూపాలి.

కుమారి పేరుల లక్ష్మీబాయి (విశాఖపట్నం)

అందాలకు చిట్కాలు

నేటి సౌందర్య సాధనలు కృత్రిమ మయినవని కొందరు రాస్తున్నారు. స్నో, పవ్‌డర్ మొదలయినవి కృత్రిమ అలం కరణలని వారి అభిప్రాయం గావును! కాటుక రంగు కాక ఏమిటి? పసుపు, పారాణి, గోరింటాకు రంగులు కూడా రంగు లేగా! మును పటి కాలంలో మొహాలకి ఏవేవో లేపనాలు (ఆయింట్ మెంట్‌లు) ఉండేవని చరిత్ర - పుస్తకాలలో చదువు తాము. రామాయణంలో స్త్రీలు ఎత్తుమడమల జోళ్లు (హైహీల్ డ్ వి) వేసుకొనేవారని వినికిడి! సాధారణంగా రెండు జడలు వేసుకునే వారు - ఒకే జడ వేసుకుంటే అశుభసూచకంగా భావించేవారు. మగవారు పొట్ట మీద కేశాలు ఉంటే బొమ్మల ఆకారంలో కత్తిరించేవారుట! పచ్చ బొడిపించుకోవటం ఏ విధంగా చూసినా సహజమయిన అలంకరణ కాదు.

ఏది అందంగా ఉంటుంది, ఏది అందంగా ఉండదు అనేది దేశ కాల పరిస్థితులమీద ఆధార పడి ఉంటుంది. అంతకన్నా నేను చెప్పగలిగిన దేమీ లేదు!

—వై రా జే. ☆



వర్షం కురిసిన రాత్రి

శ్రీకంఠమూర్తి

"సుశీ! పదకొండు కావొస్తోంది ఇహ పడుకో! రేపు చదువుకుందువుగాని."

మాధవరావు మాటల్లో విసుగుదల తొంగి చూసింది. భర్త—మాటలు వినిపించినా, సమాధానం చెప్పదల్చుకోలేదు సుశీల. పుస్తకం చేత బట్టుకుని చదువుకుంటున్నట్టు నటిస్తున్న ఆమె చూపులు పుస్తకంమీదినుంచి కిటికీమీదకు మరలాయి. బయట చిక్కని చీకటి. దానికి తోడు హోరున వర్షం కురుస్తోంది.

ఆమె కనుబొమలు ముడిపడ్డాయి. బయటి ఉరుములతోబాటు ఆమె నోటినుంచి వెలువడిన మాటలు గదిలో మార్మోగాయి.

"నాకింకా నిద్ర రావడంలేదు. నాకు నిద్ర వచ్చినప్పుడు పడుకుంటాను. నా బెంగ మీ కక్కర్లేదు. హాయిగా నిద్రపోండి."

ఒక విధమైన కాఠిన్యం ధ్వనించింది ఆమె మాటల్లో.

మాధవరావు అది గమనించాడో లేదో గాని, ఆమెవైపు ఒక్క చూపు విసిరి, అటు తిరిగి పడుకున్నాడు.

తల అటు తిప్పి భర్తకేసి చూసింది సుశీల. ఆ చూపులో తిరస్కారభావం నిండివుంది. ఒక్కసారి తల గట్టిగా విదిలించి మళ్లీ బయటికి చూసింది. బయట ఇంకా వర్షం కురుస్తూనే ఉంది. ఆరోజు సాయంకాలం మొదలైన వర్షం రాత్రయినా తగ్గలేదు.

ఆమె ఆలోచించసాగింది: "ఈ ఇంట్లో నుంచి పారిపోవాలి. దూరం .... చాలా దూరం పారిపోవాలి. ఈ వర్షంలో తడుస్తూ మెరుపుల కాంతిలో త్రోవ వెతుక్కుంటూ అలా అలా వెళ్లిపోవాలి. మధ్యలో పిడుగుపడి తను చనిపోయినా ఫరవాలేదు."

"ఛ! ఇవాళ ఇంత పిచ్చిగా ఆలోచిస్తున్నానెందుకు చెప్మా!" అనుకుని టేబులుమీదున్న వారపత్రికను తిరగేయసాగింది. అలా పేజీలు తిరగేస్తుంటే, అనుకోకుండా తను వెనుక కన్న కలతాలూకు చిత్రం కళ్లెదుట మెదిలినట్లయింది.

—తను హైస్కూలు చదువు పూర్తిచేసి, కాకినాడ వెళ్లి కాలేజీలో చేరింది. తన ఆరాధ్య దైవమైన శ్రీహరి క్లాసులో టేబిలు నానుకుని ఏదో ఇంగ్లీషు పద్యానికి అర్థం చెబుతున్నాడు. అతని అందమైన విగ్రహంకేసి తదేకంగా చూస్తోంది తను. అతని గంభీర కంఠస్వరంనుండి వెలువడుతున్న మాటలు వింటుంటే ఎంత విన్నా తనివితీరడంలేదు.

అతను కూడా యధాలాపంగా చూపులు సారిస్తున్నాడు తనవైపుకి అప్పుడప్పుడు. అతని చూపులు తనమీద పడినప్పుడల్లా సమాధానంగా చిరునవ్వులు చిలుకరిస్తోంది తను.

ఆ సన్నివేశంతోబాటు మరెన్నో చిత్రాలు కళ్ళముందు మెదిలి మాయామయ్యాయి. ఇంతలో మాధవరావు పెద్ద గుర్రుపెడుతున్న చప్పుడు వినబడి, ప్రస్తుత స్థితిలోకి వచ్చింది సుశీల. భర్తవేపు ఒక చూపు విసిరి, గాఢంగా నిట్టూర్చి, "నా తన జీవితం ఈయనకి అంకితమయిపోయిన [illegible] మాత్రం ఏం లాభం? తన కక్కడినుంచి విముక్తి లేనప్పుడు వాటిని తల్చుకుని చేసేదేముంది?

మళ్లీ వారపత్రిక చేతిలోకి తీసుకుంది సుశీల. పేజీలు తిరగేస్తుంటే ఒకచోట ఒక కార్టూను ఆమె కంటబడింది. పార్కులో ఒక బెంచీ, దాని మీద ఈ చివర ఒకమ్మాయి, ఆ చివర ఒక అబ్బాయి కూర్చున్నారు. ఆ అమ్మాయి తన వళ్లో చక్కని కుక్కపిల్ల నెత్తుకుని, దాన్ని ముద్దు పెట్టుకుంటోంది. నోరు తెరచుకుని ఆ దృశ్యం చూస్తున్నాడు అబ్బాయి.


సుశీలకు దాన్ని చూసి నవ్వాగలేదు. అనాలోచితంగా తన భర్తకేసి చూసింది. అదే తిరస్కార భావంతో నిండిన చూపు. ఉన్నట్టుండి ఆమె కో సంఘటన గుర్తుకొచ్చింది.

ఆరోజు శ్రీహరి తన అధరాలను గట్టిగా ముద్దుపెట్టుకుని "ఈరోజే, ఈ క్షణంలోనే నా ప్రాణం పోతే ఎంత బాగుంటుంది?" అన్నాడు.

కాని అత నిప్పుడు తనని అంత గాఢంగా ప్రేమించలేదనిపిస్తోంది. అతను నిజంగా తనను ప్రేమించలేదు. ఏదో సెలవులకు సొంతవూరు వచ్చినప్పుడు మాత్రం తనతో తియ్యగా కబుర్లు చెప్పేవాడు. ఎన్నడూ హృదయంవిప్పి తనతో మాట్లాడలేదు. అత నలా వున్నా, అతనిలో అదేం ఆకర్షణ ఉందో గాని, అతనికి పూర్తిగా వశురాలయిపోయింది తను. అతన్ని పూర్తిగా నమ్మింది. ఎన్నడూ తనను మోసగించడని విశ్వసించింది, కాని..

బాగా ఆలోచించి చూస్తే అతని తప్పేమీ లేదు, **అసలు తనే అతన్ని వలలో వేసుకోడానికి ప్రయ**

40—వ పేజీ చూడండి



జ్ఞాన చూర్ణం

"మానబ్రాహ్మణ ఋషిః ప్రాత రుత్థాయశయ్యాం ఉపవిశ్యకనకరత్న కాంశయుక్త సర్వ్య కరండ మాదాయ రజత కరండ సుధా మాదాయ కాంస మయ కరండ చూర్ణ మాదాయ సుధేన సంయోజ్య; సమ్యక్ మర్ద యిత్వా; మర్దనం కృత్వా; అనంతరం చూర్ణేన సంయోజ్య; కరతలాంగు ష్ఠాభ్యాంతర్జనీభ్యాం సంయుక్ మర్ద యిత్వా; మర్దనం కృత్వా ఏక రాశిం నిధాయ; అతిధిభ్యః; అభ్యా గతేభ్యః, సంకోచ ప్రకృతిభ్యః, యథేచ్ఛం దత్వా; అనంతరం ఏక రాశిం కుర్వా, స్వయమపి, ఆబ్రహ్మ బ్రహ్మాకపాలపర్యంతం పూరయిత్వా, పునః పూరయిత్వా జ్ఞానీ భవతి, జ్ఞానీ భవతి, శాంతిరస్తు; వాంతిరస్తు; భ్రాంతిరస్తు; నేత్ర రోగా వాప్తిరస్తు; శిరరోగా వాప్తి రస్తు; శాశ్వతబ్రహ్మ సుఖావాప్తి రస్తు; శ్రీనాసికార్పణమస్తు. హరిఃఓం ఆనందమయ బ్రహ్మాణాం భవతు."

సాధు శంకరనారాయణశాస్త్రి (వగరగెరే)

* * *

"మనలో మనమాట"

రాస్తున్న దానికి శీర్షికగా "మనలో మన మాట" అని ఉంచాను. శీర్షికలో ఏడు—అక్షరాలున్నాయి. ఇంతవరకు రాసినది, ఇకముందు రాయబోయేది కూడ తెలుగు—లిపిలోనే ఉంటుంది. ప్రపంచం లోని కొన్ని వందల భాషలలో తెలుగు భాష ఒకటి ఆంధ్ర సచిత్ర వారపత్రిక ప్రతివారం తెలుగు లోనే ముద్రించబడుతోంది.

* * *

"హమేషా—తమాషా' శీర్షిక కోసం ఇది రాస్తున్నాను. అచ్చు—పడటంవల్ల మీరు చదువుతున్నారు.

* *

'హమేషా—తమాషా' ప్రతి వారం ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురింపబడుతున్నది.

ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ఇంకా చాలా శీర్షిక లున్నాయి. ఉత్తరాలు, విషయానుక్రమణిక, మనలో మన మాట, వనితాలోకం, హమేషా—తమాషా, చదువులావు, బి. వి. సత్యమూర్తి ముఖ్యాతి ముఖ్య శీర్షికలు.

* * *

ప్రతివారం ఆంధ్ర సచిత్ర వారపత్రిక 56 పేజీలతో వెలువడుతోంది. పేజీకి మూడు కాలమ్స్ ఉంటాయి. కాలమ్‌కి షుమారు 50 పంక్తులు ఉంటాయి. పంక్తికి షుమారు 10 అక్షరా లుంటాయి.

* * *

ఈ పత్రిక వారాని కొక్కసారి మాత్రమే వెలు వడుతుంది. 'రేపర్' ఉంటుంది. ముఖచిత్రం త్రివర్ణ చిత్రం. ముఖ చిత్రమ్ముపై శుక్రవారం తేదీ ఉంటుంది. వెల: 25 నయాపైసలు.

* * *

ఈ పత్రికకు సంపాదకులు కూడా ఉన్నారు. వారి పేర్లు పత్రికలో వేరొకచోట ముద్రించబడ్డాయి.

* * *

ఈ పత్రికలో కొన్ని ప్రకటనలు, కొన్ని కథలు, కొన్ని బొమ్మలు కూడా ఉన్నాయి. ప్రకటనలను ప్రకటన—కర్తలు, కథలను రచయితలు రాశారు. బొమ్మలను చిత్రకారులు వేశారు.

* * *

'మనలో మన మాట' మీకు విషయానుక్రమ ణికలో కనిపించదు.

ఇదంతా రాసింది నేను. ప్రచురించినది సంపాదక మహాశయులు. చదివినది మీరు.

* * *

అయిపోయినది కనుక ఇక చదవకండి.

* * *


చోడవరపు కామేశ్వరరావు,
c/o శ్రీ యం. ఎం. వి. ఆర్. సుబ్బారావు.
హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్, ఇండియా, ఆసియా, ప్రపంచం, విశ్వం.


* * *

'ఒక పాఠకుడు క్రితం వారం పత్రికలో ప్రచురింపబడ్డ కథలో 'కృతజ్ఞుడు' అని పడడానికి బదులు 'కృతఘ్నుడు' అని, 'నీరవ నిశ్శబ్దం' అన్న పదం 'నీరస నిశ్శబ్దం' అనీ-యిలా యింకా ఎన్నో తప్పులు ప్రచురింపబడ్డవనీ వ్రాశారు.

'ఇకనుంచీ అచ్చు తప్పులు పడ కుండ, జాగ్రత్త తీసుకుంటాము.

—సంపాదకుడు.'





శ్రీదేవి

రంగధామి

జరిగినకథ

[illegible]

[illegible]

[illegible]

(తరువాయి భాగం)

[illegible]

[illegible] చాలాసేపవడంవల్ల శ్రీదేవి, తన ఇంటికి వెళ్ళిపోయింది.

ఆనాటి సాయంకాలం శ్రీదేవి, తను పెరట్లో పూచిన మల్లెపూలు, రామిచేత శారద—ఇంటికి పంపింది. పనిమనిషి రామి, శారదకు ఆ పూలు ఇచ్చివచ్చి, శ్రీదేవితో శారద గురించి చాలా విషయాలు చెప్పింది. "ఆ అమ్మ చాలా మంచి మనిషమ్మా. చక్కని ముక్కలాగుంటుంది. కాని ఏటి లాభం? ఆ బాబుగారు రోజూ ఆమెని కొట్టారు" అంది.

శ్రీదేవి తెల్లబోయింది: "ఏమిటి! ఆమె భర్త ఆమెను కొట్టారా? ఎందుకూ?" అంది.

రామి, రహస్యంగా అన్నట్టు, "అనుమానమమ్మా! అనుమానం. ఆయనకి ఏభై ఏళ్ళు దాటాయి. ఆయమ్మ పడుచుది. ఆయమ్మని చూస్తే, ఆ బాబుకి కిట్టదు" అంది. శ్రీదేవికి చాలా బాధ కలిగింది. అప్పు డామెకు శారద బాధంతా అర్థమైంది. సుందరమ్మ మాటలూ, ఆనాడు జరిగిన చర్చా, శారద మాటలూ—అన్నీ ఆమెకు వరుసగా జ్ఞాపకమొచ్చాయి. సుందరమ్మ, శారదను ఓర్పుపట్టమంటుంది. శారద, బాధ భరించలేకపోతోంది. అటువంటప్పుడు ఇంకా ఓర్పు పట్టమనడం ఎంత అన్యాయం! కాని, శ్రీదేవి మనోవీధిలో సుందరమ్మ కన్పించి, 'అయితే ఏం చెయ్యమంటావో చెప్పు' అన్నట్టయింది. నిజమే! ఎవరేం చెయ్యగలరు? ఆవేశంకొద్దీ ఏదో అంటాం కాని, నిజ మాలోచిస్తే ఎవరు మాత్రం—సానుభూతి చూపడం తప్ప—చేసే దేముంది?

శ్రీదేవికి శారదమీద ఒక ప్రత్యేకమైన అభిమానం ఏర్పడింది. శారదను తల్చుకున్న కొద్దీ, ఆమెలోని మంచితనం శ్రీదేవికి వ్యక్తమవుతూండేది. శారదకు అందం ఉంది. పాట బాగా పాడుతుంది. ఎటువంటివారితోనైన సర్దుకుపోగల మనస్తత్వం ఉంది. ఈ తెలివితేటలూ, మంచితనం, కళాకౌశలం—అన్నీ వృధా కావాలిసిందేనా? నిరంతరం అనుమానించి, బాధించే భర్తసన్నిధి ఏం కానిస్తాయి?

శ్రీదేవికి సుందరమ్మను చూసినా అలాగే బాధ కలిగేది. సౌందర్యం, అద్భుతమైన తెలివితేటలూ ఆమెకిచ్చిన భగవంతుడు, ఆమెను విధవగా ఎందుకు చెయ్యాలి? స్త్రీ జీవితం ఇంతేనా? వారి జీవితాల్లోని బాధని మర్చిపోవడం కోసం, వారిద్దరూ ఆధ్యాత్మిక తత్వాన్నీ, భగవద్భక్తినీ అలవర్చుకొన్నారు. తమ నిస్సహాయతను ఔన్నత్యంగా చిత్రించే, సనాతన ధర్మాల్ని వారు నమ్ముతూ తమను తాము మోసపుచ్చుకుంటున్నారా? శ్రీదేవికి భగవంతుడిమీద పెద్ద భక్తేమీ లేదు. ఈ ఇరవయ్యవ శతాబ్దంలో, విజ్ఞానాభివృద్ధితో మనం కూడా సమంగా అభివృద్ధి చెందడానికి ప్రయత్నించాలని ఆమె— అభిప్రాయం. ఆమె సరస్వతీబాయ్ నాదర్శంగా పెట్టుకుంది. అయినా శారదా, సుందరమ్మల నమ్మకాల్ని ఆమె నిరసించలేదు. తన అభిప్రాయాల్ని వారివద్ద వ్యక్తం చేస్తుండేది. వారికీ కూడా శ్రీదేవి అంటే చాలా అభిమానం. శ్రీదేవియొక్క నిర్మల—హృదయాన్ని వా రెంతగానో ప్రేమించారు. ఆమె ఏ అభిప్రాయం వెలిబుచ్చినా, వారు దానిని జాగ్రత్తగా ఆలోచించి చర్చిస్తుండేవారు. ఈ ముగ్గురూ వారి వారి జీవితాల ప్రసక్తి వారి

మరల రానన్నాది

టి. రామకోటీశ్వరరావు

మరల రానన్నాది నా మధుర భావం
మురిపించి కరిగించి లీనమైపోతూ
మరపించి ఊగించి కరిగించి వేస్తూ
స్మృతిపథమ్మున చిట్టినడకలను వేస్తూ.
గుండెల్ని తాకింది కోరనప్పటికీ
మండించి వేసింది మనసునంతటినీ
నా వాలకం చూచి ఫక్కునా నవ్వింది
నవ్వి నవ్వి తాను నవ్వుపాలైంది.
!మరల రానన్నాది!

కారణం లేకుండ కలహమాడింది
దోషమే చూపక దూషించి నిల్చింది
కోపించి కొట్లాడి కొంచెమై పోయింది
కొంచెమై దుఃఖించి కుంచించుకుంది.
!మరల రానన్నాది!

ఏమిటిది? పిచ్చెక్క ఇట్టులంటావేం
నా మనసు దోస్తేను నీ కేమి లాభం?
పుష్పించి పిందెయై రాలిపోయే కంటె
మనసులో మొలకయై మనుగడను సాగిస్తు.
!మరల రానన్నాది!

మాటలతో తెచ్చేవారు కాదు. వారి ముగ్గురి జీవితాలలోనూ కొంత కొంత విషాదం మిళితమైయుంది. దానిని గురించి వారు తల్చుకొనడ మెందుకూ అన్నట్టుండేవారు.

కొందరు వ్యక్తులకు, ఎదుటివారి మనస్సుకు ఎక్కడ నొప్పి కలుగుతుందో అని భయపడుతూ, వారి వ్యక్తిగత జీవితాలకు ఏమాత్రం సంబంధించని మాటలు మాట్లాడాలని తాపత్రయపడే గుణం ఉంటుంది. కాని మరికొందరు వ్యక్తులకు, ఎదుటివారిని ఎలా నొప్పించాలా అని ఆలోచించి, వారి వ్యక్తిగత జీవిత విశేషాల్ని తరగ ప్రశ్నించే గుణం ఉంటుంది. వారి ఉద్దేశ్యము, తద్వారా ఎదుటివారిని బాగా హీనంచేసి తమ గొప్పతనం చాటుకోవాలని. శ్రీదేవియొక్క సరళ స్వభావానికి, మీనాక్షమ్మ ప్రకృతి అలా కన్పించింది. ఎందుకంటే శారద—ఇంట్లో, శ్రీదేవిని చూడగానే, మీనాక్షమ్మ వేసిన మొదటి ప్రశ్న: "నువ్వేనా మీ చుట్టాలబ్బాయి ఎవరితోటో, ఎక్కడికో వెళ్ళిపోయి వివాహం చేసుకున్నావుట?" అని.


శ్రీదేవికి చాలా కోపంవచ్చింది. శారద తనలో చాలా నొచ్చుకుంది. సాధారణంగా మౌనంగా ఉండే సుందరమ్మ, ఈ ప్రశ్న విని, "అలా అడుగుతున్నారేమిటి? పెళ్ళి చేసుకోవడం తప్పా? తనకి నచ్చిన వ్యక్తిని వివాహం చేసుకోడానికి ఆమెకు హక్కు లేదా?" అంది.

"అదని అంత తెగిస్తే ఇకేమైనా ఉందా? ఈ అమ్మాయి ఈ పని చెయ్యడంవల్ల, విశ్వేశ్వరరావుగారి పరువు ప్రతిష్ఠలు గంగలో కలిసిపోలేదూ? వాళ్ళు తలెత్తుకు తిరగగల్గుతున్నారా?" అంది మీనాక్షమ్మ. శ్రీదేవి చిన్నబోయింది. ఆమె ఎదురుగా ఇంత ఘాటైన విమర్శ ఎవరూ ఎప్పుడూ చెయ్యలేదు. శారదకు చాలా బాధతోపాటు విసుగు కూడా వచ్చింది. సుందరమ్మ మాత్రం ఊరుకోలేదు.

"విశ్వేశ్వరరావుగారి పరువు ప్రతిష్ఠలు చక్కగా ఉన్నాయి. మీరేమీ దిగులుపడ నక్కరలేదు. తమ కూతుళ్ళ యిష్టానికి వ్యతిరేకంగా ప్రవర్తించే తలిదండ్రులకు ఆమె ఒక చక్కని గుణపాఠం నేర్పింది. మీరంతా అభ్యుదయం కావాలని నోటితో చెప్పేవారే గాని ఒక్కపని చెయ్యలేరు. ఎదుటి ఒక స్త్రీచేస్తే కూడా చూసి సహించలేరు. ఎందుకు పనికొస్తుంది మీ సంస్కారం?" అంది.

సుందరమ్మ మాటలకు శ్రీదేవి, శారదా కొంత

33—వ పేజీ చూడండి



దైవజ్ఞ పోతూరి శ్రీరామమూర్తి

15-3-1963 శుక్రవారము మొదలు
21-3-1963 గురువారము వరకు

గ్రహస్థితి

కర్కాటకంలో అంగారక రాహువులు; మకరంలో శుక్ర శని కేతువులు; కుంభంలో బుధుడు; మీనంలో సూర్య గురువులు; తులా వృశ్చిక ధనుర్మకరాలలో చంద్రుడు.

ఈ వారము ధరలు

ధాన్యం ధర కొద్దిగా పెరిగే సూచనలున్నవి. నూనెల ధర వారం ఆరంభంలో పెరిగి, వారం రెండవ భాగంలో తగ్గుతుంది. వెండి బంగారు ధరలలో మంది కనుపిస్తుంది. కందుల ధర తగ్గి, పెరగగల అవకాశాలున్నవి. వేరుశనగపప్పు ధర నిలకడగా ఉంటుంది.

మేషం :

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)

మీ వృత్తి ఉద్యోగాలలో మొదట ఆందోళన కలిగించిన వాతావరణం కనుపించి, వారం రెండవ భాగం నుంచి అనుకూల పరిస్థితులు ఏర్పడుతవి. కుటుంబంలో ఖర్చులు, అనారోగ్యాలు మొదలయిన సమస్యలు తలెత్తగల సమయం. ప్రతి పనిలోను ఆరంభంలో ఉన్న ఉత్సాహం చివరి సమయంలో కనుపించకపోవచ్చు. ఎదురుచూస్తున్న వార్తలు సకాలంలో తెలుస్తవి. ఎదుటివారి మాటలలోని అంతరార్థం గ్రహించటం కష్టం. పుణ్యస్థలాలకు ప్రయాణం చేయవలసివస్తుంది. ఆదాయం సామాన్యంగానే ఉంటుంది. విద్యా సంబంధమైన కృషి కుంటుపడకుండా చూచుకొనటం అవసరం. గౌరవస్థానం లభిస్తుంది. వ్యవహార రంగంలో ఆర్థికంగా ఫలితం తక్కువే. కాని, విజయం పొందగలుగుతారు.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా., రోహిణి, మృగశిర 1, 2 పా.)

ఈ సమయంలో కొన్ని పనులు మాత్రమే అనుకూలిస్తవి. అయితే మీ శక్తి సామర్థ్యాలను మించిన కార్యభారంమాత్రం ఉంటుంది. ఆదాయము బాగుంటుంది. పాటివారిలో గౌరవం లభిస్తుంది. వృత్తిలో మీ కార్యక్రమాలను చాలా మెళకువతో సాగించగలుగుతారు. సంతోషవార్తలు తెలుస్తవి. మీ ఆరోగ్యం గురించి ఎప్పటికప్పుడు శ్రద్ధ వహించటం మంచిది. కారణం కనుపించని మానసిక ఆందోళన, బలహీనత, నరములయందు బాధ కనుపించగల సమయం. ముందుగా అనుకున్న ప్రయాణములు నిలుపుకొనవలసి రావచ్చు. విశేషంగా పెట్టుబడి పెట్టి చేయు పనులలో చిన్న చిన్న ప్రతిబంధకాలు వచ్చినా, గమ్యస్థానం చేరుకోగలుగుతారు. నౌకరులతో కలహాలు వస్తవి.

* * *

మిథునం :

(మృగశిర 3, 4 పా., ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

వృత్తికి సంబంధించిన అనేక విషయాలలో గౌరవంతోబాటు సంతృప్తికరమైన ఫలితం కూడా లభిస్తుంది. క్రొత్తవారి పరిచయం లభిస్తుంది. అనుభవంలో ముఖ్య విషయాలు తెలుసుకొనగలుగుతారు. విరోధులు క్రమంగా తొలగిపోతారు. ప్రశాంతంగా ఆలోచించి విస్తారంతో పనులు సాగించటానికి అవకాశం లభిస్తుంది. స్నేహితుల సలహాలను నమ్మి అత్యాశలకు పోవద్దు. శుభకార్యాలు జరుగుతవి. ఇంతకుముందు ఆందోళనను కలిగిస్తున్న వ్యవహార సమస్యలు అనుకూలంగా పరిష్కారానికి వస్తవి. విలువగల వస్తువులు కొంటారు. తలవని తలంపుగా సీమంతో వాగ్వాదాలు రాగల అవకాశాలున్నవి. బంధువులవద్దనుంచి విచారకరమైన వార్తలు తెలుస్తవి. 18, 19 తేదీలలో లాభవార్తలు, వృత్తిలో అనుకూలత.

* * *

కర్కాటకం :

(పునర్వసు 4 పా., పుష్యమి, ఆశ్లేష.)

వృత్తిలో ఏర్పడే చిక్కులు ముందు తీవ్రంగా కనిపించి, క్రమంగా విడిపోతూ ఉంటవి. స్వల్ప కాలంలో జరుగవలసిన పనులు కూడా నిదానం అవుతూ ఉంటవి. ప్రథమంలో దండగ ఖర్చు

లను భరించవలసివస్తుంది. కాని, పోను పోను అనుభవంతో మేలు పొందగలుగుతారు. దేహశ్రమ మాత్రం విశేషంగా తోస్తుంది. ప్రసంగాలలో తొందరపడకుండా ఉండటానికి ప్రయత్నించటం మీ కర్తవ్యం. కోర్టు కచేరీలలో అనుకూల సూచనలు తెలుస్తవి. భాగస్తులతో కలిసి చేయు వ్యాపారములు ప్రోత్సాహకరంగా ఉంటవి. దొంగతనంగా వస్తువులు పోవచ్చు. మాటలతో ఆశ చూపించి మెల్లగా లోతుకు దింపేవారు తటస్థపడతారు. 20, 21 తేదులలో పెద్దవారితో కూడిన పనులు, సంచారం

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

యాంత్రికంగా పనులు జరుపుతూ ఉంటారు. కాని ప్రత్యేకంగా ఆలోచించటానికి అవకాశం ఉండదు. మీ మంచితనంవల్ల ఎదుటివారిని మీ వైపుకు త్రిప్పుకుంటారు. హోదా పెరుగుతుంది. తోటివారివల్ల జరిగే లోపాలను చూసి చూడనట్లు తప్పుకోవలసిన విషయం. మానసికంగా కలిగే అలసటవల్ల నెరవేర్చవలసిన పనులు మూలకొనిపోతూ ఉంటవి. ముఖ్యంగా లెక్కలు, ఉత్తరాలు వ్రాయటంవంటి పనులలో ఇతరుల సలహా, మీ జాగ్రత్త—రెండూ అవసరం అవుతవి. కుటుంబ శుభకార్యాలు నెరవేరుతవి. కాని, శ్రమ పడవలసివస్తుంది. సమయానుకూలంగా పై అధికారుల మాటను ఆమోదించవలసివస్తుంది. 18, 19 తేదులలో బంధు దర్శనం, వృత్తిలో కొత్త ఆలోచనలు.

* * *

కన్య :

(ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1, 2 పా.)

బాహ్య విషయాలలో గౌరవప్రదమైన కాలం. ఎప్పుడూ పది రకాల వ్యక్తులను కలుసుకొంటూ ఉంటారు. సంఘంలో పలుకుబడి లభిస్తుంది. ఆత్మబంధువులను గురించిన వార్తలు మీ మనస్సును కలవరపెడుతవి. వ్యవహార రంగంలో చిక్కులనుంచి బయటపడగలుగుతారు. శుభ కార్యాలలో పాల్గొంటారు. వృత్తి ఉద్యోగాలలో ముందు ముందు మీ కార్యక్రమాలను నిర్ణయించుకొంటారు. ఇతరుల సహాయం కోరవలసిన సందర్భాలలో ఎదుటివారి మనస్తత్వాన్ని తెలుసుకుని, ప్రవర్తించడం మంచిది. సుఖ సంతోషాల నిమిత్తం ఖర్చులు పెరుగుతవి. మనోనిబ్బరం అవసరం. 15, 16 తేదులలో ధనలాభం, దైవ కార్యాలు.

* * *

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

తొందరగా ఆరంభించిన పనులు అలాగే పడి ఉంటవి. తిరిగి క్రొత్త పనులు సాగించవలసివస్తుంది. మీరు అనుకొనేది ఒకటి; తీరా జరిగేది మరొకటి. మీ సలహాలను, సహాయాన్ని కోరుతూ మిమ్ములను నమ్మకుండా వ్యవహరించే వారితో బాధపడవలసివస్తుంది. ఆర్థికంగా మీ స్థితి బాగుంటుంది. వృత్తి వ్యాపారాలలో తరచు నీచతత్వం కలవారు కలుస్తూ ఉంటారు. అందువల్ల మనశ్శాంతి తగ్గుతూ ఉంటుంది. ప్రయాణాలు అనుకూలంగా సాగుతవి. సంఘంలో గౌరవం లభిస్తుంది. ధన సంబంధమైన లావాదేవీలలో ముందు జాగ్రత్త మంచిది. విద్యార్థులకు చాలా మంచి కాలం. శ్రమ ఫలిస్తుంది. తలవని తలంపుగా లాభవార్తలు తెలుస్తవి. 17, 18 తేదులలో ఆదాయవృద్ధి, గొప్పవారి పరిచయం.

* * *

వృశ్చికం :

(విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.)

ప్రస్తుతం మీ సమస్యలకు ఒక మార్గం కనుపిస్తుంది. ధనాదాయం తృప్తికరంగా ఉంటుంది. దూరపు ప్రయాణాలు చేయవలసి రావచ్చు. ధర్మ పుణ్య కార్యాలు నెరవేరుతవి. ఖర్చులు పెరిగినా మనస్సంతృప్తి, మీ ప్రయత్నాలలో చెప్పుకోతగిన అభివృద్ధి కనుపిస్తవి. మీ ఆరోగ్యం ఇంతకు ముందుకన్నా బాగుంటుంది. లోగడ జరిగిన పొరపాట్లను అనుభవంతో సరిదిద్దుకో గలుగుతారు. మంచివారి సలహా, సహాయము లభిస్తవి. అయితే గోప్యంగా పనులు జరుపుకొనవలసిన సమయం. నౌకరులను నమ్మి నిర్లక్ష్యంగా ఉండవద్దు. కోర్టు కచేరీలలో ధన వ్యయం అధికం. పనులలో విరామం తప్పదు.

* * *

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

మీ వృత్తికి సంబంధించిన పనులలో తొందర, అనవసరమైన శ్రమ కలుగుతవి. చివరకు ఆలోచిస్తే, కారణం కనుపించదు. కుటుంబంలో నెమ్మది కనుపిస్తుంది. విలువగల వస్తువులు కొంటారు. ఇతరులను నమ్మి ధనం కాని, ముఖ్యమైన కాగితాలు కాని ఒప్పగించవద్దు. అపవాదులు రాతగిన సమయం. పిల్లల ఆరోగ్యం గురించి జాగ్రత్తగా ఉండండి. వ్యాపార వ్యవహారాలలో సాహసంగా ప్రవర్తించవద్దు. కార్యభారం పెరగకుండా చూచుకొనండి. ఆడంబరం బాగుంటుంది. మీ ఆలోచనలకు అంతరాయం రాతగిన సమయం. అధికారులతో చాలా మృదువుగా ప్రసంగించవలసిన సమయం. జాగ్రత్తగా ఉండండి.

* * *

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా., శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

"పరువెత్తి పాలు త్రాగడం కంటె నిలబడి నీరు త్రాగటం మేలు." ముఖ్యంగా శ్రమను తగ్గించుకొనటం అవసరం. వృత్తిలో తప్పును మీమీదకు నెట్టటానికి ప్రయత్నించేవారు ఉంటారు. ఆదాయము తగ్గినా, ఖర్చులు మామూలుగానే ఉంటవి. ఒకటి రెండుసార్లు ప్రయత్నిస్తే కాని, ఏ వ్యవహారము కొనసాగదు. పై అధికారులతో మాటలలో తకరారులు రాతగిన కాలం. ఎప్పటికప్పుడు వద్దు అని అనుకుంటూ, తిరిగి క్రొత్త వ్యాపకాలలో దిగుతారు. బంధువులవద్ద మంచి అనుకూల వార్తలు తెలుస్తవి. కుటుంబంలోనివారు మీ మాటకు విలువనిచ్చి ప్రోత్సాహం కలిగిస్తారు. శుభ ప్రయత్నాలకు ఆటంకాలు రాగల అవకాశాలున్నవి. వారాంతంలో అన్నివిధాల కొంత మంచి మార్పు కనిపిస్తుంది. 16, 17 తేదులలో ప్రయాణ సూచన, ఆదాయ వృద్ధి.

* * *

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా., శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)


మీ ప్రయత్నాలకు—తోడు దైవబలం కూడా కలిసివస్తుంది. సంఘంలో గౌరవ మర్యాదలు పొందగలుగుతారు. అధికారుల ఆదరం బాగుంటుంది. విశేషంగా లాభిస్తవనుకున్న వ్యవహారాలలో ప్రస్తుతం కొంత ఫలితం మాత్రం లభిస్తుంది. బంధువులవల్ల విస్తృత ప్రసంగాలు వినవలసి వస్తుంది. అలంకార వస్తువులు కొంటారు. మీవల్ల పైకి వచ్చి, మిమ్ములను ఎగతాళి చేయటానికి ప్రయత్నించేవారు ఉంటారు. ఏది ఏమైనా మీ వృత్తిలోను, అధికారంలోను చిక్కులు ఏమీ ఉండవు. రావలసిన వార్తలు ఈ సమయంలో ఆలస్యం అవుతవి. అదుర్దా చెందవలసిన కారణం ఉండదు. పరోపకారం చేయగలుగుతారు. ధైర్యము, కాంతి లభిస్తవి.

* *

మీనం :

(పూ. భాద్ర 4 పా., ఉ. భాద్ర, రేవతి.)

ధనాదాయం కొంచెం మందంగా ఉంటుంది. దేహారోగ్యం జాగ్రత్తగా చూచుకొనండి. క్రొత్త ప్రయత్నాలకు సమయం కాదు. బంధుమిత్రుల కార్యభారం పైన పడుతుంది. ఆలోచనలు మాత్రం భారీగా చేస్తారు. కాని కార్యరూపం పొందటానికి ఆటంకాలు వస్తూ ఉంటవి. నౌకరులు మొదలయిన వారితో చల్లగా పనులు జరిగేటట్లు చూచుకొనవలసిన సమయం. సంతృప్తి లేకపోయినా, వృత్తిలో కార్యక్రమాలను పెంచుకొనవలసి వస్తుంది. వారాంతంలో ఆదాయం బాగుంటుంది. డబ్బు ఇచ్చి విరోధం తెచ్చుకొనటం జరుగుతుంది. జాగ్రత్తగా ఉండండి. 18, 19 తేదులలో గౌరవం, అధికారులవల్ల కార్యానుకూలత. ★



మార్చి విడుదల!
తెలుగువారి దైవమైన శ్రీరాముని దివ్యగాథను
రంగులలోవెలసిన హంగులతో,
పరిపూర్ణ సుందరముగా చిత్రించిన
ప్రప్రథమ "కలర్" చిత్రం
లలితా శివజ్యోతి ఫిలిమ్స్ వారి
లవకుశ
దర్శకత్వం
సి. పుల్లయ్య &
సి.యస్. రావు
నిర్మాత... ఎ. శంకరరెడ్డి M.A.B.L.
సదాశివబ్రహ్మం • సముద్రాల, సదాశివబ్రహ్మం, కొసరాజు • ఘంటసాల • పి.యల్. రాయ్ • టి.వి.యస్. శర్మ

MOULIS

గ్రిగరి అరెనస్కీ

అర్ధరాత్రి మాస్కోలో...

వ్యక్తిగత విషాద విషాదాలు గాని, అనవసరమైన చిన్నచిన్న—విచార సంఘటనలు గాని, మా దిన పత్రికలు ప్రాముఖ్యంగా ప్రచురించవు. కోర్కెలకు **లోబడో, ఆశలకు లోబడో,** గత్యంతరం **లేకో—హత్యలు, నేరాలు చేసేవాళ్లను గురించి** గాని,—ఆ హత్యాకాండలను గురించి గాని, మే మాత్రం ప్రచురించము. లోకంలో గొప్ప విషయాలూ, ప్రధాన అంశాలూ చాలా ఉంటాయి. ఈ చిన్న చిన్న—హత్యలు, దోపిడీలు, దొంగతనాలు, రాయడంవల్ల ప్రపంచంలో జరుగుతున్న—గొప్ప గొప్ప విశేషాలూ, ఉత్సాహ విషయాలూ, సంఘటనలూ రాయడం నిర్లక్ష్యం చేయడం అవుతుందని గాని, మా విమర్శకులు అన్నట్టు ప్రజలమీద చిన్నచూపు, నిర్లక్ష్యంవంటి వేమీ కావు. ఏది ఏమయినా ప్రపంచంలో అని దేశాలలోను, మూల **మూలల** నున్న పోలీసు అధికారులకూ, ఆ శాఖ**లకూ—యీ "సంఘటన" తెలియజేసే** అవ**కాశం** నాకు వచ్చింది.

అది ఆగస్టు నెల—1955 వ సంవత్సరం.

ఆ నెల చివరి రోజులు—ఆరోజు—అర్ధరాత్రి **దాటింది.** వేసంగి రాత్రి— చలిగాలి రుయ్యిమని వీస్తోంది. మాస్కో పోలీసు—ఇనస్పెక్టర్లలో ఒకడైన ఆర్కాడి గురిల్విచ్ "మాస్కో మెట్రో" (Station) లో తన డ్యూటీ ముగించుకుని యింటికి బయలుదేరాడు. గురిల్విచ్ చాలా నమ్మకంగా 'పని' చేసే వాళ్లల్లో మొదటివాడు. చక్కని గుణాలున్న 'స్నేహితుడు'— మంచి పొరుగు— తన సాన్నిహిత్యంలో ఉండాలని ప్రతివారూ కోరుకునే మంచి గుణాలు గల వ్యక్తి. మే మిద్దరం ఒకే బంగళాలో— నేను మొదటి అంతస్తులోనూ, **అతను** నాలుగో అంతస్తులోనూ— అంతస్తు **భేదాలు** లేకుండా—ఉండేవాళ్లం. మా పిల్లలు, **అతని** పిల్లలు ఒకేచోట ఆడుకునేవారు. ఒకేలా **తిరిగేవారు.** ఒకే స్కూలులో చదువుకునేవారు. **అతని** 'కుటుంబం', మా 'కుటుంబం' చాలా సన్నిహితంగా ఉండేవి. పార్కులకు, సినిమాలకు, నాటకాలకు, ఉపన్యాసాలకు, ఎక్కడకు వెళ్లినా **మేమంతా** కలిసికట్టుగా వెళ్లేవాళ్లం.

నలభై అయిదేళ్లు పైబడిన గురిల్విచ్‌కి—**కమ్యూనిస్టుపార్టీ అన్నా — సోవియట్‌జాతి అన్నా** అమితమైన ప్రేమ ! నాటి రాత్రి అతను మెట్రో వదలి ఇంటికి బయల్దేరేసరికి—రోడ్డుమీద దీపాల వెలుగు సంతృప్తికరంగా లేదు; రోడ్డంతా నిర్మానుష్యంగా కూడా ఉంది.

ఉన్నట్టుండి ఝల్లున రొద చేసుకుంటూ, దడదడలాడుతూ, మెలికలు తిరుగుతూ—పిచ్చివాడి చేత నడపబడుతున్నట్టుగా ఓ చిన్న కారు దూసుకువచ్చింది. వస్తూనే, అమాంతం గురిల్విచ్‌ని ఢీకొంది. ఆ దెబ్బకి అతని శరీరం తట్టుకోలేక, రివ్వున లేచి, కారు "విండ్‌షీల్డు"ని బద్దలకొట్టి అందులో యిరుక్కుపోయి వేళ్లాడింది.

పట్టుబడిపోతామనే భయంతో ఆ వ్యక్తి—కారు దిగే ధైర్యంలేక, ఆర్కాడి గురిల్విచ్ శరీరం, కారు ముందు భాగంలో వేళ్లాడుతున్నా సరే, కారుని ఆపలేదు. పెద్ద రొద చేసుకుంటూ, అతివేగంగా మా ఇళ్ల సమీపానికి వచ్చేసరికి—'అతని' శరీరం రోడ్డుమీదికి జారిపోయింది. ఆ వ్యక్తి కారును అప్పటికీ ఆపలేదు. రయ్యిన—దక్షిణంగా దూసుకుపోయి, చీకట్లో కలిసిపోయాడు.

ఈ రణగొణధ్వనికి చుట్టుపక్కల ఆడా, మగా లేచి పరుగున రోడ్డుమీదికి వచ్చారు. వాళ్లల్లో ఒకరు మా యింటికి వచ్చి "కాలింగ్‌బెల్" నొక్కారు. నేను గమ్మున లేచి తలుపు తీసేసరికి "మీ స్నేహితుడు గురిల్విచ్‌కి ప్రమాదం జరిగింది" అంటూ చెప్పారు. నేను వెంటనే జిల్లా పోలీసువారికి ఈ విషయం తెలియజేస్తూ, ఆంబులెన్సు పంపవలసిందని ఫోను చేశాను.

ఆనక, అతనితో కలిసి ఆ స్థలంకి వచ్చేసరికి గురిల్విచ్ నేలమీద పడిఉన్నాడు. ఎవరో అతని శరీరంమీద దుప్పటి కప్పారు. కదలకుండా, నిశ్చలంగా పడున్న అతన్ని చూసేసరికి 'ప్రాణం పోలేదు కదా' అనిపించింది నాకు. భయంగా అతని శరీరంమీదికి వంగి చూశాను. స్పృహ తప్పిపోయినా—శ్వాస మాత్రం పోలేదు. చాలా నీరసంగా వినవస్తోంది. 'కపాలం' మీద భయంకరమైన గాయం తగిలింది.

మరో నిముషంలో ఆంబులెన్సు, పోలీసు వాన్‌లూ వచ్చాయి. ఆత్రంగా పోగై, అల్లుకుపోయిన జనాన్ని అదిలించి, త్రోసుకుని చోటు **చేసుకుంటూ వాళ్లు అతని వద్దకు వచ్చారు.** ఆర్కాడి గురిల్విచ్—భార్య 'టానియా' తన భర్త శరీరం స్ట్రెచ్చర్సు మీద వేసుకు—తీసుకుపోవడం చూసి, ఘొల్లున గుండె పగిలేలా ఏడ్చింది.

"బాబోయ్—హత్య—చంపేశారు— చంపేశారు" అంటూ ఏడ్చింది. దగ్గరలో ఉన్న ఆడవాళ్లు ఆమెను ఓదార్చి—చలి తగలకుండా రగ్గు కప్పారు.

పోలీసువాళ్లు—పోగైన జనాన్ని 'మామూలు ప్రశ్నలు' వేశారు. కారు రొద—ధనధన శబ్దాలూ విని, బయటికి వచ్చి—చలిలో— చల్లని రోడ్డుమీద పడున్న గురిల్విచ్‌ని చూశాం అనేవారే తప్ప—ఆపై వివర మెవ్వరూ యివ్వలేకపోయారు.

నాక వ్యక్తిగతంగానూ, ఉద్యోగరీత్యా కూడా ఆర్కాడి గురిల్విచ్‌తో సంబంధం ఉండడంవల్ల—పోలీసు— జీపులో ఎక్కి—ఆంబులెన్సుని వెంబడించాను. దక్షిణంగా ఆంబులెన్సు బయల్దేరింది.

సుమారు ముప్ఫై బ్లాకులు దాటాక, కొత్తగా కట్టిన 'పెట్రోలు బంక్' కనుపించింది. దాన్ని చూడ్డంతోనే, నా బుర్రలో ఏదో ఆలోచన వచ్చింది.

"ఆపండాపం" డని అరిచాను. సమాధానంగా వాన్ పెద్ద కుదుపుతో ఆగింది.

లైట్లు పుచ్చుకుని, చీకట్లో కొంచెం పల్లపు ప్రదేశంలో ఉన్న ఆ బంక్ వైపు నడిచాము. అక్కడ ఉన్న కార్లు నన్నిటినీ పరీక్షగా చూశాము. లైటు వెలుగులో—విండ్‌షీల్డు—పగిలిపోయిన—కారొకటి కనిపించింది.

ఒక చిన్న అనుమానంవల్ల ఎంత పెద్ద విజయం లభించిందో అని నే నానందించాను.

మరి కొంచెం ముందుకు వెళ్లి చూశాము. మా అనుమానం దృఢం అయింది. కారు 'రేడియేటర్' వేడిగా ఉంది. కారు ముందు భాగంలో మధ్యన ఇరుక్కున్న ఆర్కాడి ఫ్లానల్‌కోటులో చిరిగిన ముక్క మా అనుమానాన్ని ధ్రువపరచింది.

లైటుని యింకా ప్రస్ఫుటంగా కారుమీద వేసేసరికి—భయంకరమైన దృశ్యం కనబడింది. పగిలి ముక్కలయిన—కారు అద్దం (విండ్‌షీల్డు) లో చిక్కుకుని, సుమారు పది సెంటిమీటర్ల పైగా

—33 వ పేజీ చూడండి

నా అనుభవంలోకెల్లా పెద్ద పరిశోధన-5



"స్నిగ్ధసుకుమారి కుమారి జమున"

తెరమీద తెరవెనుక

పీ రా జీ

"క్లిష్టమైన పాత్రలంటే నాకు ఇష్టం" కుమారి జమున

బలమైన వ్యక్తిత్వం

జమునకు ఒకటికంటే యెక్కువ ఇళ్లున్నాయి. నాలుగైదు కార్లున్నాయి. వాళ్ళింట్లో రేడియోలు రేడియోగ్రాములూ వున్నాయి లాంటి విషయాలు చెప్పడం ఇంటర్వ్యూ లక్షణమే ఐతే నే నా పని చేయలేను. ఇలాంటి అవకాశాలున్నతారలుకూ, జమునకూ గల తేడాను నేను గ్రహించలేకపోయినట్లేగదా!

కుమారి జమునలోని "ఇండివిడ్యుయాలిటీ" సంగతి; ఆత్మాభిమానం గురించి, కొంచెం చెప్పాలను కుంటున్నానందుకనే. ఈ అమ్మాయిలో తానొక పాత్రను పోషిస్తున్నప్పుడు యెంత (ఎడాప్టబిలిటీ) పాత్రానుగుణ్యత వుందో నిజ జీవితంలో అంతటి ఆత్మాభిమానం, పట్టుదలా వున్నాయి. తన అభిరుచులు, యిష్టానిష్టాలు—యివి జమున సొంతం. ముదురురంగులు యిష్టంలేదు జమునకు. అలాగే దైవభక్తి అన్నా, వ్రతాలు పూజలూ—అన్నా అమిత మైన శ్రద్ధాసక్తులున్నాయి. వెంకటేశ్వరస్వామిని యిష్టదైవంగా ఆరాధిస్తుంది ఆమె.

"సత్యన్నారాయణవ్రతం ఒకటి మా ఇంట్లో చేస్తాము" అన్నది ఆమె నాతో.

'సినిమా థియేటర్ కట్టాలని ఉంది'

జమునకు బొంబాయిలో ఎక్కువగా పని ఉంటుంది గనుక అక్కడ ఒక ఇల్లు కొనుక్కోవాలి" అని ఉన్నా ఆశ్చర్యంలేదుగాని, తెనుగు దేశంలో ఒక సినిమా థియేటర్ కట్టాలని మాత్రం ఎక్కువ ఇష్టంగా ఉంది.

"ఎక్కడ కడతారు ఈ ఊళ్ళోనా? అన్నాను నేను. ఊహూ! మన రాష్ట్రంలోనే ఎక్కడైనా కట్టించాలనుంది" అన్నదామె.

"దుగ్గిరాలకి వెళితే బాల్యస్మృతులూ, మధురానుభూతి కలుగుతాయి" అంటుంది జమున.

హాలివుడ్ తార లక్షణాలు!

ఈమెకు బహుశా యింటికి పెద్దదై (ఒకడే తమ్ముడు—పేరు గిరిధర్) పుట్టినందుకేమో గారాబం ఎక్కువ అనిపిస్తుందినాకు. అలాగే హాబీలుకూడా హాలివుడ్ స్టార్‌లకు మల్లేచాలా వున్నాయి.

(గతసంచిక తరువాయి)

"ఇన్ని కుక్కలున్నాయి—వీటికి అన్నిటికి పేర్లు పెట్టేరా, ఎలా జ్ఞాపకం వుంటాయి ?"

నేను డజను దాకావున్న బొమ్మకుక్కలను గమనించాను గనుక అడిగాను.

"దాని పేరు బ్లాకీ; పిడిపేరు వైటీ—అదో, అది రమణ, ఇదిజ్యోతి.... ఇంకా నయం అన్నింటినీ కట్టేయమన్నాను. లేకపోతేనా..." అన్నదామె. కుక్కపిల్లలన్నీ 'హాబీ'కి పెంచుతున్నవే!

"ఇదివరకు 'లవ్‌బర్డ్స్'ని పక్షిని కూడా పెంచే దాన్ని.... రెండు లేడిపిల్లలుకూడా ఉండేవి" అలా

చంటిపిల్లలాంటి అమాయకత్వం—చిలిపితనం. ఒక్కోసారి జమునతో పాడనూపే మంచిగుణాలు. అంతే, ఆయనా తెనుగువారేగా; అంచేత అలా పలకరించాను" అందామె.

నటజీవితం....నిజజీవితం

సర్వ సాధారణంగా ఆమె నటజీవితంలో సహకార సమన్వయ మార్గాలనే అవలంబిస్తుంది. ఒక్కోసారి సెట్‌మీద పాత్రలో లీనమైపోతుందికూడా. "నిజ జీవితంలో జరిగినవి, పరిశీలించినవి కూడా సంఘటనలు నట జీవితంలో అనుకోకుండా



"మనమంతా ఈ జగన్నాటకంలో బొమ్మలమే. ఐనా బొమ్మలంటే ఎందుకనో ఇష్టం", —ఫొటో: ఎన్. ఎస్. రాధాకృష్ణన్.

బోలెడు కబుర్లు శ్రావ్యంగా మార్దవ కంఠంతో చెప్తూవుంటే ఊరుకోకుండానేను "ఓ పులిపిల్లను పెంచాల్సింద"న్నాను.

"ఎక్సాట్లీ! నా కలా అనిపించేది యిదివరకు" అన్నది జమున—

ప్రజాభిరుచికి అనుగుణంగా, ప్రేక్షకుల ఆదరాభిమానాలకు సరిపోయేలా పదిమందిలోనూ సంస్కారం, సంస్కృతి ఉట్టిపడేలా ప్రవర్తించ గల జమున ఒకసారి డా. రాధాకృష్ణన్ దగ్గర అవార్డు నేదో అందుకునే సందర్భంలో "నమస్కారమండీ" అని నిర్మలంగా నవ్వుతూ పలకరించిందిట్.

అక్కరకువచ్చి తోడ్పడతాయన్నది" జమున అనుభవం.

అయితే పులిపిల్లలను పెంచాలనీ, గుర్రపుస్వారీ చేయాలనీ, తుపాకీ పేల్చాలనీ ఉవ్విళ్ళూరే ఈ లలామతో, సుకుమారమైన జనానుస్నితమైన ఆడమనసు ఉన్నది.

ఓసారి "సతి" అనే కన్నడచిత్రం షూటింగ్ జరుగుతోంది. అందులో ఈమె ధరించిన పాత్ర' భర్త మృతదేహాన్ని తీర్థయాత్రలు చేయిస్తూవుంటుంది. మార్గంమధ్యలో ఈ పతివ్రతకు భూతప్రేతాదుల వల్ల ఆటంక మవుతుంది.



తెరమీద-తెర వెనుక

ఆ దెయ్యాల వేషాలకు సెట్ అవతల రిహార్సల్ అవు తున్నదని జమున ఎరుగదు. ఇంకా 'జమున'గానే ఉండి అలా వెళ్తున్నదామె. అంతలో ఆ 'దెయ్యాలు' "ఆల్‌ఫ్రాళ్లళ్లా" మని లేచాయి. ఈమె బెదిరి పోయి, కెవ్వున కేకేసి, తనతోపాటు 'యూనిట్' అంతటినీ హడలగొట్టేసింది.

"ఒక్కోసారి యిలాంటి సంఘటనలు జరుగు తాయి.... ఆపక అవి తల్చుకుంటే నవ్వు విపరీతంగా వస్తుంది." అన్నదామె.

హిందీ కథానాయికగా....

అగ్రశ్రేణి తారననే బింకం, గర్వంలేకుండా నిర్మలంగా నవ్వుతూ మాట్లాడుతుందామె. హిందీ సినిమాల్లో ఎక్కువగా యివాళ వస్తున్న కథానాయిక ల "బాణీ"కి యీమె రూపు రేఖా విలాసాదులు సరిపోతాయని నా వుద్దేశం—అదే ఆమెతో చెబితే "నాకు క్లిష్టమైన పాత్రలు ధరించాలనికూడా యిష్టంగా వుం"దన్నది—

నర్గీస్ అన్నా మీనాకుమారి అన్నా మంచి గౌరవం, యిష్టం ఆమెకు; ఇంగ్లీషు సినిమాలు, పిహెర్ యాధియాస్ పొయిట్రీ ఆమెకుగల సర్దాలు.

"అబ్బ! సోఫియాలోరెన్. "ఉమెన్ ఆఫ్ ది రివర్" లోని నటన నన్ను కదిలించేసింది" అంటుందామె.

"మీరు నటించిన సినిమాలు మీరు చూస్తారా? మేము "టూ విమెన్" గురించి మాట్లాడుతూనే అంతలో యీ ప్రశ్నవేశాము.

ప్రేక్షకులలోనించి చూడాలని....

"చాలాసార్లు ఆడియన్సుమధ్య కూచొని చూడా లని సర్దాపడతాను. అదో "థ్రిల్" నాకు. యింత మించు నా "అరవ" పిక్చర్లను యిక్కడ థియేటర్లకు వెళ్ళి చూస్తాను. తెలుగువైతే "ప్రివ్యూ"లేగా" అన్నదామె.

కాలింగ్ బెల్ కథ

జమునకు నిష్టమేటగ్గా ఉండటం క్రమ శిక్షణ నవలంబించడం—రెండూ అలవాటే. ఇంట్లో కూడా పగటి నిద్రకన్నా పుస్తకాలు చదవటం నేస్తాంటుంది— సాధారణంగా 'ఫిక్స్'ను నిర్ల క్ష్యం చేయదు. ఎంతో అప్యాయంగా పలక రిస్తుంది.

పైగా వాళ్ళింట్లో నన్ను ఆకర్షించినది 'ఎలక్ట్రిక్ కాలింగ్‌బెల్'—



"మంచికి విశ్వాసానికి మనుష్యుల్ని నమ్మలేంగాని యీ కుక్కపిల్లల సంగతి వేరు"

—ఫోటో: ప్రభాకర్.

"సిటికో 'కోడ్' వుంది. ఒకసారైతే ఒకరు రెండుసార్లైతే యింకొకరూ యిలా పరివార బృందం హాజరవ్వాలి"ట ఈమె హుందాతనంలో గూడా నిర్మలత్వం మనల్ని ఆకర్షిస్తుంది.

"సైకలింగ్‌మ్యాటరింగ్, డ్రైవింగ్, షూటింగ్, సింగింగ్, డాన్సింగ్" యిలా యి'ఫ్లింగు'లు వచ్చునే మరి-కు 'కింగ్' సంగతో అన్నాము మేము.

"అందులోకూడా నేర్చిన్నే—ఇంచక్కా ఒండుతా కావాలంటే మా అమ్మనడగండి" సెంకితనంగా నవ్వేసిందామె.

ప్రస్తుతం హిందీసీమలో అడుగు బలంగా పెట్టిన ఈ 'తార'కు 'కెరీర్'కన్నా వేరే లక్ష్యంలేదు. ఎన్నో చిత్రాల కథానాయిక యీమె, కొన్ని పూర్తివిజయవంతం గాకపోవచ్చునేమో కాని, చాలా చిత్రాలు విజయం పొందాయి. అదే ముఖ్యం.

అనిపించుకుంటే అగ్రస్థాయి తార అని ప్రశంసలూ, మన్ననలూ పొందడం లేదా ఏ ప్రయత్నమూ చేయకపోవడం—యివే జమున నిర్ణయాలు. మధ్య మధ్యలో ఉండటం రా దామెకు. తెలుగులో రయ్ రయ్‌న తారాపథాన్నందుకున్న యీమె ప్రస్తుతం "ఈడూ జోడూ" 'పూజాఫలం' 'తోబుట్టువులు' మొదలైన చిత్రాల్లోనూ మీ కనుపించనున్నది. పోతే, యీ టాలెంట్ + గ్లామర్ = 'స్టార్'కు తెలుగులో చాలా చాలా మెరిట్ పతకాలు, అవార్డులూ వచ్చాయి. అవి హిందీలోకూడా లభ్యమై యిటు తెలుగు రంగానికీ, అటు బొంబాయి సినిమాకు కూడా అందివిడిగా అందంగా, ఉండి అగ్రస్థాయితో రాణించాలని కోరే శ్రేయోభిలాషుల్లో, వేనొక్కళ్ళే పాఠకులుకూడా నాతో ఏకీభవిస్తారను కుంటాను. ★

మరువలేని "మనిషి"

శశికపూర్

"ఈమెనెవరూ ఒంటరిగా బయటకు వెళ్ళనీయటానికి వీల్లేదు. ఈమెని చూడాలంటే ఆ మహాభవంతికి యినా వెళ్లాలి, లేదా, మా ఇంటికి రానయినా రావాలి. ఒకవేళ షికారుకి వెళ్లినా, అంత తీరిగ్గా నడుస్తూ ప్రపంచాన్ని పరికించగలను కాని, మేం ఇద్దరమూ ఒంటరిగా ఉండగలిగిన సమయాలు చాలా తక్కువ. అప్పుడు మాత్రం చాలా దయగా, చలాకీగా, నవ్వు పుట్టించేలా ఉంటుంది. నేనంటే ఇష్టమేమో కూడా!"

అలా నా వయసు కొంచెం ముదిరిందేమో కాని, ఈమె ఈ విషయం పట్టించుకోకుండా చాలా తేలిగ్గా ప్రవర్తిస్తుంది.

ఒకదినం, చాలా అందమయిన రోజు, నాతో పాటు భోజనం చేస్తున్నది. కాని, నాకు మాత్రం ఈ పేచీలు ఇష్టంలేదు. ఒక్కొక్కసారి తన కేశాలంకరణ మెచ్చుకోమంటుంది.



శశికపూర్

వచ్చే వారమే చూడండి.

గీతలచాటున చుక్క

మరో రూప(వి) చిత్రం!

తెరమీద-తెరవెనుక

- త్వరలోనే మంచి చిత్రాలు తీశాడని ప్రశంసలు పొందిన యువ దర్శకుని గురించి అతని అభిప్రాయాల గురించి కూడా వచ్చేవారం ఈ శీర్షికలో చదవండి.
- ప్రజల అభిరుచి, సినిమాల తీరు—దేనిమీద ఏది ఆధారపడి వున్నాయి?
- దర్శకునికి అడుగడుగునా ఎదురయ్యే ఇబ్బందులూ ఆటంకాలూ ఎలాంటివి?

పై వారమే చదవండి.

ఈవిడది ఈ దేశం కాదు. ఫ్రెంచి జాతి. ఎప్పుడూ జుట్టు చెదిరిపోకుండా నున్నగా, జాగ్రత్తగా దువ్వి ఉంచాలి. ఇదొక యూరోపియన్ ఫాషన్ కాబోలు.

ప్రతిరోజూ, ప్రతి గంటా ఈమెను దగ్గర చూడటం ఎప్పుడూ అనుకుంటూ ఉంటాను. వృద్ధత్వం ఎప్పుడూ ఆమె ఆహ్వానా వాడిపోతూ ఉంటాను.

ఈవిడ నివాసం నాకు తెలుసు. కాని ఆమెను సందర్శించడమంటే భయం. ఈవిడకి చాలా భాషలు వచ్చు. ఇంగ్లీషులో మాట్లాడతాము; హిందీ లోనూ మాట్లాడతాము—కొన్ని సమయాల్లో వచ్చీరాని ఫ్రెంచిలో సంభాషణ జరుపుతూ ఉంటాము—ఈవిడ మాతృభాష అది.

నా ఇద్దరు కొడుకులకీ ఈవిడంటే చాలా సరదా. నా పిల్లలంటే ఈవిడకి విసుగు లేదు. నాకు ఈర్ష్య లేనేలేదు.

ఈవిడమీద నాకున్న అపేక్ష నా భార్యకి చెప్పేశాను. ఆవిడ ఏమంటుందేమోనని భయపడ్డాను కాని, ఆమె ఒకటే నవ్వు!

నేను బాధపడ్డాను. కొంచెం కోపంవచ్చినా బావుండేది! ముజిట్ అంటే నాకు ప్రేమ, కాని నా ప్రేమని ఇలా నవ్వులపాలు చెయ్యటమా!

ఈవిడకి వివాహం అయిపోయింది. నా భార్య నాకు చెప్పిన పాపాన పోలేదు. ముజిట్ స్వయంగా చెప్పలేదు. జాగ్రత్తగా చూస్తే, ఈవిడ—పరిస్థితి కొద్దిగా మారినట్లు కనిపెట్టాను. అంటే స్నేహభావం తగ్గిందని కాదు! చలాకీతనం పోయిందని కాదు కాని, కొంచెం గాంభీర్యం అబ్బిందేమో అనిపిస్తుంది. ఇదంతా నామీద ఈవిడకున్న గౌరవమే కారణం అనుకున్నా. ఎంత నిరాశ! చాలా కష్టంగా ఉంది.

పోయినసారి ఈవిడని కలుసుకున్నప్పుడు కొంచెం ముభావంగానే ఉంది. నేను కొంచెం నొచ్చుకోవాల్సి వచ్చిన మాట నిజం. చక్కగా జుత్తు కత్తిరించుకుని, నీటుగా మెరుస్తున్న ఒక గౌను వేసుకుని, కూర్చుని ఉంది.

నా భార్య నేను ఆటపట్టించటం గమనించింది. ఆడవారు ఇట్టే పసిగట్టేస్తారు—ఏదో వింతగా ఏదయినా గమనించారా, అని అడిగింది. ముజిట్ తల్లి కాబోతోంది, ఇంత చిన్న వయసు లోనే. నా వయసు అంతగా ముదిరిపోలేదన్నమాట.

ఫ్రెంచి పూడిల్ (కుక్కలు) చకచక ఎదుగుతాయి. ముజిట్ రెండేళ్ళూ నా ఇరవయ్యేళ్ళకి సమానం. కుక్కపిల్లలు పెంచుకోవటానికి వయసు ముదిరి లేదు. పుట్టిన పిల్లల్లో నా కొకటి యిస్తారు. ఈవిడకి 'రెండవ ముజిట్' అని పేరు పెడతాను.

ఈవిడే నేను మరువలేని 'మనిషి' ★

అర్ధరాత్రి మాస్కోలో

27—వ పేజీ తరువాయి

ట్యాంలో ఉన్నా—ఎముక ముక్క—కాదు—పు[illegible] ఎముక ముక్క కనబడింది.

అతి జాగ్రత్తగా ఆ ఎముకను బయటికి లాగి రుమాలులో చుట్టాను. తర్వాత—'మిగిలినవాళ్ళు,' స్నేహితుడు ఫోన్ చేసి, మేమున్న స్థలం చెప్పి—విషయాలను—వారు పరీక్ష చేసే "విషయాల" తో—వెంట—పెట్టుకు రమ్మని చెప్పారు. ఆసుపత్రికి ఫోన్ చేసి మేము వచ్చేవరకూ ఆపరేషన్ ఆపమని చెప్పాము.

నిశా, నిద్రలను భంగపరుస్తూ, భయం కలంగా—హార్పీ (ఆడముఖం—పక్షి రెక్కలూ గల భయంకర జంతువు) లా— సైరన్ శబ్దంతో పోలీసు—వాహనం రొప్పుతో వంది. చేరుకుంటూ "గోర్కీ ఆసుపత్రి" చేరాయి. మేమింత హఠాత్తుగా ఫోన్ చేసిన కారణం తెలియక—డాక్టర్లు, చిరాకు పడ్డారు. చావు—బ్రతుకుల మధ్య నున్న గురెవిచ్ ఆపరేషన్ మే మొచ్చే అంతవరకూ ఆపమని ఎందుకన్నామో వారికి అంతు చిక్కలేదు.

"అక్కడి గురెవిచ్ నా ప్రాణస్నేహితుడు. మీరు ఆపరేషన్ ప్రారంభించేలోగా ఈ వస్తువు చూస్తే మంచిదని ఆశ" అంటూ, 'ఆ వస్తువు' వాళ్లకు చూపించాను.

పిచ్చివాడికేసి చూసినట్టు వాళ్ళు నాకేసి ఒక్క క్షణం చూసి, ఉత్తర క్షణం ఆ వస్తువును నా చేతుల్లోంచి చటుక్కున లాక్కున్నారు. రుమాలు విప్పుతూ, "ఔను! ఇదే! దీనివల్ల మనకు చాలా పని—ఉపయోగం ఉంది" అంటూ ఆనందంతో అరిచారు.

వెనువెంట ఆ ఎముకను శుభ్రపరచి, ఆపరేషన్ థియేటరులోకి తీసుకువెళ్ళి—గురెవిచ్ తలలో—దాని స్థానంలో అమర్చి—ఆపరేషన్ పూర్తిచేశారు. ఆనక డాక్టర్లు, మేము నిలబడిఉన్న చోటుకి వచ్చారు.

"మీ స్నేహితునికింకేమీ భయంలేదు. ఆపరేషన్ జయంగా జరిగింది. ఆ ఎముక మీరు గనక తెచ్చివ్వకపోతే మావల్ల అయ్యేది ఏమీ ఉండక పోయి ఉండును" అన్నాడు ఒక డాక్టరు హాత్.

పది నిముషాలయ్యాయి. ఇంతలో మరొక పోలీసు—వాన్ వచ్చి ఆసుపత్రి కాంపౌండులో ఆగింది. కారు దిగి వచ్చిన డిటెక్టివ్ ఆఫీసరు—ఆ కొట్టి పోయిన కారు నెంబర్ని తెలుసుకున్నట్టు చెప్పాడు. కారు నంబరు ఆధారం చేసుకొని, అతని ఇంటికి వెళ్ళేసరికి—అతనింకా తాగిన మైకంలోనే ఉన్నాడనీ, ఆనక నేరం ఒప్పుకున్నాడనీ చెప్పాడు. బాగా ఆర్థికంగాను, పోలీసు రీత్యా కూడా పెద్దవాడైనా—నేరం చేసినందుకు తగిన ఫలితం పొందాడు.

అదృష్టం కలిసివచ్చి—నిముషాలమీద—పరిశోధన సాగి, ఒక వ్యక్తి జీవితాన్ని రక్షించిన సంఘటన యిది. "రష్యా పోలీసు" ఎంతసేపూ కమ్యూనిజానికి వ్యతిరేకులనూ—ఇలాటివారినీ మాటు పెట్టడానికి చూస్తుందే తప్ప—శాంతి, నీతి, ధర్మ నియమాలను పాటించదనుకునే ఇతర దేశస్థులు నిజం తెలుసుకోడానికి యిదో నిదర్శనం. ప్రతి యితర దేశాల్లో రక్షణ—దళం చేసే పనులూ, 'ధర్మాలు', సోవియట్ యూనియన్ కూడా చేస్తుంది, చేస్తోంది.

ఒక ప్రాణిని హింసించడం కన్నా—అతని జీవితానికి జీవం పొయ్యడానికి మేము మేలు కోరుకుంటాము. ★

శ్రీదేవి

23-వ పేజీ తరువాయి

సంతోషించారు. మీనాక్షమ్మకు ఒళ్ళు మండింది. ఆమె శ్రీదేవిమీద దెబ్బకొట్టాలని చాలా కాలంబట్టి చూసి ఉంది. ఎందుకంటే శారద తమ్ముడ్ని, శ్రీదేవిని పొగుడ్తూ చాలాసార్లు మీనాక్షమ్మ ముందు మాట్లాడింది. తనని మెచ్చుకోకుండా, ఒకరిని మెచ్చుకుంటే మీనాక్షమ్మ సహించలేదు. అందుకని శ్రీదేవిని పట్టి పతిత కింద చిత్రించాలని ఆమె పథకం వేసుకుంది. కాని, సుందరమ్మ అది సాగనివ్వలేదు. దానితో మీనాక్షమ్మ రెచ్చిపోయింది. సుందరమ్మనుద్దేశించి "మీరు సనాతన ధర్మాలు గొప్పవంటారే, మీకు దైవభక్తి కూడా హెచ్చు కదా, ఒక స్త్రీ ఆవిధంగా పర పురుషుడితో లేచి పోవడం, మంచి పనేనా? అదేనా సంస్కారం?" అని అడిగింది.

"నేను సనాతన ధర్మాన్ని గొప్ప దంటున్నాను కాబట్టే, ఆమె చర్యని సమర్థిస్తున్నాను. భాగవతంలో, సాక్షాత్తూ శ్రీ మహాలక్ష్మి అవతారమైన రుక్మిణీదేవి, కృష్ణపరమాత్మను ఈవిధంగానే, తలిదండ్రుల అభిమతానికి వ్యతిరేకంగా వివాహం చేసుకుంది. లక్ష్మీదేవి విష్ణుమూర్తి మెడలో పూలమాలలు వేసేముందు, తలిదండ్రులను అడిగి మరీ వెయ్యలేదు. వారిలాగే, శ్రీదేవి తన పేరు సార్థకం చేసుకుంది. కాని మీరు ఉపయోగించిన పదజాలం స్మరింపజేసే నీచమైన పని మాత్రం చెయ్యలేదు. తనకు నచ్చిన వ్యక్తి కోసం, సర్వస్వం త్యజించింది. అంతేకాని, నచ్చని వ్యక్తిని చేసుకొని, ఆజన్మాంతం నలుగురి ముందూ మొగుణ్ణి ఆడిపోసుకుంటూ కూర్చోలేదు" అని సుందరమ్మ జవాబివ్వటంతో మీనాక్షమ్మ మొహం వెల్లబడిపోయింది. సుందరమ్మ తనను గురించే అందని ఆమెకు తెలుసు. దానికి యుక్తియుక్తంగా జవాబివ్వడం ఆమెకు చాతకాలేదు. అందుకని "మీరు వ్యక్తిగతంగా మాట్లాడుతున్నారు. అది సభ్యత కాదు. నేను ఎంత చదివానో, ఎన్ని ఊళ్ళు తిరిగానో, ఎంతమంది వ్యక్తుల్ని చూశానో మీకు తెలియదు. ఇలా వ్యక్తిగతంగా మాట్లాడటం సభ్యతకాదు" అంది మీనాక్షమ్మ.

ఆమెకు వెంటనే శ్రీదేవి "మీరు మాత్రం నా గురించి వ్యక్తిగతంగా మాట్లాడలేదా? మీ విమర్శలు, ప్రశ్నలు అన్నీ నా గురించి కాదా? అది మాత్రం సభ్యతవుతుందా? మీరు, సభ్యత నతిక్రమించారని మీకు చూపడానికే ఆమె అలా అన్నారు" అంది.

శారదకు, శ్రీదేవి ఆ విధంగా సమాధాన మివ్వడం చాలా సంతోషం కలిగించింది. సుందరమ్మ కూడా శ్రీదేవి వైపు మంచి పని చేశావన్నట్టు చూసింది.

అంతేకాక, "మీనాక్షమ్మగారూ! మీరు అభ్యుదయవాదులని, ఇంతకాలంనుంచీ నే ననుకొన్నాను. కాని, సాటి స్త్రీ ఒక కష్టంలో చిక్కుకున్నప్పుడు మీరు ఆమెను మరింత నొప్పిస్తా రనుకోలేదు. శ్రీదేవిని అర్థంచేసుకోలేని వాళ్ళందరూ మీరన్నట్లే అంటున్నారు. ఆమె ఏమీ తప్పుపని చెయ్యకపోయినా సంఘంలో నానామాటలూ అందరూ తమకు ప్రతిఘటించడం చాతకాక నోరు మూసుకు భరించే అత్యాచారాల్ని ఆమె ప్రతిఘటించింది. అయితే దురదృష్టవశాత్తూ ఆమె మోసపోయింది. అంతమాత్రాన నలుగురూ నోటి కొచ్చినట్లు నాగరికతా, సభ్యతా, సంస్కారం కలవారమనే చెప్పుకొనేవారు కూడా అందరి విధంగా మాట్లాడడమేనా? ఆమె మొదట సానుభూతి చూపించి, సహకరించవలసింది పోయి, ఏవం ఆమెను నొప్పించడం సభ్యతేనా?" అని అడిగింది. మీనాక్షమ్మ ఏమీ మాట్లాడలేక పోయింది.

సుందరమ్మతో వాదించడం కష్టమని మీనాక్షమ్మ గ్రహించింది. కాని పూర్తిగా ఓడిపోయా ననటం ఇష్టంలేక, "ఏమో! ఆమెను మీరు సమర్థిస్తే సమర్థించవచ్చు గాని, నాకు మాత్రం నచ్చలేదు. ఆమె చేసిన పని" అంది. దానికి సుందరమ్మ, "అందరు చేసే పనులూ అందరికీ నచ్చవని, అంతమాత్రాన వారిని విమర్శించడం సబబు కాదని" చెప్పింది. తరువాత మీనాక్షమ్మ మొహం ముడుచుకు కూచుంది. శారదా, శ్రీదేవి ఏవో మామూలు విషయాలు మాట్లాడుకొనసాగారు. సుందరమ్మ కోవెలకని బయల్దేరినప్పుడు మీనాక్షమ్మ కూడా ఆమెతో బయల్దేరి వెళ్ళిపోయింది.

శారద, వాళ్ళిద్దరూ వెళ్ళిపోయాక "ఇవాళ సుందరమ్మగారు నాకు ఎంతో ఉపకారం చేశారు. మీనాక్షమ్మ కొక చక్కని పాఠం చెప్పారు. ఆమె గనుక అలా జవాబు చెప్పారు కాని, నాకు, అలా చెప్పడం చాతకాదు. రోజూ నన్ను నొప్పించే మాటలన్నీ అంటుంది ఆవిడ. వాటికి బాధపడి ఊరుకోవటమే గాని, తిరిగి జవాబు చెప్పడం నాకు చాతకాదు" అంది. శ్రీదేవి, శారద అమాయకత్వానికి చాలా విచారించింది:

"సుందరమ్మగారు చక్కగా జవాబు చెప్పారు. నేనైతే ఆవేశంలో దెబ్బలాటకు దిగేదాన్ని. ఆమె మాటలతోనే, మీనాక్షమ్మ నోరు మూయించినారు" అంది. ఆనాటినుంచీ సుందరమ్మమీద, శ్రీదేవికి చాలా గౌరవం కలిగింది. "నేను కూడా మీనాక్షమ్మలా, సుందరమ్మగారు సనాతనధర్మ పరాయణులు కాబట్టి అభ్యుదయాన్ని నిరసించే వ్యక్తి ము

శ్రీదేవి

న్నాను. కాని ఇవాళ ఆమె మాటలు వింటే మనకన్నా ఎక్కువగా ఆమె అభ్యుదయాన్ని వాంఛించే వ్యక్తిలా ఉన్నారు" అంది శ్రీదేవి.

"అవును. ఆమె మూఢంగా అన్నిటినీ నమ్మే మనిషికాదు. ప్రతిదాన్నీ విమర్శించే, ఎక్కడ ఏ దృక్పథం అవసరమో, అక్కడ ఆ దృక్పథం చూపించాలంటారు." అంది శారద.

ఆరోజు సాయంకాలం సావిత్రి, శ్రీదేవి వద్దకు వచ్చింది. కొన్ని దినాల నుండీ సావిత్రి వంట్లో బాగులేక, తరుచుగా రావడం మానేసింది. ఆమెకు తరుచుగా దగ్గూ, జ్వరం వస్తోంది. మనిషి బాగా చిక్కిపోయింది. శ్రీదేవి, సావిత్రి అంతలా చిక్కిపోయినందుకు చాలా విచారించింది. తన వంటి సంగతి మర్చిపోవడానికే, తను శ్రీదేవి వద్దకు వచ్చాననీ, ఏమైనా కులాసా కబుర్లు చెప్పమనీ సావిత్రి, శ్రీదేవిని కోరింది. శ్రీదేవి, శారద గురించీ, సుందరమ్మ గురించి చెప్పింది. శారద చాలా బాగా పాడుతుందనీ, సావిత్రి ఆమె పాట తప్పక వినాలనీ, ఏదో ఒకరోజు మధ్యాహ్నం అందుకోసమై వినుకోవడం రమ్మనీ, శ్రీదేవి సావిత్రిని కోరింది.

"ఏం ? సాయంకాలం సమయంలో ఆమె పాడదా ?"

"ఆమె—భర్తకు తను ఉండగా ఎవరూ రావడం ఇష్టంఉండదుట. ఆయనకు చాలా అనుమానంట. మధ్యాహ్నమే ఆమెకు వీలు."

"బాగుంది. అంత మంచి ఆవిడ జీవితం అలా గుందన్నమాట."

"ఆవిడ ఎంత మంచి మనిషో, చెప్పలేను. ఇవాళ మధ్యాహ్నం ఏం జరిగిందో తెలుసా ?—" అని, మొదలుపెట్టి మీనాక్షమ్మ తనను అనిన మాటలూ, అందుకు సుందరమ్మ చెప్పిన జవాబులూ, తు. చ. తప్పకుండా శ్రీదేవి సావిత్రితో, చెప్పింది.

అంతా విని సావిత్రి "అయితే మీనాక్షమ్మకు జవాబు చెప్పగల శక్తి కూడా కొందరికి లేదన్న మాట." అంది.

శ్రీదేవి, "కొందరేమిటి చాలా మంది మనవాళ్ళు. నేను మీనాక్షితో దెబ్బలాటకు సిద్ధమయ్యాను" అంది.

"మీనాక్షమ్మ సంగతి నీకు తెలుసా ?"

"నాకు తెలియదు. ఇదే మొదటిసారి ఆమెని చూడ్డం."

"నాకు బాగా తెలుసు" అని ప్రారంభించింది సావిత్రి. "మీనాక్షమ్మ తనొక పెద్ద సాహిత్యవేత్తననుకుంటుంది. మన వూళ్ళో జరిగే సాహిత్య, సంగీత సమావేశాలన్నిటికీ హాజరై, రచయితలతోటే, సంగీత విద్వాంసులతోటే పరిచయం చేసుకుంటుంది. ఆమె, తనొక ఆదర్శమహిళ ననుకొంటుంది. ఆమె ప్రవర్తన గురించి అనేకులు అనేక విధాలుగా చెప్పుకుంటారు. ఆమె—భర్త చాలా మంచివాడుగా ఇంట్లో ఆయన్ని నోరెత్తనివ్వదని ప్రతీతి. బయటమాత్రం తన భర్త తన వెంటే కట్టుకొని తిరుగుతుంటుంది. కర్మంచాలక ఒకటి రెండు వ్యాసా లామెవి, ఏదో పత్రికలో వచ్చాయి. అప్పటినుంచీ ఆమె ఉత్సాహం ఎక్కువైంది.

ఆవిడ ఇంట్లో కూచుని ఏవో రాస్తున్నప్పుడు, ఎవరైనా పలుకరించారో, వాళ్ళని తన 'మూడ్' చెడగొట్టారని విసుక్కుంటుంది. అందుకని ఇంట్లో ఆమె అంటే అందరికీ హడలే. ఆమె కూతురు, ఈ ఊళ్ళో, క్రిందటి సంవత్సరమే ఇంటరు ప్యాసయింది. నాలుగేళ్ళనుంచి కూతురు—పెళ్ళి చేద్దామని ఎన్నో ప్రయత్నాలు చేసింది. ఆమె ప్రయత్నాలన్నీ కొత్త పద్ధతిలో ఉంటాయి'' అని ఆగింది సావిత్రి.

సావిత్రి మాటలకు, వస్తూన్న నవ్వు ఆపుకుంటూ, శ్రీదేవి: ''ఏమిటా కొత్త పద్ధతులు ?'' అని అడిగింది.

''ఆమె ఉద్దేశంలో బాగా డబ్బున్నవాడూ, చదువుకున్నవాడూ, కట్నం—దమ్మిడీ తీసుకోకుండా, తన కూతుర్ని పెళ్ళి చేసుకోవాలి. ఆ అమ్మాయి పేరు రాణి. తన కూతురు చాలా అందగత్తె అని మీనాక్షమ్మ అభిప్రాయం. అందుకని కాలేజీలో ఎవరైనా గొప్పింటి కుర్రాడు ఆమెను ప్రేమిస్తాడేమోనని ఎదురుచూసింది కొంతకాలం. కాని ఆ చిహ్నాలేమీ కనిపించకపోయేసరికి, కుర్రాళ్ళు చాలా సిగ్గుపడుతున్నారనీ, రాణిలాంటి అందగత్తె కన్పించినా, తమ ప్రేమను వ్యక్తం చెయ్యలేక పోతున్నారనీ అనుకుంది.

వారికి కొంత ప్రోత్సాహం అవసరమని ఆమెకు తోచింది. రాణి ద్వారా, కాలేజీలో దర్జాగా తిరిగే అబ్బాయిల పేర్లు తెలుసుకొని వారిలో కొందర్ని తమ యింటికి ఆహ్వానించడం ప్రారంభించింది. ఆమాత్రం ప్రోత్సాహం లభించగానే కొందరు, రాణిముందు తమ ప్రేమ వెలిబుచ్చడం మొదలెట్టారు. కాని, వివాహ ప్రసక్తి వచ్చేసరికి, తమ ప్రేమ అంతటి అగ్నిపరీక్షకు నిలబడటం కష్టమని—ఒకరొకరే తప్పుకోవారంభించారు. కాని అందులో ఒకరిద్దరు కుర్రాళ్ళు, తాము తప్పక రాణిని వివాహం చేసుకుంటామని ఆమెకు హామీ ఇచ్చారట. వారితో, ఆమె, రాణిని బాగా చనువుగా తిరగనిచ్చి, సినిమాలకూ, బోటు—షికారులకు వెళ్ళనిస్తూండేది. ముఖ్యంగా కిశోర్ అని ఒక అబ్బాయితో, వ్యవహారం చాలా ప్రమాద పరిస్థితికి రావడం, తండ్రి డాక్టరు కాబట్టి, ఆలి కష్టం మీద సర్దుకోవడం జరిగిందట.''

''అయితే వాళ్ళిదరికీ పెళ్ళి చేసెయ్యలేక పోయారా ?''

''అలాగే చేద్దామనుకున్నారు. కాని ఇంతవరకూ జరిగిన తర్వాత వారికి తెలిసిన విషయమేమంటే, కిశోర్‌కి దమ్మిడీ ఆస్తి లేదనీ, కాలేజీలో అందరి వద్దా అప్పులు తీసుకొని, దర్జాగా ఖర్చు పెడతాడనీ, అతను వేసుకునే ఖరీదైన సూట్లు అతని స్నేహితులవే కాని అతనివి కావనీ, అందువల్ల అతనికి రాణి నివ్వదల్చుకోలేదట. మళ్ళీ ఎవడైనా డబ్బున్న అబ్బాయి దొరుకుతాడేమో నని చూశారు. కాని ఈ అమ్మాయిమీద ఎవరికీ అంత సదభిప్రాయం, ఈ ఊళ్ళో ఏర్పడలేదు.''

''ఇలా ఆ అమ్మాయిని తిరగనివ్వడంవల్ల, ఆ అమ్మాయే స్వతంత్రించి వివాహం చేసుకుంటేనో ?''

''ఆ అమ్మాయికి కూడా, డబ్బున్నవాడిని చేసుకుంటేనే లాభం ఉంటుందని తవిద బాగా నూరిపోసింది. అంతేకాక ఇక్కడున్నప్పుడే పురుషులతో స్వేచ్ఛగా తిరగడం అలవాటయింది ఆ అమ్మాయికి. క్రిందటి సంవత్సరం ఇంటరు ప్యాసై వాల్తేరులో ఆనర్సులో చేరి, అక్కడ కూడా ఈ అన్వేషణ సాగించిందట. నా స్నేహితురాలొకావిడ అక్కడనుంచి, ఈ రాణి గురించి ఒక ఉత్తరం రాసింది. రాణి, మరొక యువకుడూ, విశాఖపట్నం బీచిలో ఒకనాటి సాయంకాలం, చలిగాలికి మైమరచి తన్మయత్వంతో, వాస్తవిక ప్రపంచాన్ని విస్మరించి ప్రవర్తించడం మొదలెట్టారు. అది ఒక పోలీసు కానిస్టేబులు కంట పడిందట. అతను వారి ప్రవర్తన హద్దు మీరుతోందనీ, చట్టరీత్యా వారలా ప్రవర్తించడం తప్పనీ హెచ్చరించాడట. ఆ యువతీ యువకులు, ఏ నిషామీద నున్నారో, తమ తప్పు సర్దుకోకపోగా, ఆ కానిస్టేబిల్‌ని నానా మాటలూ అనడం ప్రారంభించారట. దానితో అతనికి కోపంవచ్చి, 'బోతల్ ఆక్టు' క్రింద వారిద్దరినీ, పోలీసు స్టేషనుకు తీసికెళ్ళాడట. పాపం! రాణి, ఒక రాత్రంతా స్టేషన్‌లో గడిపాక, మర్నాడు ఊళ్ళో ఎవరో, ఆ అబ్బాయికి తెలిసిన పెద్దవాళ్ళు వచ్చి, వారిమీద కేసు పెట్టనియ్యకుండా చేసి తీసికెళ్ళారట.''

''అబ్బా! చాలావరకూ వెళ్ళిందే !''

''అదే, మరి విచిత్రం. నీకూ, మీ శారదాదేవికి ఆవిడ సంగతి తెలియదు గాని, ఊళ్ళో అందరికి తెలుసు.''

''పోనీ, అంతవరకూ వచ్చిం తరువాతైనా ఆ అబ్బాయి పెళ్ళి చేసుకున్నాడా ?'' అని అడిగింది శ్రీదేవి.

''అబ్బే! ఆ అబ్బాయికి వివాహ వ్యవస్థలో నమ్మకం ఉండి ఉండదు. అందుకని ఆ తతంగాని కంగీకరించలేదు. అయినా రాణికి పెళ్ళికాదని సుబ్బాం బెంగపడకు. ఎవడో ఒక అమాయకుడు డబ్బుతో సహా దొరుకుతాడు. అప్పటికీ తెగించింది కాబట్టి, ఆమె కేమీ పరవాలేదు. కాని ఆమెవల్ల ఇతరులు దెబ్బతింటారు. చదువుకున్న అమ్మాయి ఇలా ప్రవర్తించడంవల్ల, ఆ అపఖ్యాతి చదువుకునే అమ్మాయి లందరిమీదా ఎంతో కొంత ప్రతిఫలిస్తుంది. దానివల్ల నిజంగా బుద్ధిమంతులైన అమ్మాయిలమీద కూడా అపోహలు బయల్దేరతాయి. అలాగే సంఘంలో కొందరు అభ్యుదయవాదులమని పేరు పెట్టుకొని, నైతికంగా దిగజారిపోతే— ఆ దెబ్బ అభ్యుదయవాదులైన వారందరిమీదా తగులుతుంది. కొన్నాళ్ళు ఎంతో కష్టపడి పోట్లాడితేనే గాని, ఆ అపోహలు పోవు. నైతిక విలువలు కాపాడుకోవడం చాలా అవసరం'' అంది సావిత్రి.

''నువ్వు చెప్పింది నిజం. కాని మీనాక్షమ్మ ఇటువంటి వ్యక్తి అని నాకు తెలియదు సుమా! శారదకూ, ఆమెకూ ఎలా స్నేహమైందో ? కాని, శారదకు ఆమెయందు అంత ఇష్టంలేదు. అయినా పాపం, అలాగే భరిస్తోంది.''

''ఏముంది! సాహిత్యం, సంగీతం మొదలైన వాటిలో ఇష్టం ఉండడంవల్ల ఇద్దరికీ స్నేహం కలిసింది. వ్యక్తిగతంగా ఇద్దరికీ హస్తిమశకాంతరం ఉండిఉండవచ్చు. అయినా శారదాదేవి మంచి మనిషి కాబట్టి ఊరుకుంటోంది'' అంది సావిత్రి.

కొద్దిసేపు ఇద్దరూ మౌనంగా ఊరుకున్నారు.

తరువాత సావిత్రి, శ్రీదేవి—చదువు గురించి అడిగింది. అప్పటికి శ్రీదేవి మెట్రిక్ పరీక్షలు వెలవోలలో ... ఉన్నాయి ... రాత్రిళ్ళు

చాలా గొడవ చేస్తూ ఉంటాడని, అందుకని చదువుకోవడం కష్టంగా ఉందని, పైగా చదివింది జ్ఞాపకం ఉండటంలేదని శ్రీదేవి అంది. సావిత్రి, ఏలాగైనా కష్టపడి చదవాలని, లేకపోతే తను ఇక్కడుండి చదివిస్తానని చెప్పి వెళ్ళిపోయింది.

11

శ్రీదేవి ఆ పెళ్ళిరోజులు కష్టపడి చదివింది. ఆమె మనస్సును కేంద్రీకరించడానికి ఎంతో కష్టపడేది. ఏరోజునైనా, ఎవరైనా ఆమె మనస్సుకు కష్టం కలిగే మాట అంటే, ఆ రోజంతా ఆమెకు చదువుఎక్కేదికాదు. క్రమంగా ఎంతో ధైర్యం తెచ్చుకొని, మళ్ళీ కష్టంమీద చదువుమీదకు మనసు మరల్చేది. ఆ రోజుల్లో, శారదా, సుందరమ్మలు ఆమెయెడల చూపించిన సానుభూతి, ప్రేమా ఆమెకెంతో ఉపకరించాయి. శారదవాళ్ళు అద్దెకున్న ఇంట్లోనే సుందరమ్మకూడా, కొడుకూ—కోడలితో అద్దెకుంది. సుందరమ్మ చాలా పురాణాలూ శాస్త్రాలూ తెలిసిన మనిషి. భర్త చిన్నతనంలో పోవడంవల్లా, బాగా ఆస్తి ఉండటంవల్లా, ఆమెకు విజ్ఞానం సంపాదించడానికి బాగా అవకాశం లభించింది. సదసద్వివేచనాశక్తి ఆమెకు బాగాఉంది. అందువల్ల, మంచి చెడుల గురించి ఆమె ఏమిచెప్పినా, శారదకూ, శ్రీదేవికీ వేదవాక్యం. ఆమె శ్రీదేవిని చదువుకోమని ప్రోత్సహిస్తూండేది. తరచూ, పరీక్షల కారణంవల్ల, శారద—ఇంటికి రాలేకపోయినా, శ్రీదేవి ఏదో ఒక సమయంలో రోజూ, తమ పెరటి గోడవద్దనుంచి శారదా, సుందరమ్మలతో అయిదు నిముషాలైనా మాట్లాడుతూండేది. లోకంలో సహృదయత్వం, ప్రేమా అనేవి మనిషికి ఎంతో బలాన్నిస్తాయి. శ్రీదేవికి, తన స్నేహితురాండ్ర అభిమానం, మనసుకు ఎంతో శక్తినిచ్చేది. పరీక్షల రోజుల్లో, సాయంకాలం స్కూలునుంచి రాగానే, శారదను పెరటి గోడవద్దకు పిల్చి, ఆ నాటి పరీక్ష తను ఎలా రాసిందో చెప్పేది. సుందరమ్మా, శారదా ఆమెను 'తప్పక ప్యాసవుతావు' అని ప్రోత్సహిస్తూండేవారు.

శ్రీదేవి పరీక్షలయిపోయాయి. ఒకనాడు సావిత్రి శ్రీదేవిని తన యింటికి రమ్మని కబురు పంపింది. పరీక్షలయిన దగ్గర్నుంచీ, సావిత్రి తన యింటికి రాలేదని, శ్రీదేవి అనుకుంటూఉండగా ఈ కబురందింది. శ్రీదేవి, సావిత్రి—ఇంటికి వెళ్ళేసరికి, సావిత్రి హాల్లో కూచుని ఉంది.

"రా! శ్రీదేవీ! రా! నిన్నుచూడాలని రెండురోజుల బట్టి కొట్టుకు పోతున్నాను. మరోకవారం రోజుల్లో రిజల్ట్సు వస్తాయి. నువ్వు తప్పక ప్యాసవుతావు." అని అంటూ సావిత్రి సోఫాలో తనప్రక్కన శ్రీదేవిని కూర్చోబెట్టుకుంది.

"నువ్వు ఎందుచేత ఇంత ఇలాగ చిక్కిపోయావ్," అని అడిగింది శ్రీదేవి. సావిత్రి చాలా చిక్కిపోయింది. అసలే ఆమె సన్నగా ఉంటుంది. దాంతో ఆమె చిక్కిపోవడంతో ఎముకలు కన్పించసాగాయి. కళ్ళు మరీ లోతుకు పోయాయి.

"దానికి కారణం ఏం చెప్పమంటావ్ ? నాకు పెళ్ళికాలేదని మాఅమ్మ, నాన్నకు దిగులు, వాళ్ళలా దిగులుపడుతున్నారని నాకు దిగులు! మనం ఎన్నో కబుర్లు ఆదర్శాలగురించి చెప్పొచ్చు గాని, క్రియకు వచ్చేటప్పటికి, స్త్రీకి వివాహం చాలా ముఖ్య మనుకుంటారు."

మా పాప

అద్దేపల్లి విజయలక్ష్మి

వెన్నెలల వెలుగులే
చల్లనై తెల్లనై
ఇల్లెల్ల నిండనే
ఏమాయెనమ్మా!
చిన్ని మా పాపాయి
చిఱుపెదవి చివరలో
వరహాల చిఱునవ్వు
గారలి మెఱసినదేమొ!
చిలుక పలుకులలోన
చిలుకరించిన తీపి
ఇల్లెల్ల క్రమ్మనే
ఏమాయెనమ్మా!

చిలిపి మా పాపాయి
బిలిబిలి పలుకులలో
పులకరించిన తేనె
కులికి ఒలికినదేమొ!
నా మేనిలో నున్న
నరనరమ్ములలోన
అమృత వాహినులిట్లు
అలరించు నేమమ్మ?
గట్టిగా పాపాయి
కౌగలింతల బోలి
చెక్కిలిని ముద్దాడి
సొక్కిపోయితి నేమొ!

శ్రీదేవి

సావిత్రి చాలా నీరసంగా ఉంది. ఆమె చాలా జబ్బు పరిస్థితిలో ఉంది. శ్రీదేవితో చెప్పి మనస్సు నొప్పించడం ఆమె కిష్టంలేదు. అయినా, శ్రీదేవికి చెప్పి, మాట్లాడితే ఆమెకు కొంత తృప్తి! "పెళ్ళి చేసుకోకూడదూ ?" అంది శ్రీదేవి.

"పిచ్చిపిల్లా!" అంటూ నవ్వింది సావిత్రి. ఆ నవ్వులో విషాదంపాలే ఎక్కువగా కన్పించింది శ్రీదేవికి. "నీ కో సంగతి చెప్పనా, నా పెళ్ళి ఎప్పుడో అయిపోయింది..... నీకు ఆశ్చర్యంగా ఉంది కదూ .... అవునులే పాపం! నీ కా సంగతి నేను చెప్పలేదుగా!...జలీల్ ఒకనాడు గోదావరి—లంకలో ఏం చేశాడో తెలుసా! ఎక్కడెక్కడివో కొన్ని పువ్వు లేరుకువచ్చి, ఒక మాల కట్టి నా మెళ్లో వేశాడు. నా చెయ్యి పట్టుకుని 'నువ్వు నా భార్యవి!' అన్నాడు. నేను కూడా అతని మెళ్లో ఆ మాలే వేశాను .... అంటే పెళ్ళయినట్లేగా! .... ఎందుకలా తెల్లపోతావు ? నేను పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నానా ? .... లేదమ్మా! .... లేదు! .... నాకు దుఃఖం ఎక్కువగా వస్తే ఎవరితో చెప్పుకోను ? ... ఎవరితో చెప్పుకోను చెప్పు! నువ్వు బాధపడతావేమోనని ఇన్నాళ్ళు నేను చెప్పలేదు .... నాలా నా మనసులో దాగిన విషయాలన్నీ బయటకు వస్తున్నాయి .... నేను వెళ్ళిపోతున్నాను. మళ్ళీ మనం కలుసుకుంటామో, లేదో .... నా బాధంతా నీతో చెప్పుకోవాలని అనిపించింది. జలీల్‌కు నా సర్వస్వం అర్పించాను. ఇక నాలో ఏమీ లేదు. నన్ను అతనినుండి అతి ఘోరంగా విడదీశాడే, భగవంతుడు. అది న్యాయమేనా ? .... జలీల్‌నేలా మర్చిపోతాను .... నా మనసులో ఎంత బాధగా ఉందో ఎవరికి తెలుసు. .... నీకు తప్ప ఎవరికి తెలుసు .... చెప్పమ్మా .... చెప్పు....నేనే పాపం చేశాను ?" అని శ్రీదేవి—భుజంమీద మొహం పెట్టుకొని, సావిత్రి వలవలా ఏడ్చేసింది. సావిత్రి అలా ఎందుకు ఏడ్చిందో శ్రీదేవికి అర్థంకాలేదు. ఒకనాడు తనకు ఎంతో ధైర్యం చెప్పిన వ్యక్తి ఇవాళ ఎందు కిలా ఏడుస్తోంది ? "ఎందుకక్కా? అంత బాధ పడుతున్నావు! నువ్వన్నీ సంగతులు తెలిసినదానివి. బాధపడి ప్రయోజన మేముంది ? గతించిన రోజులూ, గతించిన వ్యక్తులూ తిరిగి రావటం ఉందా!" అని శ్రీదేవి సావిత్రిని ఓదార్చింది. సావిత్రి—కళ్ళనీళ్ళు తుడిచింది.

"లేదు శ్రీదేవమ్మా, ఒక్కొక్కప్పుడు ఆపుకో లేక అలా ఏడ్చేస్తాను" అని సావిత్రి కన్నీళ్ళు తుడుచుకొంటూ, "జీవితంలో ప్రేమంటే ఏమిటో చవిచూశాక, అది లేందే బ్రతకటం కష్టం! ఇన్నాళ్ళా, నే నెంతో గంభీరంగా ప్రవర్తిస్తూ, నన్ను నేను మోసపుచ్చుకున్నాను. శరీరంలో గాయం మానుతుంది గాని, హృదయంలో గాయం మానదు. ఎన్నో రకాల చికిత్సల్ని ప్రయత్నించాను. కాని ఒక్కటే ఆ గాయాన్ని మాన్ప లేకపోయింది" అని ఆగింది.


"అయితే ఎక్కడికి వెళ్దామనుకుంటున్నావు ?"

"మదనపల్లి; ఇక్కడ డాక్టర్లు కొంత ప్రయత్నించి చూశారు కానీ లాభం లేకపోయింది."

"ఏమిటీ! మదనపల్లా! అయితే నీ జబ్బు ... ?"

"అవును! క్షయ! అందుకు నువ్వేం విచారించకు."

"అక్కా! నే నధైర్యపడతానని అలా అంటున్నావా ?" అని శ్రీదేవి కన్నీరు కార్చసాగింది. సావిత్రి, శ్రీదేవి నేమీ బాధపడవద్దనీ, తను మర్నాడు మదనపల్లి వెళ్తున్నాననీ, శ్రీదేవిని పెద్ద చదువులు చదవమనీ, చెప్పి శ్రీదేవిని ఇంటికి పంపేసింది. మర్నాడు సావిత్రి మదనపల్లి వెళ్ళిపోయింది. రెండు రోజులు శ్రీదేవి, సావిత్రి కోసం చాలా బాధపడింది.


వీడని సమస్య...?
కాఫీని సేవించి
సమస్యను పరిష్కరించండి
మీకు ఉల్లాసం ఉత్తేజం కలిగించే కాఫీ యిదే... కాఫీ లాంటిది మరొక పానీయము లేదు ... వెచ్చనిది, స్నేహపూర్వకమైనది. ఎవలేని దాని సువాసన సంపూర్ణ ఆనందాన్నిస్తుంది. త్రాగదలచు కొన్నపుడల్లా కాఫీనే త్రాగండి.
మీ మనస్సు ఎలా వున్నప్పటికీ
కాఫీ తృప్తినిస్తుంది
మంచి కాఫీని తయారుచేయడం అతి తేలిక. ఉచిత కరపత్రం కోసం మాకు వ్రాయండి.
మీకు ఏ భాషలో కరపత్రం కావాలో మాకు వ్రాయండి.
COFFEE BOARD
కాఫీ బోర్డు,
బెంగుళూరు.

శ్రీదేవి

నాలుగో రోజున ఉదయం పేపర్లో పరీక్షా ఫలి తాలు ప్రకటించబడ్డాయి. శ్రీదేవి మెట్రిక్ సెకండ్ క్లాసులో ప్యాసయింది. విశ్వేశ్వరరావుగారు మొట్టమొదట పేపర్లో శ్రీదేవి నంబరు చూసి, లోపలున్న శ్రీదేవిని పిల్చి, "నువ్వు ప్యాసయ్యావే!" అని చెప్పారు. వెంటనే శ్రీదేవికి ఆశ్చర్యానందాలు ఒక్కసారిగా కలిగాయి. "ఏదీ ! నేను చూస్తాను" అంటూ పేపరు తీసుకుని, తన నెంబరు చూసు కొంది. వెంటనే పెరట్లో గోడవద్దకు పరిగెత్తింది.

"ఏమండోయ్ శారదగారూ ! నేను ప్యాస య్యాను" అని, తన పిలుపు విని గోడవద్దకు వచ్చిన శారదతో అంది. శారద ముఖం సంతో షంతో నిండిపోయింది. "ఆహా ! ఫలితాలు వచ్చాయా ? బావుంది. చాలా సంతోషం ! ..... ఉండండి, ఒక్క నిముషం—" అంటూ శారద ఇంట్లోపలికి వెళ్ళింది. ఆ సమయానికి శారద భర్త కూడా ఇంట్లో ఉన్నారు. ఆయన కూడా గదిలోంచి బయటకు వచ్చి "ఏమమ్మా ! పరీక్ష ప్యాసయ్యావా ?" అని అడిగితే, శ్రీదేవి "అవునండీ, సెకండ్‌క్లాసులో ప్యాసయ్యాను" అంది. ఇంతలో లోపల్నించి ఒక గ్లాసెడు కాఫీ తెచ్చి, "ఇది పుచ్చుకోండి" అంటూ శారద, శ్రీదేవి కిచ్చింది.

"ఇదేమిటండీ ! నేను మీకు టీపార్టీ చెయ్యాలి గాని, మీరు నాకు కాఫీ ఇస్తున్నారేమిటి ?" అంది శ్రీదేవి నవ్వుతూ.

"మీరు అంత కష్టపడి పరీక్ష ప్యాసైనందుకూ, నాకు ఇంత మంచి శుభవార్త తెచ్చినందుకూ" అంది శారద.

"నిజమేనండీ ! చాలా కష్టపడి చదివాను. ఫలి తాలు వచ్చేదాకా, ప్యాసవుతానో లేదో అని బెంగగానే ఉంది."

శారద—భర్త, "చాలా సంతోషమమ్మా! నువ్వు ఇంకా ఇలా, ఎన్నో పరీక్షలు ప్యాసవాలని ఆశీర్వ దిస్తున్నాను." అన్నారు.

శ్రీదేవి వినయంగా తన కృతజ్ఞత తెలిపిన్నాక, ఆయన లోపలికి వెళ్ళిపోయారు. సుందరమ్మ కూడా వచ్చి, "ప్యాసయ్యావా ? చాలా సంతోష మమ్మా" అంది. శ్రీదేవి నవ్వుతూ, "చిన్న పిల్లలా, పరీక్ష ప్యాసయ్యానని ఎలా గంతులేస్తు న్నానో చూశారా ?" అంది. దానికి సుందరమ్మ "చిన్నపిల్లవు కాక, ఏమంత పెద్దదానివి. నీ యీడువా ళ్ళెంతమంది కాలేజీల్లో చదువుకోటంలేదు ?" అంది. శ్రీదేవి "అయితే నన్ను కూడా కాలేజీలో చేరమంటారా ?" అని అడిగింది.

"తప్పకుండా చేరాలి !" అంది సుందరమ్మ. ఇంతలో పనిమనిషి వచ్చి, శ్రీదేవిని, అనసూయమ్మ పిలుస్తోందని చెప్పింది. వెంటనే శ్రీదేవి "ఇంకా మా అమ్మకైనా చెప్పకుండా, మీ యిద్ద రికీ చెప్పాలని వచ్చానండోయ్ ! మళ్ళీ కుర్యాస్తాం కలుస్తా" అని చెప్పి తను ఇంట్లోకి వెళ్ళిపోయింది. ఆమె ఇంట్లోకి వెళ్ళిపోయాక, సుందరమ్మ, "అమాయకురాలు !" అని, శారదతో అంది. శారద, "వాళ్ల వాళ్ళు కూడా చాలా సంతోషిస్తారు గాని, మనకి మరీ సంతోషంగా ఉంది కదండీ." అంది. దానికి సుందరమ్మ "అవును. ఆమె హృదయం అంత మంచిది" అని అంది. వా రిద్దరూ తమ ఇళ్లలోకి వెళ్ళిపోయారు.

(సశేషం)

...స్తుంది. అందుకోసం ఏం చేయటానికైనా సిద్ధంగా ఉండేది తను. అతను ఎక్కడికి రమ్మంటే అక్కడికి, ఎండనక వాననకుండా వెళ్ళడానికి సిద్ధంగా ఉండేది తను .....

బయట వర్షపు హోరు ఎక్కువయింది. దానికి తోడు గాలి కూడా తీవ్రంగా వీస్తోంది. ఆ గాలి తాకిడికి కిటికీ రెక్కలు టపటపా కొట్టుకుంటు

వర్షం కురిసిన రాత్రి

20-వ పేజీ తరువాయి

న్నాయి. సుశీల వెంటనే వాటిని మూసేసింది.

శ్రీహరి దగ్గరనుంచి ఆరోజే వచ్చిన ఉత్తరాన్ని మళ్ళీ చదవాలనిపించింది సుశీలకు. తను శ్రీహరిని ప్రేమించిన సంగతి అతనికి తెలిసి ఉంటే, అతను ఒప్పుకునేవాడేమో! కాని అలా చేయడానికి తన స్వాభిమానం అడ్డు వచ్చింది. ఒకవేళ తన నిరాకరింపు విని అతను పెళ్ళి చేసుకుని ఉంటే జీవితాంతం వరకు తనను "వంచకురాలు" అని ఎత్తిపొడిచేవాడేమో! అలా జరగకపోవడం కూడా మంచిదే అయింది.

బీరువాలో ఒక మూలగా పుస్తకాల చాటున దాచిన ఉత్తరం తీసుకుందామని వెళ్ళింది సుశీల. మాధవరావు ఇంకా గుర్రుపెడుతూనే ఉన్నాడు. అతను కప్పుకున్న దుప్పటి అస్తవ్యస్తమై అతని కాళ్ళక్రింద పడిఉంది.

ఇదే స్థానంలో శ్రీహరి గనుక పడుకుని ఉంటే, ఎంతో ప్రేమతో మెల్లిగా దుప్పటి కప్పేది తను. అలా కప్పేటప్పుడు అతనికి హఠాత్తుగా మెలకువ కలిగి నన్ను అమాంతం .... ఛీ! మళ్ళీ అదే ఆలోచన.

సుశీల బీరువా తెరిచింది. ఆ చప్పుడుకు మాధవరావు నిద్రనుంచి మేలుకొన్నాడు.

"సుశీ! చెబుతుంటే వినిపించదూ? ఇప్పటిదాకా, చదివిన పుస్తకాలు సరిపోలేదనా, ఇంకా అందులో నుంచి తీస్తున్నావ్? ముందు లైటార్పి పడుకుంటావా లేదా? లైటు వెలుగుతూంటే నాకు నిద్రపట్టదని నీకెన్నిసార్లు చెప్పాను?"

సుశీల మారు మాట్లాడలేదు. స్తంభించిపోయి అలా నిలబడిపోయింది.

మాధవరావు లేచి కూర్చున్నాడు.

"ఇంకా డిగ్రీదాకా చదువుకుని ఉంటే, మరెంత ఎక్కువ చూపించేదానివో? ఊఁ .... ఇహ చాల్లే! రేపు చదువుకుందువుగాని ఇప్పుడు వచ్చి పడుకో!" కోపంగా అన్నాడు మాధవరావు.

సుశీల కోపం పట్టలేకపోయింది. బీరువా తలుపులు "ధఢేలు"మని మూసి బిగ్గరగా అంది:

"అవును, నేను ఎలాగైనా డిగ్రీ తెచ్చుకునేదాన్ని. కాని నా దురదృష్టంవల్ల ఈ కొంపలో పడి ఏడవాల్సొచ్చింది."

"ఓహో! అలాగా!! అయితే మరి నన్నెందుకు పెళ్ళి చేసుకున్నావు?" ఆమెను ఉడికించాలని అడిగాడు మాధవరావు.

"ఆ ప్రశ్న అడగడానికి మీకు నోరెలా వచ్చిందండీ. చేయవలసిందంతా మీరే చేసి, ఇప్పుడు ఏమీ ఎరగనట్లు అడుగుతున్నారా?" సుశీల మరింత రెచ్చిపోయి అంది.

"నేనేం చేశాను? పోనీ అప్పుడు నా వెంట వచ్చావే అనుకో! దానికి నువ్వెందుకు ఒప్పుకున్నావు? నీ ఇష్టం లేకుండా బలవంతంగా నేనేమీ చెయ్యలేదే? ఆ తరువాత కూడా నేను చేసిన తప్పునకు నిన్ను పెళ్ళాడలేదా? నిన్ను మోసం చేశానా? నువ్వే ఆలోచించి చూడు." ఏకధాటిగా మాట్లాడాడు మాధవరావు.

సుశీల ఇహ భరించలేకపోయింది. ఎన్నాళ్ళనో తన మనసులో అణచుకున్న కోపం ఒక్కసారిగా వెళ్ళగక్కింది.

"ఏమిటి? నేను ఒప్పుకున్నానా? ఎందుకండీ ఇలా అబద్ధాలాడుతారు.? ఏమీ తెలియని నన్ను మీ వెంట తిప్పుకుని, తీయని కబుర్లతో నన్ను మభ్యపెట్టి నా మనసు లొంగేలా చేసి నన్ను మోసం

లేకాదు. కాదు! నన్ను నిలువునా గాయం చేశారు. నా హృదయంలో నిప్పు పెట్టారు.”

సుశీల మాటలు సిన్నిమాటలుగా తోచాయి మాధవరావుకు. జవాబేమీ చెప్పకుండా పక్కన కన్పేశాడు. సుశీలకు ఆతనిమీద చెప్పలేనంత అసహ్యము కలిగింది.

ఆమె మౌనంగా పెదవులు బిగబట్టి నిలబడి ఉండడం చూసి జాలిగా ఓదారుస్తున్నట్టు ఇలా అన్నాడు మాధవరావు:

“అయిందేదో అయిందిలే! ఇప్పు డవన్నీ ఎందుకు? నేను నిన్ను ప్రేమించడంలేదని ఎప్పుడూ అనలేదే?”

“మీ ప్రేమకోసం ఎవరు మొహంవాచారు? ఎవడిక్కావాలి మీ ప్రేమ?” సుశీల కోపం ఇంకా తగ్గలేదని ఆమె గొంతే స్పష్టం చేస్తోంది.

“అట్లయితే నానుంచి ఇంకేం కావాలి నీకు? చెప్పు సుశీ! ఏం కావాలి?” కొంటెగా ప్రశ్నించాడు మాధవరావు.

“మాటలతో ఎందు కిలా బాధపెడుతున్నారు నన్ను? ఒక్కసారిగా చంపెయ్యగూడదూ? పీడా విరగడయిపోతుంది. పోనీలెండి. నాదే తప్పు. నేనే చెడ్డదాన్ని. నేనే మీవెంట బడ్డాను. మిమ్మల్ని ప్రాధేయపడ్డాను. సరా?” సుశీలకు దుఃఖం పొంగి వచ్చింది. గబగబా వెళ్ళి కుర్చీలో కూలబడి టేబిలు మీద తల పెట్టుకుని వెక్కివెక్కి ఏడవసాగింది.

మాధవరావు మొహం చిట్లించుకుని చూశాడు ఆమెవైపు. తరువాత “ఏడు, బాగా ఏడు. నాకేం?” అన్నాడు.

గదిలో సుశీల సన్నగా ఏడుస్తున్న చప్పుడు తప్ప మరే శబ్దమూ లేదు. మాధవరావు కేం చేయాలో తోచలేదు. లేచి భార్యదగ్గరికెళ్ళి ఆమె తల నిమర సాగాడు నెమ్మదిగా. వెంటనే తోక త్రొక్కిన త్రాచులా కస్సుమని లేచి అతన్ని దూరంగా నెట్టేసింది సుశీల. మాధవరావు పొంగివస్తున్న కోపాన్ని అణచుకుని “కోపం తగ్గాక నువ్వే వస్తావులే!” అనేసి మళ్ళీ వెళ్ళి పడుకున్నాడు.

దూరంగా ఒక్క ఉరుము ఉరిమింది. సుశీలకు వెంటనే ఒక ఆలోచన తట్టింది. ఏడుపు ఆపి, ఒక కాగితం తీసుకుని శ్రీహరికి ఉత్తరం వ్రాయసాగింది.

“శ్రీహరిగారికి,

మిమ్మల్ని “ప్రియమైన” అని సంబోధించే హక్కు లేదు నాకు. దాన్ని పోగొట్టుకున్నా నెప్పుడో. మీరు పంపిన అభినందనలు నాలో తీరని ఆవేదనను కలిగించాయి. “మీ దాంపత్య జీవితం ఆనందమయం కావాలి” అని వ్రాసి, నా హృదయాన్ని ఎందు కింత బాధపెడుతున్నారో నా కర్థం కావడంలేదు. మాధవరావును నే నసలు ప్రేమించలేను. ఆ సంగతి మీకు తెలిసుండీ కూడా మీ రిలా వ్రాయడం న్యాయమేనా? “అతన్ని ప్రేమించలేనప్పుడు వివాహ మెందుకు చేసుకున్నావు?” అని మీ రడగవచ్చు. దానికి జవాబు మీతో కాక మరెవరితో చెప్పుకోను?

మీరు క్రిందటి వేసవి—సెలవల్లో ఇక్కడికి వచ్చినప్పుడు నేను మిమ్మల్నొక ప్రశ్న అడిగాను గుర్తుందా?

“ఇప్పటికీ నన్ను ‘బాగా ప్రేమిస్తున్నావా’ అనుకుంటున్నారా గాని, నన్ను తప్పకుండా పెళ్ళాడు తారా?” అని.

దానికి మీరేమన్నారో తెలుసా? నన్ను ప్రేమగా దగ్గరకు తీసుకుని “ఆ సంగతి ఇప్పుడే ఎలా చెప్ప మంటావు? నువ్వింకా కాలేజీలో చదువాలి! అప్పుడు కదా ఆ ఆలోచన?” అన్నారు. పైగా నా పెద్దమ్మాలు చదువు పూర్తికాగానే కాకినాడలో ఉన్న మా పిన్నిగారింటికి మకాం మార్చి, మీరున్న కాలేజీలోనే చేరమన్నారు! గుర్తుందా?....

...... ఆ తరువాత మళ్ళీ మీరు కాకినాడ వెళ్ళిపోయారు. మీ దగ్గరనుండి ఉత్తరాల కోసం ఎదురు చూసి, చూసీ నా కళ్ళు కాయలు కాచాయి. మన సులో చెప్పలేని బాధ. మీరు నన్ను మోసం చేస్తారేమోనని భయం .... అవన్నీ ఇప్పు డెలా వ్రాయను?


ఆ తరువాత మా రిజల్టు వచ్చింది. నేను పరీక్ష తప్పాను. పరీక్ష ప్యాసవుతే కాకినాడ వచ్చి మిమ్మల్ని కలుసుకోవచ్చునన్న ఆశ కూడా నిరాశే అయింది. అప్పటికే నేను గర్భిందాల్చాను. మీకు రెండు ఉత్తరాలు వ్రాసినా మీరు ఏ కారణం వల్లనో జవాబు వ్రాయలేదు. అప్పటి నా పరిస్థితే విచిత్రంగా మారిపోయింది. ఏం చేయడానికీ పాలు పోలేదు. ఆ సమయంలోనే మీకు అన్ని సంగతులు ఉన్నదున్నట్టు వ్రాసిఉంటే ఈనాడు ఇలా ఉండ వలసిన గతి పట్టకపోను. కాని .... అలా చేయ డానికి సిగ్గు, అభిమానం అడ్డు తగిలాయి. నాకు నేనుగా మిమ్మల్ని ప్రాధేయపడడానికి నా మన సొప్పలేదు. నేను నిర్మించుకున్న గాలిమేడలు ఆ క్షణంలోనే కూలిపోయాయి. ప్రపంచమే శూన్య ముగా తోచింది. ఒకరోజు హఠాత్తుగా ఒక ఆలోచన తట్టింది. ఫలితం ..... మాధవరావుతో పెళ్ళి.


మాధవరావు మా కుటుంబంలోని వాళ్ళందరికీ కావలసినవాడు. చిన్నప్పటినుంచీ నా వెంట తిరుగుతూ, నన్ను పెళ్ళి చేసుకోవాలని ఉవ్విళ్ళూరుతుండేవాడు. నేను “ఊఁ” అనడమే తడవుగా అతనితో నా పెళ్ళి జరిగిపోయింది. నా గొయ్యి నేనే తవ్వుకున్నట్లయింది. నా జీవితంలో ఏమాత్రం సుఖశాంతులు లేవు. అంతా శూన్యం! అంతే కాకుండా, నా భర్తకు మోసంచేసి, మోసపు బ్రతుకు బ్రతుకాల్సొస్తోంది. పాపం! అతను అమాయకుడు. నేను చెప్పిన విషయం నిజమే నను కున్నాడు. తనవల్లనే పొరపాటు జరిగిం దనుకున్నాడు. కాని అతనెంత మంచివాడైనా, అతని మొహం చూస్తేనే నాకు అసహ్యం, కోపం కలుగుతవి. నాకు త్వరలో చావొస్తేనన్నా బాగుంటుంది. ఇంతకుమించి మరేమీ వ్రాయలేను.

మీ ....”

తరువాత ఇక వ్రాయలేక పోయింది సుశీల. దుఃఖం పొంగివచ్చింది. రెండు చేతులతో మొహం కప్పుకుని టేబిలుమీద ఒరిగిపోయింది. అంత వరకూ బిగపట్టిన కన్నీళ్ళు టొటటొట రాల సాగాయి.

అయితే ఇష్టం కనుక్కుంటే ఉంది. ★





దేశదేశాల్లో వనస్పతి వాడబడుతోంది!

వనస్పతి మరియు అటువంటి జిడ్డు పదార్థములు ప్రపంచమంతటా — జీవన ప్రమాణములు ఉన్నత స్థాయిలోగల దేశములలోకూడా — వాడబడుతున్నాయి. డెన్మార్క్, హాలెండ్ మరియు అమెరికావంటి వెన్న సమృద్ధిగాగల దేశములలో కూడ ఈ జిడ్డు పదార్థములకు, పాలనుండి లభించే జిడ్డు పదార్థములకంటె ఎక్కువ గిరాకీ ఉంది.

వనస్పతి మరియు అటువంటి జిడ్డు పదార్థములు ప్రపంచమంతటా వాడబడుతున్నాయి!

వనస్పతి తయారు మొదలవక ముందు ప్రపంచమంతటా పాల జిడ్డు పదార్థములు, జంతు క్రొవ్వు మరియు శాక నూనెలుమాత్రమే వంటకు వాడబడే జిడ్డు పదార్థములుగా ఉండేవి. జంతు క్రొవ్వు మరియు పాల జిడ్డు పదార్థములు కావలసినన్ని లభించేవికావు. నూనెలు, ద్రవరూపములో ఉండుటచే ఇబ్బందిగా ఉండడమే కాకుండా వాటిలో ఎన్నో మలిన పదార్థములు ఉండేవి. మరియు విటమినులు ఉండేవికావు. అందువలన తక్కువ ధరదైన, పోషకమైన, పేరుకొన్న వంటకువాడే జిడ్డు పదార్థమునకై ప్రపంచమంతటా పరిశోధనలు జరుపబడ్డాయి. వాటి ఫలితముగా కనుగొనబడ్డదే వనస్పతి!

శాక నూనెను శుద్ధికరించి, వాసనతీసివేసి, హైడ్రోజెన్ చేర్చి మరియు దానికి విటమినులు చేర్చి, తయారు చేసినదే వనస్పతి. శుద్ధికరించుటవలన ముతక శాక నూనెలలో ఎల్లప్పుడూ ఉండే బంకమన్ను, దుమ్ము, 'ఫ్రీ ఫేటీ ఆసిడ్స్' మరియు రంగు తీసివేయబడతాయి. వాసనను పోగొట్టు పద్ధతివలన చెడ్డ వాసన మరియు చెడ్డ రుచి తీసివేయబడతాయి. హైడ్రోజెన్‌ను చేర్చుటద్వారా ద్రవ రూపములోనున్న నూనె పేరుకొంటుంది. మరియు ఎక్కువ కాలము పాడవకుండా ఉంటుంది. విటమినులను కలుపుటవలన వనస్పతి శాక నూనెలకంటే పోషణలో ఎక్కువ శ్రేష్ఠమైనదిగా, అతి శుద్ధమైన పాల జిడ్డు పదార్థములతో సరి సమానమైనదిగా అవుతుంది.

వనస్పతి తక్కువ ధరదైన, పేరుకొన్న వంటకు వాడే జిడ్డు పదార్థమేకాక, ఒక శ్రేష్ఠమైన ఆహార పదార్థము కూడా! సమ కొలతలలో తీసుకొంటే, గోధుమ లేక బియ్యము కంటె వనస్పతి 2½ రెట్లు ఎక్కువ పోషణను ఇస్తుంది. ఇంకా, అది కార్ఖానాలో తయారైనప్పుడువలె శుద్ధముగా, తాజాగా, పోషకవంతముగా మీకు లభిస్తుంది. వనస్పతి ప్రతి గ్రాములో పెరుగుదలను కలిగించే ధర్మము మరియు కంటికి రక్షణ కలిగించే విటమిను 'ఎ' పుష్కలముగా ఉంది.

ఇంకా వివరములకు ఈ ఎడ్రసుకు వ్రాయండి:

ది వనస్పతి మ్యాన్యుఫేక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా
ఇండియా హౌస్, ఫోర్ట్ స్ట్రీట్, బొంబాయి-1

JWT-VMA-4037

వయసు పెద్దది. తనొక్కడనే యేమిటి, ఒంటరిగా ఉన్న తనతోటివాళ్లంతా అలాగే ఉండేవాళ్లు. ఆ రోజు లిక రావనుకున్నాడు అప్పన్న; ఇంతలో యుద్ధంవచ్చింది. బాంబులు పడగానే రంగంనుంచి మూటా—ముల్లె కట్టుకొని అందరితోబాటు దేశానికి తిరిగి పరుగెత్తుకొచ్చాడు. ఇంటికి వచ్చేవరికి నాన్న చచ్చిపోయాడు. ముసల్ది మంచం పట్టేఉంది. అప్పటినుంచే కష్టాలు ఎడతెరపిలేకుండా వచ్చాయి. ఇప్పుడిప్పుడు కదా, ఏదో కాస్త తెరపిన పడ్డట్టు అనిపిస్తున్నది. ఆ యేడే రెండోవాడికి జబ్బు చేసింది బంగారంలా ఉన్న కుర్రాడికి. ఏమిటో తన గురించే కలవరించేవాడుట. నాన్న అది తెప్తాడు, ఇది తెప్తాడు అని. వాణ్ణి తలుచుకుంటే గుండె చెరువై పోతుంది. వాడి తెలివి, వాడి చురుకుదనం ఎలా మరచిపోవడం. పెద్దాసుపత్రిక్కూడా తీసుకెళ్లాడు. జబ్బు ముదిరిపోయింది; యిన్నాళ్లు ఏం చేస్తున్నావని కేకలు వేశారు డాక్టర్లు. ఆస్పత్రిలోనే ప్రాణం వదిలాడు రంగడు. చచ్చిపోయేదాకా మాట్లాడుతూనే ఉన్నాడు. "నాన్నా! నాకు బాగవుతుందికదూ, పెద్ద డాక్టేరు ఏమి చెప్పారు నాన్నా" అని అడిగేవాడు. నాకు బాగైతే, నాను సదువుకొంటాను నాన్నా, అల్లరిసెయ్యను" అనేవాడు. వాణ్ణి బతికించమని డాక్టర్లందరికీ మొక్కేడు. సింహాద్రి—అప్పన్నకి మొక్కేడు. దేవుళ్లందరికీ మొక్కేడు. దేవుడు కనికరం చూపెట్టలేదు. తీసుకుపోయాడు తన దగ్గరకి. వాడి మాటలు, వాడి ఆటలు తలుచుకొంటే కడుపు తరుక్కుపోతుంటుంది యిప్పటికీ. తనకి, ధైర్యంచెప్పే రత్తమ్మే కుప్పకూలిపోయింది వాడి చావుతో. ఇంతకీ వాడు తన కడుపున పుట్టాల్సినవాడుకాదు. ఏ ఆఫీసరు ఇంట్లోనో పుట్టి గొప్పవాడు కావలసినవాడు. తన కెలా దక్కుతాడు. ?

"రిక్షాతాతా! ఏమిటి ఆలోచిస్తున్నావ్? బడి వచ్చేసింది. ఆపు" అని పిల్లలు గొడవచేసేవరకూ ఎక్కడున్నాడో తనకే తెలియదు. నెమ్మదిగా రిక్షా ఆపి, బళ్లోకి పరుగెత్తుతున్న పిల్లల్ని చూసి కళ్లు తుడుచుకొన్నాడు.

*　　*　　*

అప్పుడే వచ్చింది విజయనగరం—బస్సు. బస్సులోంచి దిగిన యిద్దరు కుర్రాళ్లని ఎక్కించుకొని తొక్కుతున్నాడు రిక్షా. మంచి హైలావచ్చీమలో ఉన్నారు కుర్రాళ్లు. ఊరికే తెగ—వాగుతున్నారు. "ఏం తాతా! ఇంత నెమ్మదిగా తొక్కుతున్నావ్; ఇలాఐతే యివాళ మా ఫిణివెస్ అయినట్లే; కాస్త త్వరగా పోనియ్" అంటున్నారు. ఎక్కడ ఏ సినిమాలు ఆడుతున్నాయో, ఒకటే ప్రశ్నలు వేస్తున్నారు. ఇప్పటి కుర్రాళ్లలాగా యీ సినిమాల గొడవ తనకి తెలీదు. అందులో యీ హిందీ— సినిమాల సంగతి మరీను. వాళ్లు వినుక్కొంటున్నారు. మధ్యలో ఆపి ఒక హోటల్లో దూరారు. బయట వాళ్లకోసం కాచుకొనిఉన్నాడు. ఒకోసారి తలుచుకుంటే, కొంపా గోడీ వదులుకొని విశాఖపట్నం ఎలా వచ్చాడో తనకే ఆశ్చర్యంగా ఉంటుంది. ఈ పట్నంలో రెక్కలు విరుచుకొని కష్టపడాల్సిన రాత వుంటే ఎలా తప్పుతుంది ? అప్పులవాళ్ళ పోరుపడలేక వచ్చాడు. ఏదో బాపుకొందామని యీ ఊళ్లో. ఏదో కాస్త వెనకేసి మళ్లీ ఊరి కెళ్లి తాకట్టుపెట్టిన పొలం విడిపించుకొందామని తాపత్రయ పడ్డాడు. కాని శని—దేవత ఎక్కడకి ఎళ్లినా వెంటపడ్డది.

విశాఖపట్నం వచ్చిన కొత్తల్లో, యుద్ధం రోజుల్లో

కాలచక్రం

14—పేజీ తరువాయి

కాస్త బాగానే ఉండేది. కాని తర్వాత కుటుంబం పెరిగిపోవటం, ఒంట్లో బలం తగ్గిపోవటం, జబ్బులూ మనిషిని కుంగదీశాయి. యీ మధ్యకదా పెద్దవాడు చేతికంది, కాస్తోకూస్తో యింత సాయం చేస్తున్నాడు. పెద్దవాడు బుద్ధిమంతుడే. కష్టపడి పనిచేస్తాడు. కాని, వాడి బుర్రలో ఏమి ఆలోచనలు వున్నాయో తనకి అర్థంకాదు. అసలు వాడు తనతో ఎక్కువ మాట్లాడడు. ఏమైనా అంటే, తనవల్లే అంతా కష్టపడుతున్నారని దెప్పిపొడుస్తాడు. వాడితో మాట్లాడ్డమే కష్టం. తనవల్ల ఏం తప్పుందని ? రెక్కలు విరుచుకొని కష్టపడి, పెంచి పెద్దచేసినందుకా? ఏదో కలో గంజో పోసి పోషించినందుకా తనంటే వాడికంత అలుసు? వాడు పగలంతా ఎక్కడో ఉంటాడు. ఏదో పేపరు తెప్తాడు యింటికి. వలు గుర్ని పోగేసి పేపరు చదివి ఏదో చెప్తుంటాడు. అంతన్నా, పెద్దచదువులు చెప్పించలేదని తనమీద వాడికి కోపం. రిక్షాలాగేవాడు పిల్లలకి పెద్దచదువు కెలా చెప్పిస్తాడు. ఆలోచిస్తూ ఉంటే పెద్దవాడు అప్పారావుమీద అప్పన్నకి పెద్దకోపం వచ్చింది. వాడి గొప్పవాడిది. కాని, పెద్దవాణ్ణి పట్టుకొని నానా మాటలూ అంటాడా? వాణ్ణి పట్టుకొని చావ గొట్టాలన్నంత కోపంవచ్చింది. అంతలోనే తన ఆలోచనకి తనకే నవ్వువచ్చింది. అవును; యీ రోజులు పాతరోజులు కావు. అందరికీ చదువులూ, షోకులూ కావాలి. కలి పెరిగిపోతున్నదని ఊరికే అన్నారా?

*　　*　　*

సినిమా ఎప్పుడు వదుల్తారా అని ఎదురు చూస్తున్నాడు. యీమధ్య రాత్రి షిఫ్టులో రిక్షా తొక్కుతున్నాడు అప్పన్న; నిద్దర కొంచెం చెడ్డా ఎక్కువ కష్టపడ నక్కర్లేదు. రాత్రి ఎక్కడికి వెళ్లాలన్నా, బేరం ఎక్కువ లాగవచ్చును. పెద్దవాడు కొంచెం సంపాదిస్తున్నాడు. కొంచెం తేలిగ్గా ఉంది. యిప్పుడు, యీ సినిమాకి మంచి రష్షుగా ఉంది. తెగ—వస్తున్నారు జనం; బేరం తప్పకుండా వస్తుందని ఊహించుకొన్నాడు. కాళ్లు జాపి రిక్షాలోనే కాస్త నడుం వాల్చాడు. ఈ మధ్య, యీ పక్కలో నొప్పొకటి పట్టుకుంది. ఆస్పత్రికెళ్లాలి. అక్కడికెళితే గంటల తరబడి నిలబడితే గాని, మందు దొరకదు. ఐనా యిప్పుడు పగటిపూట పనిలేదు. కాబట్టి వెళ్లాలి. యీ పక్కలో నొప్పివచ్చిన దగ్గర్నుంచీ ఎప్పుడూ లేనిది ప్రాణంమీద భయం పట్టుకొంది. రెండోవాడు పోయినప్పుడుతప్ప చావును గురించి ఎప్పుడూ ఆలోచించలేదు. వాడి సంగతి తల్చుకొని ఏడుస్తే, పెద్దవాడు

ఒకడు : మేస్టారు! మా వాడికి వడ్డీలెక్కలు చెప్పటం లేదు కేమండి !

మేస్టారు : వాడికి ఈ వయస్సులోనే వడ్డీ లెక్కపెట్టడం నేర్పడ మెందుకని...

కె. రంగారావు.

వాడి చావుకి మీరే కారణమని తనని, వాళ్లమ్మని తిట్టాడు; వాడసలు తిట్టనివాళ్లంటూ లేరు. గవర్నమెంటు వాళ్లని, పోలీసువాళ్లని, డాక్టర్లని, సినిమా వాళ్లని ఒకళ్లనేమిటి అందర్ని తిడతాడు. ఆ దుడుకుతనం మనకు పనికిరాదురా అంటే వినడు. ఎప్పుడో ఒకప్పుడు నెత్తిమీదకి తెచ్చుకుంటాడు. లేకపోతే, వీడికి తన గొడవేదో తను చూసుకోకుండా ఎవరు ఎలక్షన్లకి నిలబడితేనేమిటి, ఎవరు గెలిస్తే నేమిటి? వోట్ల సంబరం వచ్చినప్పుడు వీడి సంబరం చెప్పక్కరలేదు: "నాన్నా! మన పార్టీ గెలుస్తుంది. మనదే ఇక రాజ్యం" అని వీడి కేదో నెత్తిమీద కిరీటం పెట్టినట్టు ఆ పార్టీవాళ్లతో తిరిగాడు. వాళ్ల హడావిడి చూసి తనక్కూడా లేని—వెర్రి పుట్టుకొచ్చింది. జెండాలు రిక్షాకి కట్టి తిరిగేడు తను కూడా. ఇంతకీ ఏమైంది; ఆ రోజు మీటింగులో లెక్చర్లు దంచినాయన మళ్లీ కనిపించాడా? వోట్లు తీసుకొన్నాడు. మళ్లీ ఏమయ్యాడో ఎవరికీ తెలీదు. ఐనా ఈరోజుల్లో బీదోళ్ల సంగతి పట్టించుకొనేవాళ్లు ఎవరున్నారు. కాస్త టీ తాగి వస్తే బాగుంటుంది అనుకొన్నాడు. చిన్న చినుకు పడుతున్నది. ఎదురుగాఉన్న టీ కొట్టులోకి వెళ్లాడు, ఈ టీ—కొట్టువాడు పరిచయం. చిన్న పాక వేసుకొని ఉండేవాడు. అప్పుడే కాకా హోటలొకటి పెట్టాడు. ఇంకా ఎంత పెద్దవాడవుతాడో అనుకొన్నాడు. ఇంతలో సినిమా వదిలిన గంట వినబడ్డది. జనం పుట్టలు పుట్టలుగా బయటికి వస్తున్నారు. అప్పన్న లేచి బయటకు వచ్చి, రిక్షా ముందుకు తోసుకొని బేరంకోసం చూడ్డం మొదలుపెట్టాడు.

*　　*　　*

ఆరోజు యింటికి తిరిగి వచ్చేసరికి పెద్దవాడు చుట్టుపక్కల వాళ్లతో ఏదో గట్టిగా మాట్లాడుతున్నాడు. మధ్యమధ్యలో గొంతు హెచ్చింది: అరుస్తున్నాడు. అలాంటి మాటలు అప్పుడప్పుడు సినిమాల్లోను, మీటింగులలోనూ విన్నాడు. వెళ్లి ఇంట్లో మలకమంచంమీద పడుకొన్నాడు. కన్నుమూసి చిన్న కునుకు తీశాడు. ఏదో గొడవ జరుగుతున్నట్టు వినిపించి కళ్లు తెరిచాడు. పెద్దవాడు వాళ్లమ్మతో ఏదో తగువు పడుతున్నాడు. "ఇలా ఉంటే ఏన్నాళ్లైనా ఇంతే, నాన్నని చూడు. నా చిన్నప్పటినుంచీ చూస్తున్నాకదా, ఒకరోజైనా శుభ్రంగా తిని, మంచి బట్టకట్టాడా? గొడ్డులాగా చాకిరీచేస్తే ఏం లాభం? చాకిరి ఒకడు చేస్తే, తిని కూర్చుని అనుభవించేది మరొకడు. పోతే పోయింది. నేను మాత్రం యీరోజు నుంచి ఈ కూలి—పని చెయ్యను. మా కంట్రాక్టరు కొడుకు వర్కుషాపు పెట్టాడు. కొన్నాళ్లు పని నేర్చుకొంటే ఉద్యోగం యిస్తానన్నాడు. తర్వాత ఇంకా కావాలంటే పోర్టులో మంచి ఉద్యోగం సంపాదించుకోవచ్చు; కొన్నాళ్లు జీతం బత్తెం లేకపోయినా ఫర్వాలేదు" అంటున్నాడు.

"అలాగైతే ఎలారా నాయనా, మీ నాన్న పని చెయ్యలేక పోతున్నాడు. చూడు; ముసలి మనిషికి ఈడికి ఏమైనా పాటుండదా ? నువ్వు పనిలో కెళ్లకపోతే ఎలా గడుస్తుంది? నాలుగురాళ్లు తెస్తుంటేనే యిలాగుంది మన పని. ఎవరిస్తాడు బాబూ యీ రోజుల్లో మనకి కూకుని తిండి. వినరా నా మాటను" అంటున్నది రత్తమ్మ.

అప్పన్న అంతా వింటున్నాడు. ఏం మాట్లాడ్డా

కాలచక్రం

నికి ఏమీ తోచలేదు. వాడికి చెప్పినా, వాడు వినే రకం కాదు. పైగా, వాడు చెప్తున్నదికూడా బాగున్నట్టే తోచింది. వాడి బుర్రలో ఉన్నది యిప్పటికి మెల్లిదిగా అర్థమవుతున్నట్టు అనిపించింది. లేచి, చుట్ట ముట్టించాడు. గొంతుసవరించుకొని పెళ్ళాన్ని కూక లేశాడు : "ఓలె నువ్వూరుకోవె. మనకన్నా బుద్ధిమంతుడేనే వాడు. ఆడు సెప్పింది వినుకో; మనలాగా ఆణ్ణీ పెద్దైపొమ్మంటే ఎలా ? ఆడివైనా కుసింత బాగుపడనీ. నా విన్నాళ్ళు కట్టపడ్డాను. ఇంకో ఏడు యీడనలేనా యీ మొండిబతుకు. ఇన్నాళ్ళు పోషించినోణ్ణి యింత తిండెట్టలేనేటి మీకు? అన్నిటికీ ఆ బగమంతుడే ఉన్నాడు. ఆడిదే బారం" అనేసి మెల్మదిగా చుట్ట—కాల్చడం మొదలెట్టాడు.

* * *

పెద్దవాడు వర్కుషాపుకి వెళ్ళడం మొదలు పెట్టాడు. తనకి రోజురోజుకి బబ్బు ముదురుతున్నట్లు అనిపిస్తున్నది. ఏరోజు గుటుక్కుమంటుందో ప్రాణం. తను చచ్చిపోతే తమ్ముళ్ళని చెల్లెళ్ళని సరిగా చూస్తాడో లేదో వాడు. ఆఖరివాడు అందరికన్నా చురుకైనవాడు. ఆరేళ్ళు నిండాయో లేదో, వాడికి అన్ని సినిమాల సంగతీ తెలుసు; అన్ని బస్సుల సంగతీ తెలుసు. వాడికి తెలీని సంగతి లేదేమో ననిపిస్తుంది. పైగా దగ్గర్లో ఉన్న బడికి వెళ్తున్నాడు. వాణ్ణి చూస్తే చచ్చిపోయినవాడు జ్ఞాపకం వస్తాడు.

ఆరోజు పొద్దున్నే లేచి, వాడు పితూరి చేస్తున్నాడు; బట్టలు లేవని. బట్టలు ఉతికి యిస్తానని అగుమంటుంది తల్లి. వినిపించుకోడు వాడు. నాన్నని చూడగానే వాడు "నాన్నా! ఇవాళ మంచి బట్టలు వేసుకొని రమ్మన్నారు మేష్టారు; ఎవరో పెద్దాయన వస్తాడట. మా అందరికీ ప్రయిజు లిస్తారట" అన్నాడు. వాణ్ణి సర్దిచెప్పి చదువుకోమని పంపించాడు. వాడు గెంతుకుంటూ వెళ్ళి చిన్న పుస్తకం తీసుకొని ఏదో వల్లెవేస్తున్నాడు. మధ్య మధ్యలో బడి గురించి, సినిమాల గురించి ఏవో చెబుతున్నాడు. "నాన్నా! వచ్చే నెల నెహ్రూ వస్తాడట, మమ్మల్నందర్నీ తీసుకెళ్తారట మీటింగుకి. నెహ్రూ మన రాజు కదూ ?" అని అడిగాడు.

వాణ్ణి చూస్తుంటే, వాడి మాటలు వింటూంటే అప్పన్న పొంగిపోతాడు. తన కష్టాలన్నీ మరచిపోతాడు. "నేను బాగా చదువుకొంటాను. పెద్ద డాక్టరవుతాను" అన్నాడు వాడు.

"ఓ యబ్బ! నీ మొకానికి అదొకటే తక్కువ. ఒల్లకుండేసి" అంది రత్తమ్మ.

ఈ మాటలు వింటున్న అప్పన్న లేచి "అవునే! ఆడు డాకటేరవుతాడు. ఆడు మనలాగ కాదు. పెద్ద సదువులు సదువుతాడు. నేను సచ్చిపోయేలోగా చూస్తానో లేదో. ఆడు మాత్రం రిక్షాలు లాగడు; గుడిసెల్లో ఉండడు. ఆడు గొప్పోడవుతాడు" అని ఏదో ఆవేశంగా అన్నాడు. అప్పుడే తన కొడుకులు పెద్దవాళ్ళై, తను కలలో కూడా అనుకోని కొత్త రకం జీవితాన్ని గడుపుతున్నట్లు ఊహించు కొన్నాడు. ఆ ఊహతో అలాగే మంచంమీద పడుంచాన్ని కళ్ళు మూసుకొన్నాడు. ★

విధిబలి

12-వ పేజీతరువాయి

"బలే తమాషాగా ఉందికదూ ! సిస్టర్ !" అన్నాడు ఆనంద్ లేని-- నవ్వు తెచ్చుకుంటూ:

"సిస్టర్ ! మీకు తెలుగు వ్రాయడం, చదవడం వచ్చునా ?"

"ఎందుకు రాదు? నేను తెలుగుదేశంలో పుట్టిన దాన్నే."

"ఒక సహాయం చేసిపెడ్తావు, సిస్టర్!"

"ఓ, తప్పకుండా !"

"నాకు ఒక ఉత్తరం రాసిపెట్టాలి." అన్నాడు.

"ఓస్, అంతేగా. తప్పక వ్రాసిపెడ్తాను; ఒక గంట ఆగి" అంది.

"థాంక్సు."

ఉత్తరం ఏమి వ్రాయాలో ఆలోచిస్తూ, మళ్ళీ మళ్ళీ అన్నయ్య వ్రాసిన ఉత్తరాన్ని చదువుతున్నాడు. కమల సంగతి ఏమిటి? పెళ్ళిచేసుకుంటానని వాగ్దానం చేశాడు. తనకోసం పల్లె విడిచి పట్నంలో చదువు చెప్పిస్తున్నాడు మామయ్య. కాని తన జీవితం కొద్ది కాలంలో ముగియబోతున్నది. కనీసం అన్నయ్యను, వదినను చూడడానికికూడ నోచుకోలేకపోయాడు. ఇంటికి పోతాను అంటే, డాక్టరు: 'వాళ్ల జీవితంకూడ రోగపూరితం చేయదల్చుకున్నావా ?' అన్నాడు. అందుచేతనే తన జబ్బు సంగతి ఎవ్వరికీ తెలియనివ్వలేదు. ఈ సంగతి తెలిస్తే వారు రెక్కలు కట్టుకొని వాలుతారు. కాని, వాళ్లకంత శ్రమ నివ్వడం తన కిష్టంలేదు. పాపకు "కీ" కారు తెస్తానని చాలాసార్లు చెప్పాడు. పాపకు "కీ" కారు తప్పక పంపాలి. పాపం! కమల గతేమిటి ? తన జీవితం అంతం కాకముందే కమలను ఒక యింటిదాన్ని చేయాలి. అప్పుడు గాని, తన ఆత్మకి శాంతి కలగదు. ఇక అన్నయ్యకు......

"హలో! ఆనంద్! ఏమిటి ఆలోచిస్తున్నారు?" అంది; అప్పుడే భోజనం తీసుకొని వస్తున్న సిస్టర్.

ఆనంద్ మాట్లాడలేదు.

"భోజనం చేయండి" అంది.

"ఆకలిగా లేదు సిస్టర్."

"ఆదేమిటి ఆనంద్ ! ఉదయంకూడా సరి భోజనం చేయలేదుట. డాక్టరు చదువుతున్న మీ అలా చేస్తే ఎలా ?"

"కాదు సిస్టర్! నిజంగా ఆకలిగా లేదు. మరి ఉత్తరం వ్రాసిపెడ్తావా?" స్కూలు—పిల్లవాడు లెక్కలు చేసిపెట్టమన్నట్టుగా అడిగాడు.

"ముందు అన్నం తింటే గాని వ్రాయను" అంది. విధిలేక యింత ఎంగిలి చేశాడు. సిస్టరు కాగితం కలం తీసుకొని ఉత్తరం మొదలుపెట్టింది.

బొంబాయి.

ప్రియమైన అన్నయ్యగారికి,

మీరు వ్రాసిన ఉత్తరం, డబ్బు అందినవి. నేను కులాసాగానే ఉన్నాను. కాలేజీవలన తీరికలేక ఉత్తరం వ్రాయలేకపోయాను. పాపకు 'కీ' కారు తొందరలోనే పంపుతాను. పాప బాగా చదువుతోందని తెలుస్తూను. వదిన కులాసాగా ఉందా ?

అన్నయ్యా ! నాకు నా పెళ్లివిషయంలో స్వతంత్రం ఉందికదా ? నీవు ఏమి 'బాధ' పడకుండా ఉంటే ఒక సంగతి చెప్తాను. మరి నన్ను క్షమించాలి. నేను కమలను పెళ్లిచేసుకోను. ఈ సంగతి మామ

వి ధి బ లి

య్యకు దయచేసి చెప్పు. ఇక ఆ విషయంగూర్చి నన్ను బాధపెట్ట కన్నయ్యా! ఇంతే సంగతులు.

ఇట్లు నీ ప్రియమైన తమ్ముడు,
ఆనంద్.

ఉత్తరం వ్రాయడం ముగిసింది. సిస్టరు కన్నీరు తుడుచుకుంటూ "యిదిగో, ఆనంద్‌గారూ! ఉత్తరం" అంటూ అందించింది. ఆమె కన్నీటి బిందువులు అతనికి తగలగానే ఆనంద్ ఈ లోకానికి వచ్చాడు. సిస్టరుతో ఏమీ మాట్లాడలేకపోయాడు. సిస్టర్ బెడ్‌లైట్‌వేసి వెళ్లిపోయింది.

* * *

అర్ధరాత్రివేళ ఆనందుకు విపరీతమయిన దగ్గుపోటువల్ల చాలా రక్తము పోవడంతో, డాక్టర్లు అంతా ఆశలు విడిచారు. ఆనందు—ఇంటికి కబురు పంపాలని నిశ్చయించారు. కాని ఎవరికీ అడ్రసు తెలియకపోవడంవలన దేవుడిమీద భారంవేసి తమ కర్తవ్య ప్రకారం చికిత్స చేయసాగారు.

దేవుడి దయవల్లనయితేనేమి, డాక్టర్ల కృషి వల్లనయితేనేమి, ఆనందు కా దినం గడిచింది. నైట్, డ్యూటి సిస్టరు యింటికి వెళుతూ ఆనంద్ వద్దకు వచ్చింది. ఆనందు నవ్వుతూ :

"ఎందుకు మీరంతా యింత కష్టపడతారు. నన్ను తొందరగా పంపడం యిష్టంలేదా ?" అన్నాడు.

"అదేమిటి ఆనంద్ ! అలా అంటారు. దయచేసి నన్ను బాధపెట్టి మీరు బాధపడకండి." అన్నది.

"పిచ్చిపిల్ల" అని మనసులో అనుకొని తల వాల్చాడు.

* * *

"గుడ్ మార్నింగ్! ఆనంద్" అంటూ వచ్చాడు సుందర్.

"వెరీ గుడ్‌మార్నింగ్. వెరీగ్లాడ్ టు సీ యు" అన్నాడు ఆనంద్.

"ఆనంద్! అంతా డాక్టర్ చెప్పారు. ఇప్పటికయినా నా మాట విని ఇంటికి ఒక ఉత్తరం రాయి. అయినవాళ్లు దగ్గర ఉంటే, రోగం తొందరగా నయమవుతుంది."

"పిచ్చివాడా ! యీ పరిస్థితిలో నా వాళ్లను పిలిపించి, వాళ్లనుకూడ బలిపీఠానికి ఆహ్వానించమంటావా ? సుందర్! నన్ను అలా ఆ తోటలోనికి తీసుకొనిపోతావా ? నీతో కొద్దిగా మాట్లాడాలి." అన్నాడు.

"ఈ మంచులో తోటలోనికి — ఎందుకు? యిక్కడ మాట్లాడకూడదా ?" అన్నాడు సుందర్ పుస్తకం బెంచీమీద పెడుతూ.

"కాదు సుందర్ ! ఒక్కరోజయినా మామూలు వాతావరణం నన్ను అనుభవించనీవా" ? అన్నాడు.

"సరే; నీ ఇష్టం. పద" అంటూ ఆనందుని తోటలోనికి తీసికొనిపోయాడు.

"సుందరం ! ఈ ఉత్తరం చదువుతావూ" అంటూ ఆనంద్, అన్నయ్య వ్రాసిన ఉత్తరం ఇచ్చి "ఒక సిగరెట్ దానం చేయగలవా, సుందర్" అంటూ జాలిగా అడిగాడు.

ముందు ఇవ్వాలని లేకపోయినా, ఎందుకో ఒక సిగరెట్—ప్యాకెట్ ఇచ్చాడు. సిగరెట్ అనుభూతి పొందుతూ; ఆనందిస్తున్నడు ఆనంద్. సుందరం ఉత్తరం చదివి ఆనందుకు యిచ్చాడు. కొద్దికాలం ఇద్దరూ మౌనంగా ఉన్నారు. ఇంతలోనే ఆనంద్ అన్నయ్యకు వ్రాసిన ఉత్తరం ఇచ్చాడు చదవమని. సుందరం ఆ ఉత్తరంకూడా చదివి కన్నీరు విడిచాడు. "విచారిస్తున్నావా సుందరం?" వెంటనే ప్రశ్నించాడు మరొక సిగరెట్ వెలిగిస్తూ.

"అదికాదు ఆనంద్ ! నీవు నాకు చేసిన సహాయం ఏ జన్మలోను మరచిపోలేను. దిక్కులేని వాణ్ణి ఆదరించావు. నీతోబాటు నాకుకూడా విద్య నేర్పించావు. నీకు నేను ఏ సహాయం చేయగలను ఆనంద్! నీవులేని బ్రతుకెందుకు?"

"ఏమిటి నీ మాటలు. ఒకరిని చంపగల శక్తి మానవుడిలో ఉంది గాని, బ్రతికించగల శక్తి మానవుడికి యింకా రాలేదు. ఎందుకు విచారిస్తావు. విధిరాతను తప్పించలేము. అన్నట్టు మరచాను. నైట్ డ్యూటీ సిస్టరు తెలుగుది; తెల్సా" సంభాషణ మారుస్తూ అన్నాడు ఆనంద్.

ఆ మాటలు వినిపించలేదు సుందరానికి. మళ్లీ సిస్టరు—సంగతి చెప్పాడు.

"సుందరం ! సిస్టరు చాలా మంచిది. నిజంగా వాళ్లు చేసే సేవ అతీతం. ఎంత రోగంతో బాధపడుతున్నా, తమ స్వంతవారిని చూసినట్లు కాపాడుతారు. వాళ్ల సేవాఫలం నిజంగా తీర్చలేము." అన్నాడు.

సుందరానికి ఈ సంభాషణమీద ఇష్టం లేదని గ్రహించాడు ఆనంద్.

"ఇదిగో సుందరం ! ఈ ఉత్తరంమీద మా ఇంటి అడ్రసు వ్రాసి, పోస్టుచేయి. అన్నట్లు నీ కాలేజి టైమయిందికదూ ! పరీక్షలు కూడా దగ్గరకు వచ్చాయి. బాగా చదువుతున్నావుకదూ !" బాగానే చదువుతున్నాననే అర్థంలో తల ఊపాడు సుందరం.

"మరి నేను సాయంత్రం వస్తాను. లోపలికి పోదాం పద" అని లోపలికి తీసుకొనిపోయాడు సుందరం.

ఆనంద్ ప్రక్కమీద నిద్రపోతున్నాడు. సిస్టరు వచ్చి ఆంధ్రపత్రిక అక్కడ ఉంటే, చదువుతూ కూర్చుంది. అకస్మాత్తుగా ఆనందరావు వంక చూసింది. అతనిమీద చాలా జాలివేసింది. ఇక కొద్దిరోజుల్లో ఈ లోకాన్ని విడిచి శాశ్వతంగా నిద్రపోబోవుచున్నాడు. ఎందుకో అతను "సిస్టర్" అని పిలిచినప్పుడల్లా నిజంగా అన్నయ్య పిలిచినట్లుగా ఉండేది. ఇంతవరకు చాలామందికి సేవ చేసింది కాని, ఎవ్వరిమీద యింత ప్రేమ కలుగలేదు. నిజంగా నాకు అన్నయ్య ఉంటే, ఎంత బాగుండేదనిపించింది. కాని ఆ అవకాశం తనకు లేకుండా పోయింది. ఇంతలోనే ఆనంద్ నిద్రనుంచి మేలుకొని "సిస్టర్" అన్నాడు గుండె పట్టుకొని.

"ఎందుకు ఆనంద్!" అంది మళ్లీ యీ లోకానికి వచ్చి.

"ఒకటి అడుగుతాను. చెప్తారుకదూ !" చిన్నగా అడిగాడు.

చిన్నగా నవ్వుతూ తలూపింది.

"నీ పేరేమిటి సిస్టర్!" అన్నాడు.

"అందరూ "సిస్టర్" అంటారు."

"అదికాదు సిస్టర్ ! నీకు అమ్మా, నాన్న పెట్టిన పేరు" మళ్లీ ప్రశ్నవేశాడు.

ఆ మాటలు వింటూనే ఎందుకో చెప్పరాని

దుఃఖంవచ్చింది. అది చూచి ఆనంద్ బాధపడ్డాడు.

“క్షమించు సిస్టర్ ! నీ మనసు చాలా బాధ పడిందనుకుంటాను.” అన్నాడు.

“అదికాదు ఆనంద్ ! నా దొక విచిత్రమయిన జీవితం.”

విధిబలి

“నేను తెలుసుకోకూడదా సిస్టర్ ?” మళ్ళీ ప్రశ్న వేశాడు.

“మీకు అంత యిష్టమయితే తప్పక చెప్తాను.’ అంది.

“నాకు యిష్టము కానిదేది లేదు.”

“సరే, చెప్తాను” అంటూ, ఆమె తన జీవిత కథను చెప్పనారంభించింది:

“ఆనంద్ ! నా తల్లిదండ్రులు ఎవ్వరో ఎవ్వరికీ తెలియదు. నన్ను కన్నవారు ఒక అనాథ శరణాలయంలో పారవేసి పోయారు. నేను అక్కడే పెరిగాను. వాళ్ళే చదువు—సంధ్యలు చెప్పించారు. నేను నర్సింగ్ కోర్సులో ప్యాసయిన తరువాత యిక్కడికి వచ్చాను. అగ్రిమెంటు ప్రకారం యింక యిక్కడ పది రోజులు ఉంటాను. ఆ తరువాత వెళ్ళిపోదా మనుకుంటున్నాను. నాకు వాళ్ళు పెట్టిన పేరు “సరళ” అంటూ, తన కథను పూర్తి చేసింది.

ఆనందుకు తెలియకుండానే కన్నీరుతో చొక్కా తడిసిపోయింది.

“సరళా ! నాకు నీవు అంటే ఎంతో ప్రేమ. చెల్లాయి లేని లోటు తీర్చావు. మరి నీవు ఎక్కడికి వెళతావు ?” అన్నాడు.

“అన్నయ్యా ! ఎక్కడికి అని చెప్పమంటావు. ఇక్కడనే ప్రయివేటు నర్సింగుహోమ్‌లో ఉద్యోగము చేయాలని .... ”

“అవును సరళా ! నాకు అర్థమయింది.” అంటూ సరళ ఉద్దేశ్యం కనుగొన్నాడు.

“మరి నన్ను విడిచిపోతావా యిక్కడనుంచి ?” అని ముందు అన్నాడు కాని, వెంటనే “లేదు. నేనే నిన్ను విడిచిపోతాను” అన్నాడు. ఆ మాటలు సరళకు చాలా బాధ కలిగించాయి.

సాయంత్రం ఆనందును చూడటానికి వాళ్ళ క్లాసుమేట్లంతా వచ్చారు. అందరూ చాలా విచారించారు. అంతా ధైర్యంచెప్పి వెళ్ళిపోయారు. సుందర్‌మాత్రం ఆనంద్‌దగ్గర చాలాసేపున్నాడు. సరళ—విషయం అంతా చెప్పాడు ఆనంద్. సుందర్ కూడ సరళ—జీవితం విని చాలా విచారించాడు.

* * *

“ఎక్కడనుంచండి ఉత్తరం” అంది లక్ష్మి తమలపాకులు అందిస్తూ భర్త కామేశానికి.

“ఆ వెధవ రాశాడు.”

“ఎవరండీ ! ఎవరయినా పార్టీ రాశాడా ?” వెంటనే ప్రశ్నించింది.

“ఆరోజు సిగరెట్టు తాగితే, కొట్టబోతే అడ్డు వచ్చావు. ఈరోజు వీడు చేసిన పని చూడు” అంటూ బొట్లు వేసుకున్నాడు.

“ఎవరండీ ! ఆనంద్ సంగతా ! ఏమి జరిగింది ?”

“ఏమి జరుగుతుంది. కమలను పెళ్ళి చేసుకోడట. మామయ్యకు నేను చెప్పాలట. వెధవకు బుద్ధి ఉండాలి.” కోపం అంతా బొట్లమీద చూపాడు.

తమాషాకు వ్రాసిఉండవచ్చులెండి” అంటూ మరిదిని సమర్థించబోయింది.

“తమాషాకు కాదు; ఎవరో కులంలేని దానిని ప్రేమించి ఉంటాడు. పే .... ద్ద సంఘ సంస్కర్త కదూ !... అన్నట్టు మరచాను. ఈ సంగతి కమలకు చెప్పకు. పాపం ! బాధపడుతుంది” అన్నాడు.

కాని, అప్పుడే కాలేజీకి బయలుదేరిన కమల లోపలనుంచి అంతా విన్నది.

* * *

“ఆనంద్ ! రాత్రి సుందర్ ఒక ఉత్తరం ఇచ్చి వెళ్ళాడు. అప్పుడు నీవు నిద్రపోతున్నావు.

ఇదిగో'' అంటూ యిచ్చి వెళ్లింది సరళ. ఆదుర్దాతో కవరు చింపాడు:

గుంటూరు.

బావకు,

ప్రథమ లేఖ ప్రేమలేఖ అనుకున్నా వను కుంటాను. కాని యిది ప్రణయలేఖ కాకుండా హితలేఖ వ్రాస్తున్నాను. బావా! మనుష్యులు ఇంత తొందరగా ఎలా మారుతారో నాకు అర్థం కావడం లేదు. ఒకరికి ఆశ చూపి, పారిపోయినవారికి శిక్ష ఏమిటి? వాటిని మన కోర్టులు విచారించవు కదా! వాటికి సాక్ష్యులు కావాలి కాని, దీనికి మన మలే సాక్ష్యులు. ఒకసారి నీ మనసు నడుగు; నీవు చేస్తున్న పని మంచిదో, కాదో; అనవసరపు మాటలు ఎందుకు బావా! నీవు నన్ను పెళ్లి చేసుకోవని ఎందుకో నా మనసులో అనిపించింది. చాలాకాలం నుంచి నీ లేఖకు ఎదురు చూశాను. సిగ్గుచేత నీకు ఉత్తరం వ్రాయలేకపోయాను. ఆరు నెలల నుండీ కనీసం మీ అన్నయ్యకు కూడ ఉత్తరం వ్రాయడంలేదు. అప్పుడే అనుకున్నాను. నీ కోసం నేను పట్నంలో చదువు మొదలుపెట్టాను. కనీసం నీవు ఆ ఉపకారం చేసినందుకు చాలా కృతజ్ఞురాల్ని బావా! నేను పల్లెటూరిలో ఉంటే, ఈ పరిస్థితిలో ఆత్మహత్య చేసుకొని ఉండేదాన్ని. కాని నేను యిప్పుడు కాస్త చదువుకున్నదాన్ని. అంత నీచమైన పని చేయలేను. అది కేవలం అవివేకం. కాని నాకు పెళ్లి కాదని భయంలేదు బావా! నేను ఎంత అబలనయినా నాకు పట్టుదల అనేది లేక పోలేదు. బావా! జరిగిపోయిందేదో జరిగిపోయింది. గతాన్ని మరచిపోదాం. కాని, మీ అన్నయ్య, వదిన చాలా బాధపడుతున్నారు. వారికి ధైర్యం చెప్పడం నా విధి కదూ! నీవు నాకు యిచ్చిన చుక్కల చీర, అదంటే నీకు చాలా ఇష్టం కదూ! కాని అది చిరిగిపోయింది బావా! దానితో నీకు ఒక చేతి—రుమాలు తయారు చేశాను. బహుమతిగా నీకు ప్రియమయినవారికి ఇవ్వు. మరి ఉంటాను. నీ లేఖకు ఎదురు......''

ఇట్లు,
కమల.

ఉత్తరం చూసి చాలా ఆశ్చర్యపోయాడు. కమల ఎందుకు ఇంత మారిపోయింది. బహుశా తన మీద పగ తీర్చుకోవడానికి చేసిన ప్రయత్నం అనుకున్నాడు. అంతా మన మేలుకే అని సంతోష పడ్డాడు. కమల పెళ్లి చేసుకోవడమే తనక్కావలసింది. అప్పుడు కమల బాధ తనకు తీరిపోతుంది. ఇక తనకు ఏ విచారం లేదు. ఎందుకో యిప్పుడు తనకు చాలా ఉత్సాహంగా, సంతోషంగా ఉంది. ''చెల్లాయ్'' అంటూ గట్టిగా అరిచాడు. సరళ పరుగెత్తుకుంటూ వచ్చింది. ''ఎందుకన్నాయ్'' అంది. ఆ మాట వినగానే మరి సంతోషం వేసింది. ''నే ననుకున్న పని అయిపోయింది. ఈరోజు ఎందుకో చెప్పలేని సంతోషంగా ఉంది. సరళా! కాగితం, పెన్ను యిస్తావూ? ఇంటికొక ఉత్తరం వ్రాయాలి'' అన్నాడు.

''ఓ! తప్పకుండా!'' అంటూ పెన్ను, కాగితం తెచ్చి యిచ్చింది; అతనిలోని ఆనందానికి అర్థం తెలియక.

బొంబాయి.

ప్రియమైన అన్నయ్యకు,

వారం రోజుల క్రితం మీకు ఉత్తరం వ్రాశాను. బహుశా ఆ ఉత్తరం మీకు బాధ కలిగించి ఉంటుంది. అంతకంటే నేను చేయగలిగిందేమీ లేదు. కమల నొక యింటిదాన్ని చేయాలనే ఉద్దేశ్యంతోనే అలా వ్రాశాను. ఈ ఉత్తరం నా జీవిత తుది ఘడియలలో వ్రాయుచున్నాను. క్షయ వ్యాధికి బలి—అయినందువలన, నేను అక్కడికి వచ్చి, మిమ్ములను బాధపెట్టడం యిష్టం లేనందుచే యిక్కడే అంతిమ స్థితికి వచ్చాను. యిక్కడి పరిస్థితులంతా తరువాత మీకు తెలియ గలవు. పాపకు చాలా బొమ్మలు, ''కీ'' కారు కొన్నాను. వదిన బనారస్—చీరలు కావాలని చాలా కాలం నుంచి అనుకుంటూంది. అవీ, నీకు టెర్లిన్ ప్యాంటు, కమలకు చుక్కల చీర—అన్నీ నా గదిలో ఉన్నాయి; అన్నట్లు మరచాను. నేను పాతిక—వేల రూపాయలకు భీమా చేశాను. వాటికి సంబంధించిన కాగితాలు పెట్టెలో ఉన్నాయి. అన్నాయ్! నా తుది కోరిక. సరళ యిక్కడ నాకు సేవ చేసిన సిస్టరు; తెలుగుది. చెల్లెలు లేని లోటు తీర్చి, నిజమయిన అన్నయ్యలాగ చూసింది. చాలా మంచిది. నీవుకూడా సరళను చెల్లెలుగా చూస్తావుకదూ! ఇక పోతే, సుందరం సంగతి నీకు తెలుసు. వాణ్ణి మన బావగా చేసుకొని, సరళను, వాణ్ణి మన ఇంటిలోనే ఉంచుకోవలసింది. ఇది నా అంతిమ కోరిక. తప్పక తీరుస్తావు కదూ! వదినకు నా నమస్కారాలు. పాపకు నా ముద్దులు. కమలకు నా దీవెనలు.

ఇట్లు,
అభాగ్య తమ్ముడు,
ఆనంద్.

* * *

కారు శరవేగంతో పరుగెత్తుతోంది. ఆనంద్ ఎలా ఉన్నాడో అని అందరికీ భయంగా ఉంది. కామేశానికి తమ్ముడి గురించి ఆలోచన తప్ప కారు ఎలా పోతున్నదో కూడ చూడడంలేదు. ఆనంద్‌ను అత్తగారు తన కప్పగించిన సన్నివేశం కళ్లలో మెదులుతూంది లక్ష్మికి. కమలకు తన బావమీద కలిగిన కోపం అంతా పోయింది. బావను చూడాలనే ఆదుర్దా ఎక్కువయింది. పాప ''కీ'' కారు కోసం ఎదురు చూస్తోంది. చాలా దగ్గరకు వచ్చారు. ''ఇంకెంత దూరం ఎవరు యిచ్చారండీ'' అని అడిగింది లక్ష్మి.

''సుందర్ జబ్బుగా ఉందని ఇచ్చాడు'' అన్నాడు కామేశం.

కారు హాస్పిటల్ చేరింది. కాని అంతా ముగిసిపోయింది. కాని అప్పటికే ఆనంద్‌ను అక్కడి నుంచి తీసుకొనిపోయారు. కారు అమిత వేగంతో స్మశానానికి బయలుదేరింది. ''ఆనంద్'' ''ఆనంద్'' అంటూ అంతా పరుగెత్తారు. కాని సుందరం వెలిగించిన అగ్నిపుల్లను కామేశం—చేతికి అందించాడు. ★


ఆతడు తిరోన్ముఖుడు కాలేదు ....

1920 వ సంవత్సరంలో, అప్పుడే స్కూలు నుంచి బైటికొచ్చిన పి. కె. ఛటర్జీ అను యువకుడు టాటా స్టీలులో ఎప్రెంటిస్ డ్రాఫ్ట్స్‌మన్‌గా చేరాడు.

క్రొత్త విషయాలు నేర్చుకోవాలనే వాంఛ, ఆశయం పూర్తిగా అతనిలో ఉవ్విళ్ళూరు తున్నందున, విరామ సమయమందు చదువుకోటానికి సదుపాయముండే కంపెనీ వారి టెక్నికల్ స్కూలులో ప్రవేశించాడు. ఇంజనీరింగులో మూడేళ్ళ కోర్సు ప్రథమంగా పూర్తిచేసిన వారిలో ఒకడైనాడు యువక ఛటర్జీ.

అలాగ పనిచేస్తూ కొద్ది ఏళ్ళలో ఛటర్జీ ఇంజనీరింగు డిపార్టుమెంటులో బాగా పైకొచ్చాడు. బ్లాస్టు ఫర్నేసులు అతనికి అభిమాన వస్తువులైనవి. జంషెడ్‌పూర్ కర్మాగారములో అతని సహాయముతో పునర్నిర్మాణము కావింపబడిన బ్లాస్టు ఫర్నేసులలో, పూర్తిగా అతని డిజైను ప్రకారం పునర్నిర్మాణం కావింపబడిన ఒక బ్లాస్టు ఫర్నేసు దినమునకు 1000 టన్నుల శక్తి కలిగినది కూడా ఉన్నది — భారత దేశంలో ఇలాటి ప్రయత్నం ఇదే మొదటిసారి.

ప్రత్యేక ప్రణాళికలమీద ప్రస్తుతం అసిస్టెంటు ఇంజనీరుగా పనిచేస్తున్న ఛటర్జీ వివిధ ప్రదేశములు సందర్శించి, ప్రపంచమంతటా బ్లాస్టు ఫర్నేసులను డిజైను చేయువారి మన్ననలకు పాత్రుడైనాడు.



జంషెడ్‌పూర్ నగరమందు నిర్మాణ శక్తికి తగు విలువనిచ్చి పెంపొందింపబడు నమటకు ఇది మరొక తార్కాణము. ఆ నగరంలో పరిశ్రమ కేవలం జీవనోపాధియే కాదు, అది ఒక జీవన పథము.



జంషెడ్‌పూర్

ఉక్కు నగరము

The Tata Iron and Steel Company Limited

జాతీయ రక్షణ నిధికి ఉదారంగా విరాళా లివ్వండి

రాజధాని కబుర్లు

11-వ పేజీ తరువాయి

'సై వేర్లీ' లో యిస్తామన్న ఉద్యోగం కాదని, రావు చంద్రపురం విచ్చేశాడుట. ఆయనగారు ఉత్తరాల మీద ఉత్తరాలు కురిపించి, తండ్రిగారికి మనో వ్యాధి బోలెడంత కలిగించాడుట. ఈ భారీ విద్యుత్ పరికరాల పరిశ్రమను హైదరాబాదులో చిరస్థాయిగా ఉంచుతారా లేదా అనే దిగులుతో క్రుంగిపోయి ఉన్నాడు. ఎన్నడూ న్యూస్‌పేపరు చూసే అలవాటులేని ఆ పెద్దమనిషి కూడా విధి లేక ఆంధ్రపత్రిక కొని, చదివి, ఆకళింపు చేసు కొని, ఏమిటండీ, ఏమంటారు మీ ఉద్దేశం అని కటింగ్స్ చూపించాడు. పేపర్లో వచ్చిన వార్తల్ని బట్టి చూస్తే మనం అట్టే దిగులు పెట్టుకుని ప్రయోజనం లేదని తెలుస్తోంది గాని, పర్యవ సానం ఎట్లా ఉంటుందో మరి అని చప్పరించి ఊరుకున్నాను. 'రెండోవాడు కూడా యిక్కడే పడి ఉంటాడని లాక్కొచ్చాను. ఏ ఆఫీసుకు వెళ్లినా, సరి యైన సమాధానం చెప్పరేమిటండీ. వీళ్ల తస్సా దియ్యా, ఇన్‌ఫర్మేషన్‌కి కూడా లంచం పెట్టా లంటే మనవల్లేమవుతుందండీ' అన్నాడు. ఆయనగా రొచ్చి ఓసారి సింహావలోకనంచేసి, నసాళానికి అంటిన తర్వాత తిరోన్ముఖుడయి మళ్లా రెండో పర్యాయం నా దగ్గరకు వచ్చాడుట. బాగానే ఆవ గాహనం అయినట్టుంది. పట్టుపట్టాడు: 'ఎట్లా గయినా మావాడికి ఉద్యోగం యిప్పించాలి. 'నాలుగు డబ్బులు' ఖర్చయినా ఫలరవాలేదు' అంటూ మొదలు పెట్టాడు. నలుగురితోపాటూ మనమూనూ అని ఆయన సమర్థన. డబ్బులిచ్చి ఉద్యోగాలు తెచ్చు కుంటే ఎన్నాళ్లు నిలుస్తాయండీ అని మాటవరస కంటే, 'మనకా పెద్ద సిఫార్సులు లేకపోయె; ఏం చేయమంటారు, చావమంటారా ? పెళ్లికూడా అయ్యె మావాడికి, ఇక ఉద్యోగం చెయ్యకపోతే ఏం తింటాడండీ, ఏదో దారి చూడబోతేనూ' అంటూ తన కృతనిశ్చయాన్ని వెలుబుచ్చాడు. 'మీరన్నమాట నిజమే గాని, నా కా అలవాటు లేదు. ఆ డబ్బిచ్చే గొడవ మాత్రం నాకు పెట్టకండి. ఒకళ్లిద్దరు పరిచయమున్న ఆఫీసర్లున్నారు. వాళ్లతో అని చూస్తాను' అన్నా. ఆయన కీ సమాధానం నచ్చ లేదు. మీ ప్రయత్నం మీరు చెయ్యండి. అవ సర మొస్తే మాత్రం మనం ఖర్చు పెడదా మంటాడు ఎంతసేపటికీను. ఆయన ధోరణికి అంతు లేకుండా ఉంది. ఎవరో వస్తారని, నేను కూర్చోవట మేమిటి ! ఈయనగారొచ్చి యీ విధ ముగా వేధించుకుతింటవేమిటీ అనిపించింది. ఆకలేసే టైమయింది; కదలరు, మెదలరు. ఆది వారం—రెస్టనుకుని, మీరుకూడా లేవండి భోజ నానికన్నా. అందుకు అభ్యంతరమా అన్నట్టు లేచి నిలబడ్డారు. వాళ్లు ముందూ, నేను వెనకా సావి ట్లోకే నడుస్తూండగా, ఏమండీ మీ రింటి దగ్గరే ఉండిపోయారేమిటి ? బాగానే ఉంది, మీరే మన్నా అటువైపుకు వస్తారేమోనని మా అన్నయ్య ఇంట్లోనే కూర్చున్నాడండీ అన్నాడు మా స్నేహి తుని తమ్ము డొకడు లోపలికి వస్తూ. మరి నేను చేసిన పని అదేగా అనుకున్నా. ★

ప్రతివారం ఆంధ్రదేశమంతటా లక్షల మంది ఆంధ్ర సచిత్ర వారపత్రికను చదివి ఆనందిస్తూ ఉంటారు. మీ స్థానిక ఏజెంటు ద్వారా చందాదారులయితే మీ కాపీ మీకు వారం వారం నిశ్చయంగా చేరగలదు.



అన్నపూర్ణావారి "చదువుకున్న అమ్మాయిలు" చిత్రంలో ఒక దృశ్యం.

"రాధికా కృష్ణా తవ విరహే కేశవ" అన్నవి. చాలా శ్రావ్యంగా హాయిగా ఉన్నాయి. "ఈ రేయి" పాట తీయదనం వారి కంఠంలో అలానే ఉంది. రికార్డు విడుదలవగానే విపులంగా వ్రాసి, పరిచయం చేస్తాను.

"అనగనగా ఒక రాజు" పాట—నమ్మవులో నాకేమంత ప్రత్యేకత కనుపించలేదు. సుమారు ఈ అర్థమే వచ్చే పాటలు పిల్లల పాటలలో కొల్లలు. పి. నా. కే. దాన్ని అనువదించింది మాతృకన్నా నవిశాలంలోంచి కాని; అంగ్లం నుంచి కాదు. నాకు "ఆత్మబంధువు" లో "దక్కెనులే" పాట తప్ప మరే పాటా నచ్చలేదు.

మద్రాసు శ్రీ శేషన్న గారికి : మీరు జనవరిలో వ్రాశారు. నేను మార్చిలో సమాధాన మిస్తున్నాను. మీ సూచన పాటించటానికి యిప్పటికి వీలయింది. మీ అభిప్రాయాలు, విమర్శలు తెలియజేస్తూ ఉంటారుకదూ!

జగపతి నగరం భానుమతి గారికి : "జీవితం" రోజుల్లో ఎ. వి. ఎం. వారికి జీతం పద్ధతిపై పాటగాళ్ళు ఉండేవారు. వారి సినిమాలలో వినపడే నేపథ్య కంఠాలు సాధారణంగా వీరివే గనుక, రికార్డులపై వారి పేర్లు వేసేవారు కాదు. అందువలన రేడియో సిలోన్లో ఆ పాటలు వేసేటప్పుడు గాయకుల పేర్లు చెప్పరు. ఆ చిత్రంలో "మగ

సరాగమాల

9-వ పేజీ తరువాయి

డడడా" పాడింది ఆ పాత్ర ధరించిన టి. ఆర్. రామచంద్రనే. "ఆడ డడడా" పాడింది ఎమ్మెస్ రాజేశ్వరి అనుకుంటాను. "నందగోపాల" ఎమ్మెల్ వసంతకుమారి పాడారు. "జిస్ దేశ్‌మే" లో టైటిల్ సాంగ్ పాడినది ముకేశ్. పోలీస్ స్టేషన్ చూపే సీనులో కొంచెం ప్రతిధ్వనితో రికార్డు చేయబడినది కాబట్టి ఆ తేడా మీకు వేరే గొంతులా అనిపించి ఉంటుంది. సిలోన్లో రెండు సోలో పాటలను ఒక పద్ధతిలో వేరే రికార్డు చేసి డ్యుయెట్‌గా వినిపిస్తారు. ఆవిధంగా చేసినదే అయి ఉంటుంది మీరు విన్న "జబ్ ప్యార్ కిసీసే హోతా హై" అన్నది.

జె. పి. నగరం నుంచి వ్రాసిన మాదిరెడ్డి లక్ష్మిజీరావుగారికి : "చింతామణి" లో "తీయని వేణువు నూదిన దారుల పరుగిడు రాధనురా" పాడినది రాధే—కాదు, కాదు; భానుమతి. ఆ నంబరు కాపీ అయింది. ఎక్కడైనా షాపుల్లో వెతికితే దొరక వచ్చును. "నమ్మినబంటు" లో "హరిలో రంగ హరి" పాడినది వి. సత్యారావు. ఊరి పేరు వ్రాయని పల్లా చయనులుగారికి : "వాద్యబృందం నిర్వహించేటప్పుడు సంగీత దర్శకులు ముందు—నిలిచి

పిచ్చిపిచ్చిగా చేతులు ఆడిస్తారు. ఆ చేతుల కదలికలో ఏమైనా సంజ్ఞలు ఉన్నవా" అని మీ శంకగారు. వాటిలో ఒక ఫలానా అర్థమని యిదమిత్థంగా ఉండదు. ఆ యా సంగీత దర్శకుల ఆ పాటును బట్టి వాద్యగాళ్ళు అర్థం చేసుకొంటారు.

రాజమండ్రి నుంచి వ్రాసిన పి. రామానుజాచార్యులుగారికి : : "గూటిలో చిలకేదిరా" అనే పాట చాలా పాతది. దేశీయ వాఙ్మయాని చెందుతుందనుకుంటాను. అధ్యాత్మిక రామాయణ కీర్తనలు మొదలైన వాటి కోవకు చెందిందనుకుంటాను. పూర్వం "బాలరాజు" సినిమాలో కొంత భాగం వినపడింది. ప్రయాగ పాడిన రేడియో కోసం చేయబడినదై యుంటుంది "ఆషిక్" సినిమాలో "ఆజ్ మేరే సంగ్ హస్" అనే పాటకు డోలక్ వాయించింది శంకర్‌జైకిషన్లకు ఎప్పుడూ వాయించే దత్తారామే అయిఉంటారు.

విజయవాడ నుంచి పద్మావతిగారు యిలా వ్రాశారు : "నేను సరాగమాల మొదటినుంచి చదువుతున్నాను. మొదట్లో వచ్చినంతగా యిప్పుడు నచ్చటంలేదు. దీనికి ఒకటే కారణం. అది మీరు కొంతమంది పాటలకు చూపుతున్న పక్షపాతము మీకు ఘంటసాల, లీల, సుశీల, జానకి, శ్రీనివాస్ గోపాలం, జమునారాణి, వసంతకుమారి—వార

మీకు నన్న గౌరవం, అభిమానం పిఠాపురం, మాధవపెద్ది, స్వర్ణలత, కోమల, రాణి అంటే లేదని మీ రచనల్లో స్పష్టంగా తెలుస్తున్నది. ఈ రెండవ తెగవారంటే మీ కెందుకు చిన్న చూపు ? వారికీ, మీకూ పరిచయం లేదా ? లేక పోతే మాత్రం, పత్రికాముఖమున ఈవిధంగా పక్ష పాతం చూపడం తగునా ? దీనికి ధైర్యంగా పత్రికా ముఖంగానే జవాబివ్వండి.''

మీరు నామీద పెద్ద నేరారోపణే చేశారు. మీరు కోరినట్లు జవాబు సరాగమాల ద్వారానే యిస్తున్నాను. మీరు ఒక్కవిషయం గమనించాలి. నాకు సంగీత దర్శకులతోనే కానీండి, గాయకులతోనే కానీండి పరిచయం ఉండవచ్చును. సన్నిహిత సంబంధమూ ఉండవచ్చును. ఈ సాన్నిహిత్యాన్ని గాని, వారి వారి వ్యక్తిగతమైన మంచి చెడ్డలు గాని వారి పాటలు సమీక్షించేటప్పుడు మనస్సులో ఉంచుకోను. కరు నా కత్యంత సన్నిహితులే కావచ్చు; అంత మాత్రాన బొంగ్రుడుకప్పలా అరిస్తే గంధర్వగానం అనగలనా ? అవిధంగానే యెంతో దుష్ప్రవర్తన గల

సరాగమాల

వారు ఒక చక్కటి వరస కట్టారనుకోండి. వారి ప్రవర్తన నాకు నచ్చనంత మాత్రాన ఆ వరసను పొగడటం మానివేసి తెగనాడుతానా ? అలా జరుగుతుందనుకోవటం మీ భ్రమే కాని, మరొక్కటి కాదు.

ఒక పాటను విమర్శించేటప్పుడు గాయకులుగా, ఆ పాడినవారు యెంతటివారు, స్వరకారులుగా, ఆ సంగీత దర్శకులు యెంతటివారు అనే దృష్టి తప్ప వేరొక దృష్టి నాకు ఉండదు. వారి వారి వ్యక్తిగత ప్రవర్తనతో ప్రమేయం అసలే ఉండదు. కాని చక్కటి పాటకులుగా, సంగీత దర్శకులుగా, వారు చేయరాని పని చేస్తే వారిమీద గౌరవం నన్నుగిల్లక మానదు. ఉద్దేశపూర్వకంగా కాకపోయినా, వారిపై గౌరవ లేమి నా సమీక్షలలో మీలాంటి నిశిత దృక్కులకు తెలియకపోదు. అవును మరి; ఒకప్రక్క బూతు—పాటలు, అశ్లీల హాస్య గీతాలు పాడుతూ, నన్ను గాయకులుగా గౌరవించమంటే యెలా కుదురుతుంది ?

మీరు చెప్పిన రెండవ తెగలో ముప్పాతిక మువ్వీసము అసహ్యమైన కామెడీ పాటలను పాడినవారే. వారిమీద నేను అనవసరంగా నింద వేయటంలేదు. ఎవరెవరు ఏయే బూతు—పాటలు పాడారో, సంబర్ధతో సహా యివ్వగలను; అవసరమైతే పత్రికా ముఖంగానే, కావలిస్తే వ్రాయండి. మీరే కాదు; ఎవ్వరడిగినా తెల్పటానికి సంసిద్ధుడనై ఉన్నాను. మీకు ఒక్క సలహా : నిజం తెలుసుకోకుండా నామీద నీలాపనిందలు వేయకండి.

పాఠకులకు పునర్విన్నపం : అడ్రసు యివ్వకుండా వ్రాసినవారందరికీ పైన జవాబులు యిచ్చేశాను. ఇకపై సందేహ నివృత్తి గోరు పాఠకులు యెప్పటిలా ఇరవై అయిదు నయాపైసల తపాలబిళ్ల జతపరచి నా పేరిట వ్రాస్తే వారం తిరిగే లోపల నేరుగా మీకే జవాబు వ్రాయగలను. లేకపోతే, చాల ఆలస్య మవుతుంది. పై ఉత్తరాల్లో మూడు నెలల క్రిందట వచ్చినవి కూడ ఉన్నవి.

★



రవీంద్రా ఆర్టు పిక్చర్స్ "లక్షాధికారి" షూటింగ్ జరుగుతుండగా తీసిన చిత్రం. గిరిజ, కృష్ణకుమారి, సూర్యకాంతం. (రూప.)



"ఎదురుచూస్తున్న అమ్మాయిలు"లో అభినేత్రి సావిత్రి.

అవీ - ఇవీ - అన్నీ

ఒక్కోసారి అనుకోకుండా మంచి వార్తలు తగిలాయి. విశ్వవిద్యాలయాలు కొన్ని శాస్త్ర విజ్ఞానానికి సంబంధించిన చిత్రాలను తీయాలని అనుకోడం ఒకటి. 22 విశ్వవిద్యాలయాలకు సభ్యత్వం గల విశ్వవిద్యాలయ ఫిలిమ్ కౌన్సిలు ఈ పథకం విషయమై ఆలోచిస్తారట.

ఏభై ఏళ్ళయింది

భారత చలనచిత్ర పరిశ్రమకు 50 సం. లు పూర్తి అయ్యాయి. పైగా దీనికి ప్రపంచంలోనే రెండవ స్థానం లభిస్తున్నది. కాని మద్రాసు రాష్ట్రంలో ఈ పరిశ్రమలో పాల్గొనే 92 శాతం మందికి ఉద్యోగ భద్రత కాని, మంచి 'జీతాలు' గాని లేవని విజ్ఞాపన అందినా.

ఈ పరిశ్రమలో 85000 మంది జీవనాధారం కలిగి ఉన్నారన్నది లెక్కలవల్ల తెలుస్తున్నది.

కురుక్షేత్రంలో 'కర్ణ'

బి. ఆర్. పంతులు బావాజీగోశన్‌తో 'కర్ణ' అనే చిత్రాన్ని 'కురుక్షేత్రం' లో తీయాలనుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ 'కర్ణ' అనే చిత్రంలో యుద్ధానికిగాను 3000 మంది ఎక్స్ట్రాలకు తర్ఫీదు యిస్తున్నారని వినికిడి.

* * *

శ్రీ సి. పుల్లయ్య అధ్యక్షత క్రింద విజయా గార్డెన్సులో మార్చి 1 వ తేదీన సభ జరిగింది. ఈ సభకు శ్రీయుతులు ఎస్. వి. రంగారావు, ఎన్. టి. రామారావు, ఏ. నాగేశ్వరరావు, రేలంగి, పద్మనాభం, పెరుమాళ్ళు, నరసింహారావు, సి. ఎస్. రావు, చేకేటి, పాలగుమ్మి పద్మరాజు, శ్రీమతులు సావిత్రి, కన్నాంబ, రాజసులోచన, జమున, శ్రీయుతులు కె. వి. రెడ్డి, చక్రపాణి, నాగభూషణం మొదలగు వారు హాజరయ్యారు.

జాతీయ కళ్యాణ కృషిని దృష్టిలో పెట్టుకొని కొనసాగించటానికి తోడ్పడే నాటక ప్రదర్శనల కార్యక్రమాన్ని, కళాకారు గంటలసేపు వ్యక్తిగతంగాను, సమష్టిగాను నిర్వహించాలని ఈ సభలో నిర్ణయించారు.

పి

సెట్టుమీద:

రాజలక్ష్మీవారి జానపదం

ఈ మధ్య వాహినీలోని ఏదో నెంబరు ఫ్లోరులో రాజలక్ష్మీ వారి చిత్రం జరుగుతోందంటే, ఫ్లోర్ లోకి ప్రవేశించాను. ఆ 'ఫుల్ ఫ్లోర్' సెట్టు కళ్ళు జిగేల్ మనిపించింది. ప్రధానంగా ఫ్లోరుకు సగానికే సెట్టు వేస్తారు. వెళ్ళగానే గుమ్మం దగ్గర కుర్చీలో కూర్చుని, సిగరెట్టు కాల్చుకుంటున్న నిర్మాత డూండీగారు కనిపించారు. 'రండి' అని కుర్చీ చూపించారు డూండీ. హాయిగా కుర్చీలో కూర్చుని, నేత్రపర్వంగా ఉన్న సెట్టును తిలకించ సాగాను. ఎత్తుగా బాల్కనీలు, కోట బురుజులు, స్తంభాలూ కనిపించాయి. క్రింద అంతా విగ్రహాలు కనిపించాయి. పూలమొక్కలూ, చెట్లు, చిన్న కొలను ఉన్నాయి. దూరంగా మంచంమీద రాజకుమారి కూచుని ఉన్నది ఆమెకు ఎదురుగా చెలులంతా పాడుతూ, నృత్యం చేస్తున్నారు.

"వయసున్నదీ, ఉన్నదీ
మనసున్నదీ, ఉన్నదీ
అన్నీ ఉన్నా ఉలకదు పలకదు చిన్నదీ."

—సి. నారాయణరెడ్డిగారి రచన, ఘంటసాల సంగీతమూనూ. చెలికత్తెలలోని 'మేటి' గా మీనాకుమారి నటిస్తున్నది. ఆ రాజకుమారి, కృష్ణకుమారి అనే విషయం ఈ పాటకే వీక్షకులకు తెలిసి ఉంటుంది. ఆ రాజకుమారి ఒక రాజకుమారునిపై మనసు గన్నదట—అతని కొరకు పస్తు వేళలా కలవరిస్తున్నదట—నిద్రాహారాలే లేవట—అని అనిపించింది. మరి, ఆమెను కవ్వించాల్సిన బాధ్యత చెలులపై ఉంది, అందుకనే చెలులంతా, ఆమెకు ఎదురుగా నృత్యం చేస్తున్నారు.

ఈ జానపద చిత్రం ఆరు రీళ్ళు అయిందనీ, జూన్‌లో చిత్రం పూర్తవుతుందనీ, క్రయమార్చు దృశ్యాలు కలర్‌లో ఉంటాయనీ డూండీ చెప్పారు. "ఈ చిత్రం అవుతూఉండగానే 'మేరో' 'గుడి గంటలు' ప్రారంభిస్తాము. ఆ యూనిట్ వేరూ, ఈ యూనిట్ వేరూ" అన్నారు డూండీ.

సెట్టులో ఏనుగంత ఎత్తున ఉన్న 'క్రేన్' మీద ఏనుగుమీద కూర్చున్నట్లే— కెమేరామాన్ రవికాంత్ కూచున్నారు— 'క్రేన్ షాట్'కు కావలసిన లైటింగ్ ఏర్పాట్లు చేస్తూ, మాటిమాటికీ దర్శకుడు విఠలాచార్య షాట్ వివరాలు కృష్ణకుమారికి, డ్యాన్సు డైరెక్టర్లు సంపత్, చిన్నీలకూ చెబుతున్నారు.

ఈ చిత్రంలో నాయకుడు రామారావు. గుమ్మడి, రేలంగి, రాజనాల, నాగయ్య, మిక్కిలినేని, [illegible], గిరిజ మొదలైనవారు తారాగణంలో ఉన్నారు. పాటలు మహారథి ప్రాశారు. [illegible] రావు నిర్వహిస్తున్నారు. [illegible] పాటు ఈ చిత్రం, [illegible] కూడా తయారవుతుంది.

ఈ వివరాలూ, విశేషాలూ, పాటలూ మరి కాసేపు ఆ ఉద్యానంలో విహరించు [illegible] పోయిందని బయట పడ్డాను. 'సు' ★

రాబోయే ఆకర్షణలు

'కథ కాని కథ'

త్వరలో ప్రారంభం!

వివరాలకు

ఎదురు చూడండి!

●

గీతలచాటున

మరొక రూపవిచిత్రం!

●

'సారా సీసా'

నా అనుభవంలో కెల్లా

పెద్ద పరిశోధన

శీర్షిక వ్యాసం

రచన

ఆల్ఫాన్సో మార్టినెల్లి

వచ్చేవారమే

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press 6 & 7, Thambuchetty Street Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

Regd No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA



కల్పన

ఆ పొడుగు నిగనిగ లాడు కేశములకు

రెమి

ఆముదము తల నూనె